
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

హైదరాబాద్ fb.com/vaartha

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

3-10-2024 గురువారం సంపుటి: 30 సంచిక: 246 పేజీలు: 10+4 వెల: 6.50



హైదరాబాద్ కూకట్‌పల్లిలో బుధవారం ఎంగిలిపూల బతుకమ్మ వేడుకల దృశ్యం

## స్వచ్ఛతా అభియాన్‌కు 10వేల కోట్లు


న్యూఢిల్లీలో విద్యార్థులతో కలిసి చీపురు పట్టి చెత్తను ఊడ్చిన ప్రధాని మోదీ

చీపురు పట్టిన ప్రధాని

పదేళ్లు పూర్తి సందర్భంగా స్వచ్ఛతా కార్యక్రమంలో ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, అక్టోబరు 2:** దేశంలోని ప్రతి పౌరుడు పరిశుభ్రతను పాటించడం తమ జీవితంలో భాగంగా మలుచుకోవాలని, స్వచ్ఛతా అనేది జీవితకాలం పాటించాల్సిన ముఖ్య ఆవశ్యక విధానమని ప్రధానిమోడీప పిలుపునిచ్చారు. ఇది కేవలం ఒక్కసారితో ముగిసిపోయే హామీ కాదని చెప్పిన మోడీ స్వయంగా పాఠశాల విద్యార్థులతోకలిసి స్వచ్ఛతా కార్యక్రమంలో పాల్గొన్నారు. స్వచ్‌భారత్‌మిషన్‌ప్రారంబించి పదేళ్లు పూర్తియిన సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మోడీ మాట్లాడుతూ 140 కోట్లమంది భారతీయులచేతుల్లోనే స్వచ్ఛతను ఒక

>>2


బుధవారం హైదరాబాద్ లంగర్ హౌస్‌లోని బాపూ ఘాట్ వద్ద మహాత్మునికి నివాళులర్పిస్తున్న గవర్నర్ విష్ణుదేవ్ వర్మ, మంత్రి పొన్నం తదితరులు



## ఆరని మంటలు

భారీ దాడులకు సిద్ధమవుతున్న ఇజ్రాయెల్

ఇరాన్ అణు, చమురు కేంద్రాలే టార్గెట్

ఐక్యరాజ్య సమితి చీఫ్‌పై ఇజ్రాయెల్ నిషేధం


బీరూట్‌లోని దహీహ్‌లో ఇజ్రాయెల్ వైమానిక దాడి దృశ్యం

**బీరూట్, అక్టోబరు 2:** దక్షిణ లెబనాన్‌లోనికి ప్రవేశించి హెజ్‌బొల్లా సొరంగకేంద్రాలన్నింటినీ ధ్వంసం చేసేందుకు వెళ్లిన ఇజ్రాయిల్ సైనికుల్లో ఎనిమిది మంది ఇరాన్ సైన్యం చేతిలో హతులవడంపై ఇజ్రాయిల్ కలవరపాటుకు గురయింది. ఇరాన్ అతిపెద్ద తప్పుచేసిందని, ఇందుకు భారీ మూల్యం తప్పదని ప్రతీకారం తీర్చుకుంటామని ఇజ్రాయిల్‌ప్రధాని చేసిన హెచ్చరికలతో పశ్చిమాసియా ప్రాంతం మొత్తం అతలాకుతలం అవుతోంది. మూడో ప్రపంచ యుద్ధం రానున్నదన్న సంకేతాలను వదులుతోంది. ఇరాన్ సుమారుగా 200కిపైగా క్షిపణులు ప్రయోగించిన సంగతి తెలిసిందే. అయితే ఇరాన్‌ర క్షణవ్యవస్థ ఐరన్‌డోమ్‌సాయంతో వాటన్నింటినీ తిప్పికొట్టామని ప్రకటించింది. ఈలోపు ఇజ్రాయెల్‌లోని అత్యంత శక్తివంతమైన సంస్థ మొసాద్, ఇతర విభాగాల కమాండోలు భూమిపైనుంచే హెజ్‌బొల్లాస్థావరాలను అంతంచేసే లక్ష్యంతో దక్షిణ లెబనాన్ సరిహద్దులను దాటివెళ్లారు. సమర్థవంతంగా కార్యాచరణ అమలు చేస్తున్న తరుణంలోనే ఎనిమిది మంది సైనికులను ఇరాన్ హతమార్చిందని ఇజ్రాయిల్‌ప్రకటించింది. ఇరాన్‌ను ఓడించక తప్పదని ప్రధాని నెతన్యాహు ప్రకటించారు. ఇరాన్‌లోని అణుకేంద్రాలు, చమురుకేంద్రాలే లక్ష్యంగా దాడులుచేస్తామని, ప్రతీకారం తీర్చుకుంటామని ప్రకటించింది. ముందురోజు దాడివల్ల పెద్దగా నష్టం లేకపోయినా దాడికి మా స్పందన తప్పదని ఇజ్రాయిల్ ఐడిఎఫ్ అధికారులు తేల్చిచెప్పారు. ఇరాన్ అణుకేంద్రాలే లక్ష్యంగా ముందుకువెళ్లే అవకాశాలున్నట్లు

>>2


జపాన్‌లో తోషిబా కంపెనీ ప్రతినిధులతో సమావేశమైన డిప్యూటీ సిఎం భట్టి

## ఇక ఆర్టీసీలో అన్నీ ఎలక్ట్రిక్ బస్సులే

తోషిబా పరిశ్రమ సందర్శన, పెట్టుబడులకు, ఉమ్మడి భాగస్వామ్యానికి ఆహ్వానం..

ప్రజా రవాణాలో జపాన్ బుల్లెట్ రైళ్లు ప్రపంచానికే ఆదర్శం

జపాన్‌లో డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,అక్టోబర్2:** జపాన్ దేశంలో మూడు రోజుల పర్యటనలో భాగంగా రాష్ట్ర డిప్యూటీ సిఎం,ఇంధన శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క బుధవారం తోషిబా ప్రధాన కార్యాలయం,పరిశ్రమల సందర్శన,ఫ్యూయల్ సెల్ విభాగాల ఏర్పాటు, తదితర అంశాలపై సమావేశాలతో బిజిబిజీగా గడిపారు. ఉదయం 8 గంటలకు ఆయన టోక్యో నగరం నుంచి బయలుదేరి 50 కిలోమీటర్ల దూరంలో ఉన్న ప్రముఖ బహుళ జాతి ఎలక్ట్రానిక్స్,ఎలక్ట్రికల్ ఉత్పత్తుల దిగ్గజ కంపెనీ తోషిబా వారి ప్రధాన కార్యాలయాన్ని సందర్శించారు. ఆయనతో పాటు రాష్ట్ర ఆర్థిక శాఖ ముఖ్య ప్రధాన కార్యదర్శి రామకృష్ణరావు,ఇంధన శాఖ కార్యదర్శి రోనాల్డ్ రోస్,సింగరేణి సిఎండి ఎన్.బలరామ్,భారత రాయబార కార్యాలయ అధికారులు బన్సల్, దేవజాని సందర్శనలో పాల్గొన్నారు. తోషిబా ఎనర్జీ సిస్టమ్స్ అండ్ సొల్యూషన్స్ ఉన్నతాధికారి హిరోషి కనేట,వైస్ ప్రెసిడెంట్ షిగే రిజో కవహర,కనేట తదితర ఉన్నతాధికారులు... డిప్యూటి సిఎంకు, అధికారులకు ఘనస్వాగతం పలికారు.ఆ తర్వాత పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తోషిబా ఉత్పత్తుల సేవలను వారు వివరించారు. ప్రధానంగా ఎలక్ట్రానిక్స్ వస్తువుల ఉత్పత్తి కంపెనీ అయిన తోషిబా ఇప్పుడు పర్యావరణ రహిత సోలార్ ఉత్పత్తులలో అగ్రగామిగా ఉందని వివరించారు. ముఖ్యంగా సోలార్ విద్యుత్‌లో వినియోగించే ఫోటో వోల్టాయిక్ మాడ్యువల్స్ తయారీ,ఫ్యూయల్ సెల్,బ్యాటరీ ఎనర్జీ స్టోరేజీ టెక్నాలజీ,శక్తివంతమైన జనరేటర్లు,జీరో కార్బన్ ఎమిషన్ టెక్నాలజీలను వృద్ధి చేశామని సంబంధిత వివరాలను తెలిపారు. ఈ సందర్భంగా డిప్యూటీ సిఎం భట్టి మాట్లాడుతూ తెలంగాణలో పెద్ద ఎత్తున సోలార్ ఫోటో వోల్టాయిక్ మాడ్యూల్స్ కూడా పెద్ద సంఖ్యలో కావాల్సి ఉందని, అలాగే రానున్న కాలంలో ఫ్యూచర్ సిటీలో ఫ్యూయల్ సెల్ టెక్నాలజీ వినియోగం ఎక్కువగా ఉంటుంది కనుక రాష్ట్రంలో సంబంధిత యూనిట్‌లను ఉమ్మడి భాగస్వామ్యంతో ఏర్పాటు చేయడానికి ముందుకు రావాలని కోరారు. విద్యుత్ ఉత్పత్తిలో కీలక పాత్ర పోషించే ఆధునిక జనరేటర్లు,విద్యుత్ పొదుపు,నిల్వ ఉత్పత్తులు,విద్యుత్ వాహనాల బ్యాటరీలు,సంబంధిత సేవలు తెలంగాణలో అవసరమై ఉన్నాయని,ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ పెట్టుబడులతో తరలి రావాలని ఆయన సూచించారు.

>>2

21 నుంచి ప్రతి గ్రామంలో

## సిఎం కప్ పోటీలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబర్2:** తెలంగాణలో క్రీడలను గ్రామ స్థాయి నుంచి ప్రోత్సహించాలన్న లక్ష్యంతో ఈనెల 21 నుంచి ప్రతి గ్రామంలో గ్రామ స్థాయి సిఎం కప్ పోటీలు ప్రారంభించనున్నామని సాట్ ఛైర్మన్ శివసేనారెడ్డి వెల్లడించారు. సిఎం కప్ నిర్వాహణ నేపథ్యంలో ఎల్‌బి స్టేడియంలో గురువారం సాయంత్రం 4 గంటలకు సిఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా క్రీడా జ్యోతిని ప్రారంభించబోతున్నట్లు తెలిపారు.. రాష్ట్రంలో అన్ని జిల్లాల్లోని పల్లెల్లో ఈ సిఎం కప్ క్రీడా పోటీల్లో భాగంగా ఈనెల 21 నుంచి ఆరు అథ్లెటిక్స్ విభాగాల పోటీలను,కోకో, వాలీ బాల్ పోటీలను ఏర్పాటు చేశామన్నారు.21 నుంచి 24 వరకు

>>2

## 'ధరణి'పై ఇంకా అయోమయం!

క్రోడీకరణ తర్వాతే కొత్త ఆర్‌ఒఆర్ చట్టం!

ముసాయిదాపై పూర్తయిన అభిప్రాయ సేకరణ

తేలని పెండింగ్ దరఖాస్తుల వ్యవహారం

**హైదరాబాద్, అక్టోబరు 2, ప్రభాతవార్త:** ధరణి కష్టాలు రైతులను ఇప్పట్లో వదిలేలా కనిపించడం లేదు. భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం తీసుకురానున్న కొత్త ఆర్‌వోఆర్ 2024 చట్టం ఇంకా ప్రాథమిక దశలోనే ఉంది. ఈ చట్టం అమలులోకి రావడానికి ఇంకా ఎంత సమయం పడుతుందో స్పష్టత లేకపోవడంతో రైతులు అయోమయానికి గురవుతున్నారు. ఎన్నో అవకతవకలు... అక్రమాలకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచిన ధరణితో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు ఎన్నెన్నో. తమ కుమార్తె వివాహానికి భూమి విక్రయిద్దామంటే రెవెన్యూ రికార్డులలో యాజమాన్య హక్కులు లేని రైతులు కొందరైతే, తరతరాలుగా భూమిపై యాజమాన్య హక్కులు కలిగి ఉన్నప్పటికీ సదరు భూమి వివరాలు గల్లంతై ఏం చేయాలో దిక్కుతోచని పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్న రైతులు మరికొందరు. ఈ సమస్యలన్నింటికీ శాశ్వత పరిష్కారంగా కొత్త చట్టాన్ని తీసుకు రానున్నట్లు కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల సమయంలో హామీ ఇచ్చింది. అయితే, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై పది నెలలు దాటినప్పటికీ ఎక్కడ వేసిన గొంగళి అన్న చందంగా ఉండటంతో రైతులను అయోమయానికి గురిచేస్తున్నది. ధరణిలో పేరుకుపోయిన వేలాది సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం సిసిఎల్‌ఏ నవీన్ మిత్తల్, రైతు కమిషన్ ఛైర్మన్ కోదండరెడ్డి, భూ సమస్యల పరిష్కారంపై విశేష అనుభవం ఉన్న సునీల్ కుమార్‌తో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ క్షేత్ర స్థాయిలో అధ్యయనం చేసి ధరణితో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు శాశ్వత పరిష్కారాలపై ప్రభుత్వానికి తాత్కాలిక నివేదికను అందజేసింది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో కొత్త రెవెన్యూ చట్టం 2024 ముసాయిదాను గత అసెంబ్లీ సమావేశాలలో

>>2



## ఎపిలో చెత్త పన్ను రద్దు

దీపావళి నుంచి ఉచిత సిలిండర్లు: సిఎం చంద్రబాబు

**విజయవాడ,సెప్టెంబరు2,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో పేదరికం నిర్మూలించడమే ప్రభుత్వ కీలక లక్ష్యమన్నారు.ఈ క్రమంలోనే సంక్రాంతి నుంచి సూపర్ సిక్స్ పథకాల అమలులో భాగంగా సంక్రాంతి నుంచి పీ-4 కార్యక్రమం అమలు చేయనున్నట్లు వెల్లడించారు.ఆకలి,దారిద్ర్యం అనే పరిస్థితులులేని సమాజం ఏర్పాటు చేసే దశగా ఈ కార్యక్రమంలో ఉంటుందన్నారు.రాష్ట్రంలో ఇక నుంచి చెత్త పన్ను రద్దు చేస్తున్నట్లు సీఎం చంద్రబాబు ప్రకటించారు.నేటి నుంచి ఎక్కడా చెత్తపన్ను వసూలు చేయవద్దని ఆదేశించారు..గాంధీ జయంతి సందర్భంగా మచిలీపట్టణంలో నిర్వహించిన స్వచ్ఛతే సేవ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు.స్వేచ్ఛతే సేవా కార్యకర్తలు,పారిశుద్ధ్య కార్మికులు,నగరానికి చెందిన వివిధ విద్యాసంస్థల విద్యార్థులు,మంత్రులు,ప్రజాప్రతినిధులతో కలిసి సీఎం చంద్రబాబు స్వయంగా రోడ్డులు ఊడ్చారు.ఈ క్రమంలోనే ఆయన నేషనల్ కాలేజీ సెంటరులో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళిని అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మచిలీపట్టణంలోఓ జరిగిన గాంధీజయంతి సభలో చంద్రబాబు పాల్గొని ప్రసంగించారు.

## రూ.2వేల కోట్ల డ్రగ్స్ పట్టివేత

అఫ్ఘాన్ సిండికేట్ గుట్టు రట్టు చేసిన ఢిల్లీ పోలీసులు



**న్యూఢిల్లీ, అక్టోబరు 2:** దక్షిణ ఢిల్లీలోని మెహ్రౌలి ప్రాంతంలో నలుగురు వ్యక్తులను అరెస్టుచేసిన ఢిల్లీపోలీసులు సుమారు 560 కిలోల కొకైన్‌ను స్వాధీనంచేసుకున్నారు. మార్కెట్‌లో ఈ కొకైన్ విలువ రూ.2 వేల కోట్లుగా ఉంటుందని తేలింది. ఈ ముఠా వెనుక అంతర్జాతీయ డ్రగ్ సిండికేట్‌పనిచేస్తున్నట్లు తెలుస్తోంది. న్యూఢిల్లీలోని ఆఫ్ఘన్ జాతీయులు ఈ డ్రగ్ రాకెట్ వెనుక పనిచేస్తున్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. రాజధాని నగరంలోను, ఢిల్లీ ప్రాదేశికప్రాంతంలోను ఈ కొకైన్‌ను విక్రయించేందుకు ప్రయతిస్తుండగా వీరిని పట్టుకున్నారు. రెండునెలలుగా ఒక ప్రత్యేక సెల్ ఈ ముఠాను పట్టుకునేందుకు నిఘా వేసిందని, పండుగలసీజన్‌లో ఈ వ్కియాలు మరింతపెరిగే అవకాశం ఉండటంతో ముందు మెహ్రౌలి ప్రాంతంలో ఉన్నట్లుగా సమాచారం రావడంతో ఆప్రాంతంపై నిఘా వేసామని చెప్పారు. ఇద్దరు ఆఫ్ఘన్ జాతీయులను అరెస్టుచేసి విచారించగా వీరే ఆ సిండికేట్‌ను నడుపుతున్నట్లు పోలీసులు గుర్తించారు. తిలక్‌నగర్‌లో ఈ ఇద్దరినీ అరెస్టుచేసిన పోలీసులు 400 గ్రాముల హెరాయిన్‌ను 160 గ్రాముల కొకైన్‌ను వారినుంచి స్వాధీనంచేసుకున్నారు. ఇద్దరిపేర్లు హాషిమి మొహ్మద్ వారిస్, అబ్దుల్ నయీబ్‌లని తేలింది. శరణార్థి వీసాపై వారిస్ భారత్‌లో 2020 నుంచి నివసిస్తున్నాడు. ఆతని కుటుంబం ఆఫ్ఘనిస్థాన్‌లో ఉంది. భారత్‌లోకి వచ్చిన వెంటనే ఒక కెమిస్ట్ షాప్‌లో హెల్పర్‌గా పనిచేస్తూమెల్లగా డ్రగ్స్ వ్యాపారంలోకి ప్రవేశించాడు. ఢిల్లీ, ఎన్‌సిఆర్‌లలో డ్రగ్ కన్సైన్‌మెంట్లు పట్టుకోవాలని ఆతడి స్నేహితుడి సలహా మేరకు డీల్స్ చేస్తున్నాడు. ప్రతి డెలివరీకి వంద డాలర్లచొప్పున తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం నాయిబ్ కూడా ఆఫ్ఘన్ జాతీయుడే. 2020 జనవరిలో భారత్‌కు ఆతని తండ్రి తోపాటే వచ్చేసాడు. ప్రస్తుతం ఆతడు శరణార్థి హోదాతో

>>2

## అరెక్స్ బెనిఫిట్స్ ద్వారా 300 మందికి ఉద్యోగాలు

-మంత్రి శ్రీధర్‌బాబు

**హైదరాబాద్, అక్టోబరు 2 ప్రభాతవార్త:** అమెరికా కేంద్రంగా కార్యకలాపాలు సాగించే అరెక్స్ బెనిఫిట్స్ సంస్థ దేశంలో మొదటి సారిగా హైదరాబాద్‌లో గ్లోబల్ సామర్థ్య కేంద్రాన్ని ఏర్పాట్లు చేస్తుందని మంత్రి శ్రీధర్‌బాబు వెల్లడించారు. బుధవారం సంస్థ ప్రతినిధులు మంత్రి శ్రీధర్‌బాబుతో బేటి అయ్యారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ వచ్చే రెండు సంవత్సరాలలో అరెక్స్ బెనిఫిట్స్ ఈ సామర్థ్యం ఏర్పాటు ద్వారా 300 మందికి ఉద్యోగావకాశాలు కల్పిస్తుందన్నారు. రాష్ట్రంలోని ప్రతిభావంతులకు మంచి అవకాశాలకు దక్కుతాయని తెలిపారు. ఈ సంస్థ తనకు క్లయింటుగా ఉన్న ఫార్మాసీలకు లాభాలు పెంచుకోవడంలో తోడ్పడుతుందన్నారు. హైదరాబాద్ నైపుణ్యం కేంద్రం ద్వారా ప్రపంచ వ్యాప్తంగా ప్రొడక్ట్ ఇంజ నీరింగ్ కార్యక్రమాలను

>>2




## 'స్వచ్ఛ'తా చీపురు పట్టిన నేతలు



బుధవారం న్యూఢిల్లీలో స్వచ్ఛతా కార్యక్రమంలో వద్ద స్పీకర్ ఓంబిర్లా.. కేంద్ర మంత్రులు జెపి నడ్డా, జితేంద్ర సింగ్, లక్నోలో యుపి సిఎం యోగి ఆదిత్యనాథ్

# అన్నీ ఎలక్ట్రిక్ బస్సులే

>> తెలంగాణ ఎలక్ట్రానిక్ హబ్‌గా మార్చడానికి రాష్ట్ర ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని ఫ్యూచర్ సిటీలో గ్రీన్ ఎలక్ట్రికల్ వెహికల్స్‌కి అగ్రస్థానం ఉంటుందని పేర్కొన్నారు. రాష్ట్రంలోని ఆర్టీసి బస్సులు అన్నీ ఎలక్ట్రిక్ వాహనాలుగా రూపుదిద్దాలని భావిస్తున్నామని, ఈ నేపథ్యంలో దోషిబా సేవలు అవసరమవుతున్నాయన్నారు. అలాగే, సింగరేణి సంస్థ తన వ్యాపార విస్తరణ చర్యల్లో భాగంగా బొగ్గుతోపాటు లిథియం వంటి ఇతర ఖనిజ తవ్వకాల లోనికి ప్రవేశించనున్నదని, లిథియం బ్యాటరీల ఉత్పత్తిలో అగ్రస్థానంలో ఉన్న తోషిబా సింగరేణితో కలిసి ముందుకు పోవచ్చని సూచించారు.

**తోషిబా ఉత్పత్తుల కేంద్ర సందర్శన**

ఆ తర్వాత మధ్యాహ్నం 12 గంటలకు సమీపంలోని తోషిబా ఫ్యూయల్ సెల్ తయారీ యూనిట్‌ను సందర్శించారు. న్యూక్లియర్ పవర్, థర్మల్ పవర్ ఉత్పత్తిలో వినియోగించే టర్బైన్లు, జనరేటర్ల తయారీ యూనిట్‌ను పరిశీలించారు. ఫోటో వోల్టాయిక్ మాడ్యూల్స్, ఇతర బ్యాటరీల తయారీ విధానాన్ని పరిశీలించారు.

**తెలంగాణలో తోషిబాను మరింతగా విస్తరిస్తాం**

డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క సూచన మేరకు తోషిబా అధికారులు స్పందిస్తూ భారతదేశంలో కేవలం మూడు రాష్ట్రాల్లో మాత్రమే తాము తమ యూనిట్లను ప్రారంభించామని, దీనిలో తెలంగాణ ప్రముఖమైందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం పరిశ్రమల స్థాపనకు, వ్యాపార విస్తరణకు ఎంతో అనుకూలంగా ఉన్నందున స్వయంగా కానీ రాష్ట్ర ప్రభుత్వంతో ఉమ్మడి భాగస్వామ్యంతో కానీ ఇక్కడ తమ పరిశ్రమలను విస్తరించేందుకు సానుకూలంగా ఉన్నట్లు తెలిపారు. ప్రస్తుత ఈవీ వెహికల్స్ ఉత్పత్తి సామర్థ్యాన్ని మరింతగా పెంచుతామని, ప్లాంట్ విస్తరణకు ప్రయత్నిస్తామని తోషిబా అధికారులు తెలిపారు. అనంతరం భట్టి విక్రమార్క మల్లు, ఇతర అధికారుల బృందం సాయంత్రం 4 గంటలకు బుల్లెట్ ట్రైన్ ద్వారా అక్కడికి సుమారు 700 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఒసాకా పట్టణానికి బయలుదేరింది. అక్కడ ప్రముఖ ఎలక్ట్రానిక్ కంపెనీ పానాసోనిక్ ప్రధాన కార్యాలయాన్ని, పరిశ్రమల్ని సందర్శించారు.

**ప్రజా రవాణాలో జపాన్ బుల్లెట్ ట్రైన్ ప్రపంచానికే ఆదర్శం**

ప్రజా రవాణా వ్యవస్థలో జపాన్ ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తుందని భట్టి విక్రమార్క మల్లు పేర్కొన్నారు. టోక్యో నగరం నుంచి ఆయన బుల్లెట్ ట్రైన్‌లో నగరం నుంచి ఆయన బుల్లెట్ ట్రైన్‌లో మధ్యాహ్నం ఒసాకా పట్టణానికి బయలుదేరారు. 700 కిలోమీటర్ల పొడవైన ఈ రైలు మార్గాన్ని కేవలం 2 గంటల 20 నిమిషాలలో బుల్లెట్ ట్రైన్ ద్వారా చేరుకున్నారు. ప్రయాణం ఎంతో సౌకర్యవంతంగా సాగిందని, ట్రైన్‌లో సౌకర్యాలు ఎంతో బాగున్నాయని ఈ తరహా రవాణా వ్యవస్థను తెలంగాణలో కూడా అభివృద్ధి పరచడానికి పూనుకోవాలని రైల్వే శాఖను కోరనున్నట్లు భట్టి పేర్కొన్నారు.

# ఆరని మంటలు

>> ఐడిఎఫ్ తీరుతెన్నులు స్పష్టంచేస్తున్నాయి. ఇరాన్ తమదేశాన్ని లక్ష్యంగాచేసుకుని దాడికి దిగిన క్షిపణులు విఫలం అయ్యాయన్నారు. ఇరాన్ దాడిచేయడంద్వారా తీవ్రమైన తప్పుచేసిందని అందుకు మూల్యం చెల్లించాల్సి ఉంటుందని ఇజ్రాయెల్‌ప్రధాని బెంజమిన్‌నెతన్యాహు అన్నారు. దాడిచేసేవారిపైనే ఎదురుదాడిజరుగుతుందని స్పష్టంచేసారు. కాగా ఇజ్రాయెల్ సైనికస్థావరాలే లక్ష్యంగా ఇరాన్ క్షిపణుల దాడులుచేసింది. వీటిలో ఒక క్షిపణి ఇజ్రాయెల్‌రాజధాని టెల్ అవీవ్‌లోని మొస్సాద్ ప్రధాన కార్యాలయం సమీపంలోపడింది. దీనితో భారీగుంత ఏర్పడింది. ఈదాడులతో అప్రమత్తం అయిన ఇజ్రాయెల్ తమ దేశపౌరులను అలర్ట్‌చేసింది. పౌరులపై దాడులుచేయాలన్నది తమ లక్ష్యం కాదని ఇరాన్‌ప్రకటిస్తూ హెజ్‌బొల్లాచీఫ్, హమాస్ చీఫ్‌ల హత్యకునిరసనగానే తాము దాడులుచేసినట్లుప్రకటించుకుంది. నెవాటిమ్ ఎయిర్‌బేస్‌తోపాటు అక్కడున్న ఎఫ్35 యుద్ధవిమానాలు, నెవాటిమ్ మిలిటరీ స్థావరాలే లక్ష్యంగా దాడులుచేసామని ప్రకటించారు.

ఐక్యరాజ్యసమితి చీఫ్‌పై ఇజ్రాయెల్ నిషేధం

ఒకపక్కదాడులు ప్రతిదాడులతో అతలాకుతలం అవుతుంటే ఇజ్రాయెల్ మరో కీలకనిర్ణయం ప్రకటించింది. ఐక్యరాజ్యసమితి చీఫ్ ఆంటోనియో గ్యుటర్రెస్ తమ దేశంలోనికి ప్రవేశించకుండా ఆదేశం నిషేధం ప్రకటించింది. ఇరాన్ మిసైల్‌దాడిని ఖండించకపోవడంతో ఇజ్రాయెల్‌కు ఆగ్రహం కలిగింది. ఇజ్రాయల్‌లో పర్యటించకుండా బ్యాన్ విధించింది. యుఎన్ సెక్రటరీ జనరల్ గ్యుటర్రెస్ వక్తిత్వంలేని మనిషి అని ఇజ్రాయెల్‌మంత్రి కాట్జ్ విమర్శించారు. ఇరాన్ దాడిని ఖండించలేని ఎవరికైనా ఇజ్రాయెల్‌లోకి ప్రవేశించే అర్హత లేదని తేల్చి చెప్పారు. ఇజ్రాయెల్‌పై గత ఏడాదిఅక్టోబరులో జరిగిన దాడిని కూడా గుటెర్రెస్ ఖండించలేదని, కాని ఇజ్రాయెల్ తమ దేవ పౌరులకు రక్షణ కల్పిస్తున్నదన్నారు. సోషల్‌మీడియా పోస్టులో హమాస్‌ను ఉగ్రవాదసంస్థగా ప్రకటించే ప్రయత్నమే చేయలేదన్నారు. సెక్రటరీ జనరల్ ఉగ్రవాదులు, రేపిస్టులకు మద్దతిస్తున్నారన్నారు. హమాస్, హెజ్బొల్లా, హౌతీలు తాజాగా ఇరాన్‌లాంటి హంతకులకు మద్దతు ఇస్తున్నారని, సమితి చరిత్రలోనే గుటెర్రెస్ మాయని మచ్చ అంటూ తీవ్రంగా స్పందించారు. ఇరాన్, హమాస్, హెజ్బొల్లాలతో వివాదాల సమయంలోకూడా గుటెర్రెస్ స్పందించలేదని తమకు సాయం చేయలేదని ఆరోపించారు.

# స్వచ్ఛతా అభియాన్‌కు 10వేల కోట్లు

>> ప్రజా ఉద్యమంగా తీసుకువచ్చామని, ప్రతి ఒక్కరూ ఈ మిషన్‌లో మరింతగా భాగస్వాములు కావాలన్నారు. పక్షంరోజులపాటు నిర్వహించిన సేవా పక్వాడాలో సుమారు 27 లక్షలకుపైగా కార్యక్రమాలను దేశవ్యాప్తంగానిర్వహించామని 28 కోట్లమందికిపైగాప్రజలు భాగస్వాములయ్యారని ఇదొకశుభపరిణామం అని అన్నారు. పారిశుధ్య కార్మికులు, ఆధ్యాత్మిక వేత్తలు, క్రీడాకారులు, సెలబ్రిటీలు, స్వచ్ఛందసంఘాలు, మీడియా సిబ్బందికూడా ఈ స్వచ్‌భారత్‌మిషన్ విజయవంతం కావడానికి కీలకంగా పనిచేసారని కొనియాడారు. పదివేలకోట్ల విలువైన స్వచ్ఛతా ప్రాజెక్టులు బుధవారం ప్రారంభం అయ్యాయని మిషన్ అమృత్ కింద జల, మురుగునీటిశుద్ధిప్లాంట్లను వివిధ నగరాల్లో ఏర్పాటుచేసామన్నారు. నమామిగంగే ప్రాజెక్టు, గోవర్ధన్ ప్లాంట్‌ల ఏర్పాటుతో వ్యర్థాలనుంచి బయోగాస్ ఉత్పత్తిచేసి స్వచ్ఛభారత్‌మిషన్‌మరింత గర్వకారణంగామారిందన్నారు. వెయ్యిసంవత్సరాలు గడిచినా కూడా నేడుప్రారంభించిన స్వచ్‌భారత్ అభియాన్ గుర్తుకువస్తుందని ఈ మిషన్‌ప్రపంచంలోనే అతిపెద్ద, విజయవంతమైన కార్యాచరణ అని, ప్రజలు భాగస్వామ్యంతో ప్రజల పర్యవేక్షణలోనే నడిచిన అతిపెద్దప్రణాళిక అని మోడీ చెప్పారు. పదేళ్లక్రితం 60శాతం మంది బహిరంగ మరుగుదొడ్లనే ఆశ్రయించేవారని కానీ ఇపుడు బహిరంగ వ్యవస్థనే నిర్మూలించుకోగలిగామని చెప్పారు. ఈసందర్భంగా 9600 కోట్ల విలువైన ప్రాజెక్టులను ప్రారంభించారు. పారిశుద్యం, స్వచ్ఛతకు సంబంధించిన ప్రాజెక్టులే వీటిలోఉన్నాయి. అమృత్, అమృత్ 2.0, క్లీన్‌గంగ జాతీయ మిషన్ కింద 15 బయోగ్యాస్‌ప్లాంట్లప్రాజెక్టులుకూడా గోబర్ధన్ పథకం కిందప్రారంభించామని మోడీ చెప్పారు. గాంధీజయంతిరోజున ప్రారంభం అయిన స్వచ్‌భారత్ కింద మరుగుదొడ్లనిర్మాణం, వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు వీలుగా అనేక కార్యక్రమాలునిర్వహించారు. ప్రధాని ఇచ్చిన పిలుపుమేరకు కేంద్రమ ంత్రులు జెపినడ్డా, కిషన్‌రెడ్డి, రాజీవ్‌రంజన్, మన్సుక్ మాండవీయతోపాటుయుపి సిఎం యోగి ఆదిత్యనాథ్ తదితరులు స్వచ్ఛతా కార్యక్రమంలోపాల్గొన్నారు.

# 'ధరణి'పై ఇంకా అయోమయం!

>> ప్రవేశపెట్టింది. ఈ ముసాయిదాను హైదరాబాద్‌లోని భూ పరిపాలన ప్రధాన కార్యాలయంలో పబ్లిక్ డొమైన్‌లో ఉంచగా భూ దస్త్రాలు, యాజమాన్య హక్కులు (ఆర్వోఆర్ 2024) చట్టానికి సంబంధించి క్షేత్రస్థాయిలో ఎక్కువగా ఫిర్యాదులు అందాయి. ప్రధానంగా తహసీల్దార్ స్థాయిలోనే అధికారాలు ఉండాలని ఎక్కువ మంది నుంచి విజ్ఞాపనలు వచ్చాయి.. ముసాయిదాకు సంబంధించి పబ్లిక్ డొమైన్‌లో వచ్చిన అభ్యర్థనలన్నింటినీ పరిశీలించి కొత్త చట్టంలో చేర్చాల్సిన వాటి జాబితాను రూపొందించాలని ధరణి కమిటి సభ్యులంతా ఏకాభిప్రాయానికి వచ్చినట్లు సమాచారం. కాగా, ఆర్వోఆర్ 2024 ముసాయిదాపై ప్రజల నుంచి పెద్ద ఎత్తున సూచనలు అందాయి. ప్రధానంగా తహసీల్దార్ స్థాయిలోనూ భూ సమస్యలను పరిష్కరించే వెసులుబాటు కల్పించాలన్న విజ్ఞప్తులు ఎక్కువగా రాగా, ప్రతీ సమస్యకు జిల్లా కేంద్రం, రాజధాని హైదరాబాద్ వరకు వెళ్లాల్సి రావడం వ్యయ ప్రయాసగా మారుతోందంటూ పలు జిల్లాల నుంచి అభ్యర్థలను వచ్చినట్లు సమాచారం. ధరణి రాకముందు మండల స్థాయిలోనే ఏ సమస్యకైనా మండల స్థాయిలోనే పరిష్కారం లభించేది. అదే విధంగా ఇప్పుడూ వీలు కల్పించాలనీ, గతంలో రద్దయిన తహసీల్దార్, ఆర్డీవో, జిల్లా కలెక్టర్, సిసిఎల్‌ఏ స్థాయిలో రెవెన్యూ కోర్టులను పునరుద్ధరించాలని వివిధ దశల్లో ల్యాండ్ ట్రిబ్యునళ్లను ఏర్పాటు చేయాలని పలువురు కోరారు. ఏదైనా సమస్యపై దరఖాస్తు చేస్తే నిర్ణీత సమయంలో అది పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకోవాలనీ, దీనికి సిటిజన్ చార్టర్‌ను రూపొందించాలని కోరారు. నూతన చట్టంలో లైసెన్స్‌డ్ సర్వేయర్ల సేవలు తీసుకునేలా గుర్తింపు ఇవ్వాలని పలువురు పబ్లిక్ డొమైన్ ద్వారా కోరినట్లు తెలిసింది. కాగా ప్రభుత్వం అసెంబ్లీలో వెల్లడించిన వివరాల ప్రకారం గత మార్చి నాటికి 2, 26, 740 దరఖాస్తులు పెండింగ్‌లో ఉండగా, ఆ తరువాత 1, 22, 774 కొత్త దరఖాస్తులు వచ్చాయన్నారు. ఆ తరువాత పెరిగిన దరఖాస్తుల సంఖ్య 3,49,514 చేరగా వాటిలో కేవలం 60 శాతం దరఖాస్తులు మాత్రమే పరిష్కారానికి నోచుకున్నాయి. ధరణిలో 35 లావాదేవీలకు సంబంధించి కొత్తగా 10 మాడ్యూళ్లను అందుబాటులోకి తీసుకొచ్చినప్పటికీ 'సమస్యల పరిష్కారం కాకపోవడంతో కొత్త ఆర్‌వోఆర్ చట్టాన్ని తీసుకురానున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఈ చట్టానికి సంబంధించిన ముసాయిదాపై అభిప్రాయ సేకరణ సైతం పూర్తయిన నేపథ్యంలో ప్రభుత్వం కొత్త ఆర్‌వోఆర్‌చట్టాన్ని అమలులోకి తీసుకొచ్చిధరణి సమస్యలకు పరిష్కారం చూపాలని కోరుతున్నారు.

## 21 నుంచి ప్రతి గ్రామంలో సిఎం కప్ పోటీలు

>> గ్రామీణ స్థాయి పోటీలు, 24 నుంచి 30 వరకు మండల స్థాయి పోటీలు, నవంబర్ 8 నుంచి 13 వరకు జిల్లా స్థాయి పోటీలు ఉంటాయని తెలిపారు. 28 నవంబర్ నుంచి డిసెంబర్ 5 వరకు రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. పల్లెల్లో యువత స్వచ్ఛందంగా క్రీడా పోటీల్లో పాల్గొనేందుకు ముందుకు రావాలని, రాజకీఆయలకు తావు లేకుండా క్రీడా పోటీలు నిర్వహిస్తామని, సిఎం రేవంత్‌రెడ్డి సూచనలతో ముందుకెళ్తున్నామన్నారు.

## అరెక్స్ బెనిఫిట్స్ ద్వారా 300 మందికి ఉద్యోగాలు

>> నిర్వహిస్తుందన్నారు. రాష్ట్రంలో సాంకేతిక నైపుణ్యం కలిగిన మానవ వనరుల లభ్యత అపారంగా ఉన్నందున బహుళ జాతి సంస్థలకు చుక్కానిగా మారిందన్నారు. వ్యాపార విస్తరణకు అనుకూల వాతావరణం ఉండటం, మౌలిక సదుపాయాల పరంగా ఎటువంటి సమస్యలు లేనందున అరెక్స్ హైదరాబాద్‌ను ఎంపిక చేసుకుందన్నారు. ఆధునిక సాంకేతిక, జెనరేటీవ్ ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ వేగంగా విస్తరిస్తున్న నేపథ్యంతో వివిధ రంగాల్లో డిజిటల్ పరివర్తన అనివార్యంగా మారిందన్నారు. ఈ సమావేశంలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్‌రంజన్, అరెక్స్ బెనిఫిట్స్ సిఈఓ వెండీ బారెన్, సిఎఫ్ఓ థాడ్ క్వియాట్ కౌస్కి, చీఫ్ ప్రొడక్ట్ ఆఫీసర్ శేకర్ ఖేరా, సమిట్ కన్సల్టెంట్ సర్వీసెస్ సందీప్ శర్మ, తెలంగాణ లైఫ్ సైన్సెస్ ఫౌండేషన్ శక్తినాగప్పన్‌లు పాల్గొన్నారు.



గాంధి జయంతి సందర్భంగా న్యూఢిల్లీలోని రాజ్‌ఘాట్‌లో మహాత్ముడి సమాధి వద్ద నివాళులర్పిస్తున్న రాష్ట్రపతి ముర్ము, ప్రధాని మోడీ

# మహాత్ముడికి నివాళులర్పించిన రాష్ట్రపతి, ప్రధాని

**న్యూఢిల్లీ, అక్టోబర్ 2:** జాతిపిత మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఆయనకు నివాళులర్పించారు.

బుధవారం ఉదయం ఢిల్లీలోని గాంధీ స్మారకం రాజ్‌ఘాట్ వద్దకు వెళ్లి మహాత్ముడికి అంజలి ఘటించారు. అంతకు ముందు సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా ప్రధాని ఆయనకు నివాళులర్పించారు. సత్యం, సామరస్యం, సమానత్వం అనే సిద్ధాంతాలతోనే బాపూజీ జీవితం గడిచింది. ఆయన ఆదర్శాలు దేశ ప్రజలకు ఎల్లప్పుడూ స్ఫూర్తినిస్తాయి అని గాంధీజీని గుర్తు చేసుకున్నారు. ఆయనతో పాటు పలు వురు ప్రముఖులు రాజ్‌ఘాట్ వద్ద జాతిపితకు నివాళులర్పించారు. ఉపరా ష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్, లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా, లోక్‌సభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ ఎంపి రాహుల్ గాంధీ, ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వికె సక్సేనా, ఢిల్లీ ముఖ్యమంత్రి అతిశీ తదితరులు మహాత్ముడి సేవలను స్మరించుకున్నారు.

# రైస్ మిల్లర్లకు ఆలస్యం అమృతం కాదు విషం

## ఎఫ్‌సిఐ, సిఎస్‌ఐ కొర్రీలతో ములుగు జిల్లాలో నిలిచిపోయిన సిఎంఆర్ మిల్లింగ్?

## మిట్ పరీక్ష పేరుతో బియ్యం రిజెక్ట్

### కలర్ పేరుతో బియ్యం తిరస్కరిస్తున్న ఎఫ్‌సిఐ

**ములుగు, అక్టోబర్ 2, ప్రభాతవార్త :** ఫుడ్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా వారి కొర్రీలతో ములుగు జిల్లాలో సిఎంఆర్ మిల్లింగ్ నిలిచిపోయింది. ఈ మేరకు జిల్లాలోని 34 మంది రైస్ మిల్లర్ల యజమానులు తాము కస్టం మిల్లింగ్ రైస్ చేయలేమనే నిస్స హాయతకు చేరుకున్నారు. విధి లేని పరిస్థితిలో ఇక మేము సిఎంఆర్ మిల్లింగ్ చేయలేమని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షులు సతీష్ కుమార్ కాట్రగడ్డ ఆధ్వర్యం లో జిల్లా ప్రధాన కార్యదర్శి గోపు వాసుదేవ రెడ్డి, కోశాధికారి ఆరె విజేందర్ లతో పాటు అసోసియేషన్ సభ్యులు ఇటీవల ములుగు అదనపు కలెక్టర్ రెవెన్యూ మహేందర్ జీని కలిసి వినతి పత్రం అంజేశారు. వినతి పత్రం ఇచ్చి మూడు నెలలు కావస్తున్నా అధికారుల నుండి ఎలాంటి స్పందన లేదని మిల్ల ర్లు తెలిపారు. రైస్ మిల్ అసోసియేషన్ ములుగు అడిషనల్ కలెక్టర్‌కు ఇచ్చిన వినతి పత్రంలో పలు అంశాలను పేర్కొన్నారు. గత ఖరీఫ్ సీజన్‌లో రైస్ మిల్లర్లు ములుగు జిల్లాకు 129698.920 ఎంటీఎస్ (2996 ఏసికె) ధాన్యంను కొనుగోలు కేంద్రాల ద్వారా దిగుమతి చేసుకున్నారు. మిల్లింగ్‌ను జనవరి 2 వ తేదీన ప్రారంభించుట వలన చక్కగా మిల్లింగ్ జరిగి జూన్ నెలకి 80 శాతం పూర్తి అయినది. రా రైస్ మిల్లింగ్‌కు డిసెంబర్ నెల నుండి మార్చి నెల వరకు మాత్రమే అనువైనది. అలాంటిది ఎఫ్‌సిఐ వారు ఈ సంవత్సరం కాలం వృథా చేశారు. మార్చి మొదటి వారంలో మిల్లింగ్‌కు అనుమతి ఇస్తే హమాలీ అంతా బీహార్ నుండి రావాల్సి ఉంటుంది. మార్చి నెలాఖరుకు వచ్చే హోలీ పండుగ తర్వాత వస్తామని చెప్పి, ఆ తర్వాత ఏప్రిల్ రెండవ వారంలో వచ్చే ఛత్ పూజ తర్వాత వస్తామని చెప్పి దాదాపు 2 నెలల అనవసర కాలయాపన జరిగిందని మిల్లర్లు అదనపు కలెక్టర్‌కు ఇచ్చిన వినతి పత్రం లో వెల్లడించారు. మే నెల నుండి మిల్లింగ్ మొదలు పెడితే అప్పటికే ధాన్యం సేకరించి 5 నెలలు కావస్తున్నందున అధిక ఉష్ణోగ్రతలకు సరిగ్గా పాలిష్ రాక, మిల్లింగ్ ఆలస్యమైంది. ఈ సంవత్సరం ధాన్యంలో దాదాపు అధికంగా తేమ శాతం ఉండటం డిస్ కలర్, డ్యామేజ్ కలర్ బియ్యం ఎఫ్‌సిఐ నాణ్యతా ప్రమాణాలకు మించి రావడంతో బియ్యం లారీలు అధిక సంఖ్యలో రిజెక్ట్ అయినవి. దీనిని నివారించుటకు అధిక పాలిష్ కోసం ప్రయత్నిస్తే నూక శాతం బాగా పెరిగి, 1 ఏసికే సిఎంఆర్‌కు కనిష్టంగా 40 క్వింటాలు గరిష్టంగా 50 క్వింటాల నూకలు వచ్చి, తీవ్రంగా నష్టపోయే పరిస్థితి వచ్చిందని వారు తెలిపారు. ఇలాంటి పరిస్థితిలో నత్తనడక నడుస్తున్న ఇండస్ట్రీ కి ఎఫ్‌సిఐ నిర్వహించే మిక్స్‌డు ఇండికేషన్ కలర్ టెస్ట్ (ఎంఐటి పరీక్ష) లో సిఎంఆర్ విఫలం కావడం వలన రైస్ మిల్లర్లు తీవ్రంగా నష్టపోతున్నారు. ఈ నెల 29న ములుగు జిల్లాకు చెందిన 5 మిల్లులకు సంబంధించిన సిఎంఆర్ ఎంఐటి పరీక్షలో విఫలం అవడం జరిగింది. ఈ బియ్యం మేము అంగీకరించమని నెక్కొండ ఎఫ్‌సిఐ వారు చెప్పగా మేము వెళ్లి శాంపిల్స్ పరిశీలించడం జరిగింది. అవన్ని కూడా పసుపు రంగులో వచ్చాయని, క్వాలిటి అధికారులకు ఇంత వరకు పాస్ చేయండని ప్రాథేయపడి భవిష్యత్తులో మీ వద్దకు శాంపిల్ పంపి మీరు అంగీకరించిన తరువాతనే, సిఎంఆర్ బండ్లు పంపిస్తామని బ్రతిమిలాడగా అందుకు వారు అంగీకరించారు.

**లోప భూయిష్టంగా మిక్స్‌డు ఇండికేషన్ కలర్ పరీక్ష...**

ఫుడ్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా వారు చేపట్టే మిక్స్‌డు ఇండికేషన్ కలర్ టెస్ట్ లోప భూయిష్టంగా ఉందని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ పేర్కొంటుంది. ఎఫ్‌సిఐ వారు చెప్పేదాని ప్రకారం ఫ్రెష్ మిల్లింగ్ చేసి పంపితేనే ఆకు పచ్చ రంగు వస్తుందని, కొద్దిగా ఆలస్యమైతే అవకాడో రంగు వస్తుందని, వీటిని మాత్రమే ఎఫ్‌సిఐ అంగికరిస్తుందని తెలిపారు. ఎఫ్‌సిఐ మిట్ పరీక్షలో పసుపు రంగు వస్తే అవి పూర్తిగా పాత బియ్యంగా నిర్ధారించి, పీడీఎఫ్ బియ్యంగా భావించి వాటిని ఎట్టి పరిస్థితిలో పాస్ చెయ్యమని మిల్లర్లు చెబుతున్నారు. ఈ సంవత్సరం ఇప్పటి వరకు ఎన్నో కష్టనష్టాలకు ఓర్చి సుమారు 60 శాతం సిఎంఆర్ మాత్రమే చేయగలిగామని తెలిపారు. ఇప్పుడున్న పరిస్థితిలో ఒక సిఎంఆర్ చేయలేమని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్. మహేందర్ జీకి విన్నవించారు. ప్రస్తుతం ఉన్న ధాన్యం మొత్తాన్ని సివిల్ సప్లై కార్పోరేషన్‌కు కేటాయించాలని లేదా ఎంఐటి పరీక్షతో సంబందం లేకుండా ఎఫ్‌సిఐ లో బండ్లు పాస్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. వీలైనంత త్వరలో సిఎస్‌కి గాని, ఎంఐటి పరీక్షతో నిమిత్తం లేకుండా ఎఫ్‌సిఐకి గాని అవకాశం కల్పిస్తే వెంటనే మిల్లింగ్ మొదలు పెట్టి సెప్టెంబర్ 30 వ తేదీ లోపు పూర్తి చేయగలమని మిల్లర్లు తెలిపారు.

## వారం - వర్జ్యం

తేది : 03-10-2024, గురువారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఆశ్వయుజమాసం, దక్షిణాయనం,
శరదృతువు, శుక్లపక్షం,
శుద్ధ పాడ్యమి, రా. 2.58,
హస్త మ. 3.31,
వర్జ్యం రా. 12.33-2.22,
దు.ఉ. 10.05-10.53, మ. 2.53-3.41
శుభసమయం : ఉ. 7.40-8.30,
సా. 5.30-6.30
రాహుకాలం - మ. 1.30-3.00

## వార్తాఫలం

**మేషం :** సహాయం కోసం ప్రత్యర్థులు మీ దగ్గరకు రావడం విశేషం. పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు.

**వృషభం:** చిరకాల స్వప్నం నెరవేరే సమయం. సంతానం నుండి ధన, వస్తు లాభాలు పొందుతారు.

**మిథునం:** భూ వివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి. పోటీ పరీక్షలు ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు.

**కర్కాటకం :** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వున్న అవసరాలకు డబ్బు అందుతుంది.

**సింహం :** క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు. నూతన భాగస్వామ్య వ్యాపారాలు ప్రారంభిస్తారు.

**కన్య :** గృహనిర్మాణ ఆలోచనలు కార్య రూపం దాలుస్తాయి. ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న అవకాశాలు లభిస్తాయి.

**తుల :** రాజకీయ, కళా, పారిశ్రామిక రంగాల వారికి ప్రభుత్వ రంగాల నుండి ఆహ్వానాలు అందుతాయి.

**వృశ్చికం:** ఇతరుల విషయాలలో జోక్యం తగదు. కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన వుంటుంది. శ్రమ అధికం.

**ధనుస్సు:** భూ వివాదాలు తీరి లబ్ధి పొందుతారు. భాగస్వామ్య వ్యాపారాలలో అధిక లాభాలు పొందుతారు.

**మకరం:** కాంట్రాక్టులు లాభిస్తాయి. ఉద్యోగులకు ఆర్థిక ప్రయోజనాలు అందు తాయి. సోదరుల నుండి శుభవార్తలు.

**కుంభం :** రాజకీయ, కళా, పారిశ్రామిక రంగాల వారికి అనుకోని అవకాశాలు లభిస్తాయి.

**మీనం :** నిరుద్యోగుల శుభవార్తలు వింటారు. ప్రయాణాలలో నూతన మిత్రుల పరిచయాలు పెరుగుతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# నేడు మహారాజా అగ్రసేన్ జయంతి వేడుకలు

### పాల్గొననున్న మండలి చైర్మన్, మంత్రులు, ప్రముఖులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబర్2:** మహారాజా అగ్రసేన్ 5148వ జయంతి వేడుకలు ఘనంగా జరగనున్నాయి. బంజారాహిల్స్‌లోని రోడ్ నెంబర్ 12లో ఉదయం 10.30గంటలకు అగ్రసేన్ చౌక్ వద్ద అగ్రసేన్ జయంతి వేడుకలు జరుగున్నాయి. ఈ వేడుకలకు శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ఎంపీలు డాక్టర్ కె.లక్ష్మణ్, అనిల్ కుమార్ యాదవ్, ప్రభుత్వ సలహాదారులు హర్కర వేణుగోపాల్, ఎపి జితేందర్‌రెడ్డి, నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి, ఎమ్మెల్యే దానం నాగేందర్ తదితరులతో పాటు అగర్వాల్ సమాజ్ ప్రముఖులు హాజరు కానున్నారు. అఖిల భారత వైష్ ఫెడరేషన్ చైర్మన్, మాజీ ఎంపీ, వార్త సిఎండి డాక్టర్ గిరీష్‌కుమార్ సంఘీ ఈ వేడుకలకు అధ్యక్షత వహించనున్నారు. కన్వీనర్‌గా బద్రి విశాల్ బన్సల్ వ్యవహరించనున్నారు.

## రూ.2వేల కోట్ల డ్రగ్స్ పట్టివేత

>> ఉన్నాడు. అయితే ఆతని తండ్రిమినహా ఇతర కుటుంబం మొత్తం ఆఫ్ఘనిస్తాన్‌లోనే నివసిస్తోంది. ఈక్రమంలోనే నాయిబ్ వారిస్‌ను ఒక కెమిస్ట్ షాపులోకలుసుకున్నాడు. వారిస్‌ప్రలోభాలకు నాయిబ్ లొంగి డ్రగ్ బిజినెస్‌లోకి దిగాడు. అంతకుముందు పోలీసులు కూడా మణిపూర్‌లోని హింసాత్మకప్రాంతాలనుంచి డ్రగ్స్ రవాణాచేస్తున్నవారిని కూడా ఢిల్లీపోలీసులు పట్టుకున్నారు. దక్షిణ ఢిల్లీలోని క్లబ్బుల్లో వీటిని విక్రయించేవారు. కియా సెల్టోస్, మహీంద్ర థార్ వంటివి ఉపయో గించి గంజాయి, హెరాయిన్, కొకైన్ ఇలా రకరకాల డ్రగ్స్‌ను సరఫరాచేస్తున్నట్లు గుర్తించిన పోలీసులు వారందరినీ పట్టుకో గలిగారు. నిర్మాణరంగ కంపెనీల్లో సీనియర్ అధికారులుగా పోజులిస్తూ తెరవెనుక ఈ తతంగం నడుపుతున్నట్లు తేలింది. ఇంఫాల్‌లో నిర్మాణప్రాజెక్టుల్లో పనిచేస్తున్నట్లు కూడా వారు చెప్పుకుంటూ స్థానికులనుంచి భారీ మొత్తంలో డ్రగ్స్‌ను రాబట్టుకుంటు న్నట్లు పోలీసులు వెల్లడించారు.

# మహాత్మునికి ఘనంగా నివాళులు

## బాపూఘాట్ వద్ద పుష్పాంజలి ఘటించిన సిఎం రేవంత్, మంత్రులు



బుధవారం లంగర్‌హౌస్‌లోని బాపూఘాట్ వద్ద నివాళులర్పిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి. టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్ తదితరులు

**హైదరాబాద్ (మెహిదీపట్నం),అక్టోబరు 2, ప్రభాతవార్త :** మహాత్మగాంధీ జయంతి వేడుకలు లంగర్‌హౌస్ బాపూ ఘాట్‌లో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వర్‌రావు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ, రాజ్యసభ సభ్యులు డాక్టర్.కె.లక్ష్మణ్, అనీల్ కుమార్ యాదవ్, ప్రభుత్వ సలహాదారులు కె.కేశవరావు, టీపీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్ గౌడ్, ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి, మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ శ్రీలతాశోభన్‌రెడ్డి, మాజీ ఎం.పీ హనుమంతారావులు పాల్గొని సమాది వద్ద పుష్పాంజలి ఘటించి నివాళుల ర్పించారు. గాంధీ మ్యూజీయంలో ఏర్పాటు చేసిన సర్వమత ప్రార్థనల్లో సీఎం రేవంత్‌రెడ్డి, ప్రజాప్రతి నిధులతో పాటు వివిధ పాఠశాలల విద్యార్థిని, విద్యా ర్థులు పాల్గొన్నారు. అనంతరం మహాత్మాగాంధీ విగ్రహా నికి పూలమాలలు వేశారు. జలమండలి ఆధ్వర్యంలో సివరేజ్ పైపులైన్ల వ్యర్థాల తొలగింపు, ఇంటింటా ఇం కుడు గుంత నిర్మాణం 90 రోజుల ప్రత్యేక కార్యాచరణ పోస్టర్‌ను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మహాత్మాగాంధీ దేశానికి చేసిన సేవలను స్మరించుకున్నారు. అహిం సామార్గంలో దేశానికి స్వాతంత్ర్యాన్ని తీసుకొచ్చిన ఘనత గాంధీజికి దక్కుతుందన్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, డీజీపీ డాక్టర్ జితేం దర్, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్, జీహెచ్ఎంసీ కమిషనర్ అమ్రపాలి వివిధశాఖల అధికారులతో పాటు జలమండలి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

**అరకొర ఏర్పాట్లపై ఆగ్రహం:** లంగర్‌హౌస్ బాపూఘాట్‌లో మహాత్మాగాంధీ జయంతి వేడుకలకు సీఎం రేవంత్‌రెడ్డి, రాష్ట్ర మంత్రులతో పాటు వివిధ శాఖల అధికారులు రానున్న నేపథ్యంలో టూరిజంశాఖ ఆధ్వర్యంలో ఏర్పా ట్లు చేశారు. అయితే బాపూస్మారక మందిరంతో పాటు మహాత్ముడి విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన బంతిపూలు వాడిపోవడంతో విమర్శిలు వెల్లువెత్తాయి. కార్యక్రమానికి వచ్చిన విద్యార్థులకు సైతం తాగునీటి సదుపాయం ఏర్పాటు చేయక పోగా తీసుకొచ్చిన వాటర్ బాటిల్స్‌ను టూరిజంశాఖ సిబ్బంది మాత్రం తిరిగి తీసుకెల్లారు. దీంతో విద్యార్థులు తాగునీటి కోసం ఇబ్బందులు పడాల్సి వచ్చింది. సరిపడా కుర్చీలు సైతం ఏర్పాటు చేయక పోవడంతో వేడుకలకు వచ్చిన వారు అక్కడ కొద్ది సేపు కూడా నిలబడలేక పోయారు. వేడుకల కోసం సుమారు రూ.10 లక్షలు ఖర్చుచేసినా ఇలాంటి పరిస్థితులు రావడం ఏమిటని, అధికారుల తీరు అధ్వానంగా ఉందని పలువురు ఆగ్రహం వ్యక్తం చేశారు.

# వ్యవసాయ విస్తరణాధికారులపై క్రమశిక్షణ చర్యలు

**హైదరాబాద్, అక్టోబరు 2, ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా డిజిటల్ క్రాప్ సర్వే చేసే విషయంలో సహాయ నిరాకరణకు సిద్ధమైన వ్యవసాయ విస్తరణాధికారులపై క్రమశిక్షణ చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఇప్పటికే గంపెడు బాధ్యతలతో ఒత్తిడికి గురవుతున్న నేపథ్యంలో డిజిటల్ క్రాప్ సర్వే చేయడం తమ వల్ల కాదని స్పష్టం చేయడంతో వారిపై ఉక్కుపాదం మోపుతోంది. వారి విజ్ఞప్తులను పక్కనపెట్టి క్రమశిక్షణ చర్యలను చేపడుతోంది. ఇందులో భాగంగా డిజిటల్ క్రాప్ సర్వే చేయకుండా విధుల్లో నిర్లక్ష్యం చూపుతున్నారనే కారణంగా వరంగల్ జిల్లాలో 59 మంది వ్యవసాయ విస్తరణ అధికారులకు సంబంధిత జిల్లా వ్యవసాయ శాఖ అధికారి షోకాజ్ నోటీసులు జారీ చేశారు. అలాగే పెద్దపల్లి జిల్లాలో 40 మంది వ్యవసాయ విస్తరణ అధి కారులు డిజట్ క్రాప్ సర్వేకు సంబంధించిన యాప్‌ను డౌన్‌లోడ్ చేయలేని, గత నెల 27,28 తేదీల్లో విధులకు వచ్చినా రానట్లు గైర్హాజరు వేయడం జరి గింది. కాగా రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న డిజిటల్ క్రాప్ సర్వేకు సంబంధించి వ్యవసాయ విస్తరణ అధికారులకు శిక్షణ ఇచ్చింది. సెప్టెంబరు 24 నుండి డిజిటల్ సర్వే నిర్వహించాలని వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు ఆదేశిం చారు. అయితే ఇప్పటికే తమతో 49 రకాల పనులు చేయిస్తున్నారని వ్యవసా య విస్తరణాధికారులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. అపలే పని వత్తిడితో సతమతమవుతుండగా, ఇప్పుడు క్రాప్ సర్వే బాధ్యతలను కూడా తమకు అప్ప గించడాన్ని వ్యతిరేకిస్తున్నారు. అదనంగా స్టాఫ్‌ను నియమిస్తేనే సర్వే చేయ గలమని, లేదంటే సాధ్యంకాదని తేల్చిచెబుతున్నారు. ఈ విషయమై ఇటీవల కలెక్టర్లు, డీఏవోలకు విస్తరణాధికారులు వినతిపత్రాలు కూడా సమర్పించారు.

# సైబర్ నేరగాళ్లకు చెక్ పెట్టేందుకు పోలీసుల కొత్త ఎత్తుగడ

## మ్యూల్ ఖాతాలపై నిఘా ఉంచేందుకు బ్యాంకులకు మార్గదర్శకాలు జారీకి కసరత్తులు

**హైదరాబాద్, అక్టోబరు 2, ప్రభాతవార్త:** విదేశాల్లో వుంటూ భారత్‌ను టార్గెట్ చేస్తూ అనేక పద్ధతుల్లో నిత్యం పదుల కోట్ల రూపాయలను దోచుకుంటున్న సైబర్ నేరగా ళ్ల భరతం పట్టేందుకు తెలంగాణ పోలీసులు కొత్త ఎత్తు గడను ఎంచుకున్నారు. విదేశీ నేరగాళ్లకు సహకరిస్తూ వారికి తమ పేరిట వున్న బ్యాంకు ఖాతాలు ఇస్తున్న లోకల్ కేడీలపై నిఘా వుంచేందుకు బ్యాంకులకు మార్గదర్శకాలు జారీ చేసేందుకు పోలీసు అధికారులు కసరత్తులు చేయసాగారు. ఇదే సమయంలో సైబర్ నేర గాళ్లకు సహకరిస్తున్న బ్యాంకు అధికారులపైనా నిఘా వుంచేందుకు ప్రత్యేక యంత్రాంగం ఏర్పాటు చేసుకోవా లని బ్యాంకింగ్ రంగానికి పోలీసులు సిఫార్సు చేయనున్నారు. రాబోయే రోజుల్లో సైబర్ నేరాలు అతి పెద్ద సమస్యగా మారనున్న నేపథ్యంలో ఈ విషయంలో మ్యూల్ ఖాతాల (సైబర్ నేరగాళ్ల లావాదేవీలకు అందు బాటులో వుండేఖాతాలు )పై నిరంతరం నిఘా వుం చాలని పోలీసుఅధికారులు బ్యాంకుల యాజమా న్యాల ను కోరసాగారు. ఇప్పుడిప్పుడే వేళ్లూనుకుంటున్న సైబర్ నేరాల కట్టడికి వెంటనే కఠిన చర్యలు తీసుకో కుంటే భవిష్యత్తులో ఇది నివారించేందుకు వీలుకాలేని విధంగా తయారవుతుందని పోలీసు అధికారులు చెబు తున్నారు.

రాజస్తాన్‌లోని జోధ్‌పూర్, జోయ్‌పూర్, నాగ్‌పూర్‌లలో వుండే 27 మంది సైబర్ నేరగాళ్లను తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో స్పెషల్ ఆపరేషన్ చేబట్టి మరీ అరెస్టు చేయడం తెలిసిందే. రాజస్తాన్‌లోని అనేక ప్రాంతాలు సైబర్ నేరగాళ్లకు నిలయమన్న సంగతి అందరికి తెలిసిందే. ఇంతకు ముందు ఇక్కడ వుండే నేరగాళ్లు నేరు గా భారత్‌లోని అనేక నగరాలకు చెందిన వారిని అనేకరకాలుగా మోసం చేసి అందినంతా దండుకునే వారు. అయితే కొంతకాలంగా దీనికి బదులు విదేశాల్లో వుండే సై బర్ నేరగాళ్లకు వీరు సహకరిస్తూ వారి వద్ద నుంచి ఐదు నుంచి పది శాతం కమీషన్ తీసుకోసాగారు. దుబాయ్‌తో పాటు పలు ఆఫ్రికా దేశాలు, వియత్నాం, మియన్మా ర్, కాంబోడియా దేశాలలో తలదాచుకున్న పేరుమోసిన అంతర్జాతీయ సైబర్ నేరగాళ్లకు రాజస్తాన్‌తో పాటు మరికొన్ని రాష్ట్రాలకు చెందిన లోకల్ కేడీలు తమ బ్యాంకు ఖాతాలను (వీటిని మ్యూల్ ఖాతాలుగా చెబుతారు) ఇస్తూ సైబర్ నేరాల ద్వారా కాజేసిన నగదును విదేశాలకు మళ్లించేందుకు సహకరిస్తున్నారు. హైదరాబాద్‌లోనూ ఇ టీవల ఇలాంటి తప్పుడు పనులకు పాల్పడి విదేశాల్లో వుండే బడా నేరగాళ్లకు తమ బ్యాంకు ఖాతాలు ఇచ్చిన పలువురిని పోలీసులు అరెస్టు చేశారు. ఈ నేరగాళ్లు కొన్నే ళ్లుగా భారత్‌లో జరిగిన 2223 సైబర్ నేరాలలో నిందితులు కాగా, 11 కోట్ల రూపాయల లూటీలో పాలు పంచుకున్నారు. ఇక గుజరాత్ గత ఏడాది కూడా పదుల స ంఖ్యలో ఈ తరహా సైబర్ నేరగాళ్లను హైదరాబాద్ పోలీసులు అరెస్టు చేశారు. విదేశాల్లో వుండే బడా నేరగాళ్లకు లోకల్ కేడీలు కమీషన్ కోసం బ్యాంకు ఖాతాలతో పా టు తమ పేరిట వున్న సిం కార్డులు, బ్యాంకు పాస్ పుస్తకాలు, చెక్ బుక్కులను ఇస్తుండడం ఇటీవల కాలంలో బాగా పెరిగిపోయింది.

ఈ తరహా నేరగాళ్లు భారత్‌లో వందల సంఖ్యలో వున్నారని తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో పరిశీనలో తేలింది. ఇందులో రాజస్తాన్, గుజరాత్‌తో పాటు ఢిల్లీ, యుపిలో ఎక్కువగా వుండగా దీ ని తరువాత హైదరాబాద్‌లోనూ ఇటీవల బాగా పెరిగిపోయారు. విదేశాల్లో వుండే సైబర్ నేరగాళ్లకు తమ బ్యాంకు ఖాతాలు ఇస్తున్న వారిలో దినసరి కూలీలు, చిన్నపాటి వ్యాపారులు, నిరుద్యోగులు, చిరుద్యోగులే ఎక్కువగా వుంటున్నారు. వీరంతా కరెంటు ఖాతాలు తెరుస్తూ అందులో కొంతకాలం ఐదు వేల రూపాయలకు మించి వుంచకుండా చూడడం ఒక ఎత్తయితే ఆ తరువాత నెల నుంచి రెండు నెలల మధ్య లక్షలాది రూపాయల నుంచి కోట్లాది రూపాయల లావాదేవీలు జరపడం మరో ఎ త్తు. సరిగ్గా ఇదే అం శాన్ని సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధికారులు బ్యాంకుల యాజమాన్యాలకు లేఖ రాయనున్నారు. బ్యాంకుల్లో సాదాసీదా లావాదేవీలు సాగే కొన్ని ఖాతాలలో వున్నట్లుండి కోట్లాది రూపాయల నగదు బదిలీ జరుగుతుందంటే బ్యాంకులు అనుమానించాలని, ఇందులో ఏమాత్రం తేడాగా అనిపించినా ఆ ఖాతాలను వెంటనే జప్తు చేయాలని పోలీసు అధికారులు కోర ను న్నారు. ఈ విషయంలో బ్యాంకింగ్ విజిలెన్స్ క్రియాశీల కంగా వ్యవహరించాలని వారు కోరనున్నారు. ప్రతీ బ్యా ంకులో ఇటువంటి ఖాతాలు వుండే అవకాశం వుండవని, కేవలం కొన్నింటిలోనే వుంటాయని, సాదా సీదా లావాదే వీలు సాగే ఖాతాలలో వున్నట్లుండి కోట్లాది రూపాయల బదిలీలు జరిగితే విజిలెన్స్ విభాగం కచ్చి తంగా అనుమానించాలని పోలీసు అధికారులు కోరుతు న్నారు. ఇది కొంత కష్టమైన పనే అయినా అనుమానిత ఖాతా లపై నిఘా వుంచేందుకు బ్యాంకింగ్ విజిలెన్స్ విభాగా నికి అధికారాలు వున్నందున ఈ పనిని ఆ విభాగం కచ్చితంగా చేబడితే విదేశాల్లో వుండే బడా సైబర్ నేరగాళ్లకు సహకరించే లోకల్ నేరగాళ్లను సులభం గా పట్టుకోవచ్చని, తద్వారా సైబర్ దోపిడిని చాలా వర కు నివారించవచ్చని సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధికా రులు భావిస్తున్నారు.

ఈ విషయమై బ్యాంకుల యాజమా న్యాలకు లేఖలు రాసేందుకు సిద్ధమవుతున్నారు. దీనికి బ్యాంకుల యాజమాన్యాలు ఎలా స్పందిస్తాయో..? చూడాల్సి వుంది.

## రెండోప్రపంచయుద్ధకాలం నాటి బాంబు పేలుడు

### జపాన్‌మియాజాకి ఎయిర్‌పోర్టులో భారీ విస్ఫోటం

**టోక్యో, అక్టోబరు 2:** జపాన్ నైరుతి ప్రాంతంలోని మియాజాకి ఎయిర్‌పోర్టులో రెండోప్రపంచ యుద్ధకాలం నాటి బాంబు పేలడంతో పెద్ద గుంత ఏర్పడి విమాన ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించింది. ఈ పేలుడుతో ఎయిర్‌పోర్టులోని టాక్సీవేకు అంతరాయం కలిగింది. సుమారు 80వరకూ విమానాలను రద్దుచేసారు. ఈ బాంబును రెండో ప్రపంచ యుద్ధం ముగిసిన తర్వాత ఈ ప్రాంతంలోనే సమాధి చేసారు. అప్పటినుంచి ఎలాంటి విఘాతం లేకపోయినా బుధవారం అకస్మాత్తుగా పేలింది.



సమీపం లో విమానాలు లేకపోవడంతో అతిపెద్దప్రమాదం తప్పిందని జపాన్ భూరవాణా మంత్రిత్వశాఖ వెల్లడించింది. 500 పౌండ్ల బరువున్న అమెరికా బాంబు పేలడం వల్లనే పెద్ద గుంత ఏర్పడిందని, అయితే ఎలాంటి ఆందోళన చెందాల్సిన పనిలేదని అదికారులు భరోసా ఇచ్చారు. జపాన్ సెల్ఫ్‌డిఫెన్స్ ఫోర్స్ అధికారులు పోలీసులు బాంబు ఆకస్మికంగా పేలడానికి గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నారు. దశాబ్దాలుగా నిర్వీర్యం అయిన బాంబు ఒక్కసారిగా ఎలా పేలిం దన్న అంశంపై ఆరా తీస్తున్నారు. సమీపంలోనే ఉన్న ఏవియేషన్ స్కూలు ఈ పేలుడుపై విడియో చిత్రీకరించి విడుదలచేసింది. ఫౌంటెన్ తరహాలో గాలిలోకి శకలాలు ఎగిరిపడ్డాయి. ట్యాక్సీవేలో ఏర్పడిన అతిపెద్ద గుంతను ప్రముఖంగాచూపిస్తూ జపాన్ టివిలు అదేపనిగా ప్రత్యక్షప్రసారం చేసాయి. ఈ బాంబు పేలడం వల్ల ఒకమీటరు లోతున ఏడు మీటర్ల వెడ ల్పాటు గుంత పడింది. .పాన్ చీఫ్‌కేబినెట్ కార్యదర్శి యోషిమాసా హయాషి మాట్లాడుతూ ఈ ఘటనవల్ల 80 విమానసర్వీసులను ముందస్తు జాగ్రత్త చర్యలుగా రద్దు చేసామని, దీనివల్ల ఈప్రాంతంలో విమాన యానానికి తీవ్ర అంతరాయం కలిగిందనిచెప్పారు. మియాజాకి ఎయిర్‌పోర్టులో మరో 24 గంటల్లో విమానసర్వీసులు పునరుద్ధరణ జరుగుతాయని చెప్పారు.

## ఇక నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలే..

### రవాణా శాఖలో ప్రత్యేక టాస్క్‌ఫోర్స్

### అసిస్టెంట్ మోటార్ వెహికిల్ ఇన్స్‌పెక్టర్లకు బాధ్యతలు

**హైదరాబాద్, అక్టోబరు2, ప్రభాతవార్త :** తెలంగాణ రవాణా శాఖలో స్పెషల్ టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు కానుంది. తరచూ నిబంధనలు ఉల్లంఘించే, పన్ను చెల్లించని వాహనదారులపై ప్రత్యేక దృష్టి సారించడమే లక్ష్యంగా ఈ టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేయనున్నట్లు సమాచారం. రవాణా శాఖలో త్వరలో కొత్తగా 113 మంది అసిస్టెంట్ మోటార్ వెహికిల్ ఇన్స్‌పెక్టర్లు (ఎఎంవిఐ) నియామకం కాబోతున్నారు. వీరందరినీ క్షేత్రస్థాయిలో రంగంలోకి దింపాలనీ, టాస్క్‌ఫోర్స్‌లో వీరి సేవలను వినియోగించుకోవాలని రవాణా శాఖ ఉన్నతాధి కారులు భావిస్తున్నట్లు సమాచారం. రవాణా శాఖ నిబంధనలకు విరుద్ధంగా కొందరు వ్యక్తిగత వాహనాలను ప్రయాణికుల రవాణాకు వినియోగిస్తున్నారు. ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వానికి రవాణా వాహనాలపై రావాల్సిన త్రైమాసిక పన్నుకు నష్టం వాటిల్లుతోంది. గూడ్సు వాహనాలు, ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే వ్యక్తిగత వాహనాల విషయంలోనూ యజమానులు నిబంధనలు ఉల్లం ఘిస్తున్నారు. ఈ తరహా చర్యలు రవాణా శాఖ ఆదాయానికి గండి కొడుతు న్నాయి. ఇన్నాళ్లు సిబ్బంది కొరత కారణంగా రవాణా శాఖలోని తనిఖీల విభాగం బలహీనంగా ఉంది. కొత్తగా ఏఎంవీఐలు విధుల్లో చేరనున్న నేపథ్యం లో ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగాన్ని బలోపేతం చేయాలని రవాణా శాఖ నిర్ణయిం చింది. మరోవైపు, పోలీసుశాఖ మాదిరిగా రవాణ శాఖ కూడా ప్రత్యేక వాహనా లను సమకూర్చుకోనుంది. దీనికి సంబంధించి వాహనంపై ఉండే లోగో, ఇతర విషయాలపై కసరత్తు జరుగుతోంది. జనవరి నుంచి రవాణా శాఖ కొత్తరూపం లో కనిపించాలని ఇటీవల జరిగిన సమీక్షా సమా వేశంలో మంత్రి పొన్నం అధికారులకు స్పష్టం చేశారు.రవాణా శాఖలో నిధుల సమస్య, భవనాల నిర్మాణం, ఇతర అవసరాల నేపథ్యంలో యూజర్ చార్జీలను ఉపయోగిం చుకునేందుకు రవాణా శాఖ అధికారులు ప్రభుత్వ ఆమోదం కోరారు. దీనికి ప్రభుత్వం నుంచి సానుకూల స్పందన లభించింది. ఈ నేపథ్యంలో ఏటా రూ.150కోట్లకు పైగా యూజర్ చార్జీలు నిదులు రవాణా శాఖకే వస్తాయని ఆ శాఖ అధికారులు చెబుతున్నారు. తెలంగాణ రవాణా శాఖ వార్షిక ఆదాయం ఇతర రాష్ట్రాలతో పోలిస్తే తక్కువగా ఉంది. దీంతో కొత్తగా వచ్చే 113 మంది ఎవిఎంఐలకు మూడు నెలలకు బదులుగా మరింత ఎక్కువ సమయం శిక్షణ ఇచ్చి మరిన్ని మార్గాలలో ఆదాయ పెంపునకు చర్యలు తీసుకోవాలని రవాణా శాఖ నిర్ణయించింది.


# దసరాకు కార్మికులకు బోనస్

## జాతీయ కార్మిక సంఘాల చర్చల్లో కోల్ ఇండియా నిర్ణయం

**హైదరాబాద్, అక్టోబరు 2, ప్రభాతవార్త:** ప్రతీ ఏటా దీపావళికి పర్ఫార్మెన్స్ లింక్డ్ రివార్డ్ (పీఎల్ఆర్) కింద బొగ్గు కార్మికులకు ఇచ్చే బోనస్‌ను ఈ ఏడాది 93,750 రూపాయలు చెల్లించేందుకు నిర్ణయించారు. దీనికి సంబంధించి ఇటీవల ఢిల్లీలో జాతీయ కార్మిక సంఘాలతో కోల్‌ఇండియా అధికారులు చర్చ లు జరిపారు. ఇందులో భాగంగా కార్మికులకు పండుగ బోనస్‌గా లక్ష రూపాయలు చెల్లించాలని కార్మిక సంఘాలు పట్టుబట్టాయి. అయితే గత ఏడాది 85,500 రూపాయలు బోనస్‌గా ఇచ్చారు. కాగా ఈసారి అదనంగా 8,250 రూపాయలు కలిపి మొత్తంగా 93,750 రూపాయలు చెల్లించేందుకు యాజ మాన్యాలు అంగీకరించాయి. దీంతో కార్మికులకు అదనంగా లబ్ది చేకూరనుంది. కోల్ ఇండియా పరిధిలోని కార్మికులకు దసరా పండుగకు ముందుగానే చెల్లి స్తారు. అయితే సింగరేణి కార్మికులకు మాత్రం దీపావళికి ముందు చెల్లించడం ఆనవాయితీగా వస్తోంది. త్వరలోనే కార్మికులకు బోనస్ చెల్లించే తేదీలను ప్రకటించి వారి ఖాతాల్లో నగదు జమ చేయనున్నాయి. కాగా సింగరేణి సంస్థ లాభాల వాటాను కూడా చెల్లించేందుకు యాజమాన్యం ఇప్పటికే ప్రకటించింది. ఈ ఏడాది సంస్థ సాధించిన లాభాల్లో 33 శాతం చెల్లించేందుకు వాటిని ఈ నెల 7వ తేదీన కార్మికుల ఖాతాల్లో జమ చేయనున్నారు.

## మంజీరకు వరద ప్రవాహం

### ఇన్‌ఫ్లో 7263 క్యూసెక్కులు-అవుట్ ఫ్లో 13556 క్యూసెక్కులు



**పుల్కల్, అక్టోబరు 2, ప్రభాతవార్త:** సంగారెడ్డి జిల్లా పుల్‌కల్ మండలం లోని సింగూరు ప్రాజెక్టు లోకి 7263 క్యూసెక్కుల వరద నీటి ప్రవాహం నమోదయింది. ప్రాజెక్టు ఎగువ భాగంలో మంగళవారం రాత్రి కురిసిన భారీ వర్షాలకు వరద నీరంతా ప్రాజెక్టులోకి వచ్చి చేరింది. ప్రాజెక్టులోకి సెప్టెంబరు 30వతేదీన ఇన్‌ఫ్లో పూర్తిగా తగ్గుముఖం పట్టడంతో తెరిచిన 11వ నంబరు క్రస్ట్ గేటును అధికారులు మూసేశారు. ఇన్‌ఫ్లో స్వల్పంగా నమోదుకావడంతో జల విద్యుత్ గేట్ల ద్వార మాత్రమే వరద నీటిని దిగువకు వదులుతున్నారు. తాజాగా మంగళవారం రాత్రి కురిసిన భారీ వర్షంతో 7263 క్యూసెక్కులవరద ప్రవాహం వచ్చి చేరుతున్నట్లు ప్రాజెక్టు డీఈఈ నాగరాజు, జేఈఈ మహిపాల్‌రెడ్డిలు తెలపారు. బుధవారం ఉదయం 6 గంటలకు ఇన్‌ఫ్లో 3454 క్యూసెక్కులు నమోదవగా సాయం త్రం 3.50 గంటల కలాల వరద నీటి ప్రవాహం మరింతగా పెరిడంతో 6వ నంబరు క్రస్ట్ గేటును రెండు మీటర్లు ఎత్తు ఎత్తి 10734 క్యూసెక్కులున రెండు జల విద్యుత్ గేట్ల ద్వార 2822 క్యూసెక్కులు వరద నీటిని దిగువ మంజీర రిజర్వాయర్‌కు వదులుతున్నారు. మొత్తంగా 13556 క్యూసెక్కుల అవుట్‌ఫ్లో నమోదయింది. ప్రస్తుతం ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటి నిల్వ సామర్థ్యం 29917 టీఎంసీలు కాగా అంతే స్థాయిలో నీటి నిల్వలు మెయింటేన్ చేస్తు న్నారు. నెల రోజులుగా ప్రాజెక్టు లోకి వరద నీటి ప్రవాహం కొన సాగుతూనే ఉంది. మంజీర నిరాటంకంగా ప్రవ హిస్తుండటంతో నీది తీరమంతా జలకళతో ఉట్టిపడు తోంది. అయితే జెన్‌కో సారద్యం లోని 7.5 జల విద్యుత్ సామర్థ్యం గల రెండు బర్బయిన్లు చురుకుగా పనిచేస్తు న్నాయి. రెండు యూనిట్ల ద్వార రోజుకు 0.36 మిలియన్ యూనిట్ల జల విద్యుత్ ఉత్పత్తి అవుతున్నది. ఇక మంజీర రిజర్వా యర్‌లోనికి ఎగువ ప్రాంతం నుంచి 4922 క్యూసెక్కుల వరద నీరు వస్తుం డటంతో 8వ నంబరు క్రస్ట్ గేట్‌ను రెండుమీటర్లఎత్తు, ఒక స్కవర్ గేట్ ను మీటరున్నర ఎత్తు ఎత్తి వచ్చిన వరదనీటిని వచ్చి నట్లుగానే ఘన పురం ప్రాజెక్టుకు వదులుతున్నారు.


**VARDHAMAN BANK**

VARDHAMAN (MAHILA) CO-OPERATIVE URBAN BANK LIMITED

8-2-351/N/1, Nishant House, 3rd Floor, Road No.3, Banjara Hills, HYDERABAD – 500034

NOTICE

OPENING OF 10TH BRANCH – MANIKONDA

On 3rd October, 2024

At

#7-15/40, Ground Floor, Sector – 2, D Block, Shivalayam Road, Alkapur Township, Puppalguda, Manikonda, Hyderabad, Telangana- 500089. Ph 040 -29702276

Date : 03-10-2024
Place : Hyderabad

By order of the Board
Chief Executive Officer



**ఇండోస్టార్ హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్** INDOSTAR

నమోదిత కార్యాలయం : కార్యాలయం : యూనిట్ నం.305, 3వ అంతస్తు, వింగ్ 2/E, కార్పొరేట్ ఎవెన్యూ, అంధేరి ఘట్‌కోపర్ లింక్ రోడ్, ఛాకల, అంధేరీ (ఈస్ట్), ముంబై-400093

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ చట్టం, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద ప్రకటన

ఇండోస్టార్ హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఈ క్రింది రుణగ్రహీతలకు నివాసితగృహాల యొక్క తనఖా పై గృహ రుణం/తనఖా రుణం/నిర్మాణ రుణం మంజూరు చేసింది. నేషనల్ హౌసింగ్ బ్యాంక్/RBI యొక్క మార్గదర్శకాలు మరియు ఆదేశాలను అనుసరించి సదరు రుణాలు తిరిగి చెల్లింపులు సక్రమంగా లేకపోవడంతో వారి ఖాతాలను ఫైనల్‌గా నిరర్థక ఆస్తులుగా పరిగణించడమైనది.
అందువలన ఇండోస్టార్ హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ సర్ఫాసి చట్టం 2002 యొక్క 13(2) సెక్షన్ క్రింద హక్కులను వినియోగిస్తూ వారికి చట్ట ప్రకారం నోటీస్ జారీ చేస్తూ ఆ రుణగ్రహీతలను రుణబకాయి మొత్తాలను వారికి ఎదురుగా పేర్కొన్న రుణబకాయి మొత్తం డిమాండ్ నోటీస్ తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసినదిగా పిలుపు ఇవ్వడమైనది. ఈ క్రింద పేర్కొన్న రుణగ్రహీతలకు ఇందుమూలముగా ఈ ప్రచురణ ద్వారా పిలుపు ఇచ్చునది ఏమనగా వారికి ఎదుటగా పేర్కొన్న రుణ బకాయి మొత్తాలను తదుపరి ఛార్జీలు మరియు తిరిగి చెల్లింపు వరకు అయిన వడ్డీతో సహా సదరు డిమాండ్ నోటీస్ తేదీ నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా ఇందుమూలముగా పిలుపు ఇవ్వడమైనది. విఫలమైతే IHFPL చట్టప్రకారం బకాయి మొత్తం రికవరీకి ఆస్తుల స్వాధీనం, డిస్పోజ్/అమ్మకం అన్నీ లేదా ఏదైనా తదుపరి చర్యలకు ఉపక్రమించి చెల్లించవలసిన రుణ బకాయి మొత్తాన్ని రుణ ఒప్పందం యొక్క చట్ట నిబంధనల ప్రకారం తిరిగి వసూలుకు ఉపక్రమిస్తుందని ఇందుమూలముగా హెచ్చరించడమైనది.
రుణగ్రహీతలు ఆస్తుల యొక్క ఓనర్‌షిప్‌పై థర్డ్ పార్టీ ఆసక్తి సృష్టించడం లేదా పరాధీనం చేయడం వంటి చర్యలు చేపట్టవద్దని హెచ్చరిస్తూ అదుపు చేయడమైనది.

| క్ర. సం. | స్థానం/ రుణ ఖాతా నంబర్ | రుణగ్రహీత పేరు/ సహ రుణగ్రహీతలు / హామీదారు | డిమాండ్ నోటీస్ పంపిన తేది | డిమాండ్ నోటీస్ ప్రకారం మొత్తం | ఆస్తి యొక్క వివరణ |
|---|---|---|---|---|---|
| 1. | బోడుప్పల్ LNBODLAP-05230031893 | వెంకటేష్ ఇరుగదిండ్ల (రుణగ్రహీత) హేమలత ఇరుగదిండ్ల (సహ-రుణగ్రహీత) | 23-సెప్టెంబరు-2024 | రూ.1064140/- (రూపాయలు పది లక్షల అరవై నాలుగు వేల ఒక వంద నలభై మాత్రమే) | TS-501301, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, కీసర గ్రామం & మండలం, గ్రామకంతం, ప్లాట్ నం.15 కలిగివున్న ఆస్తి మొత్తం అదంతా, నాలుగు సరిహద్దులు ఈ విధంగా :- ఉత్తరం : ప్లాట్ నం.14. దక్షిణం : ఇ.ఉపేంద్ర యొక్క ఇల్లు,. తూర్పు: ముగెలపాక నర్సింగ రావు యొక్క ఇల్లు. పడమర : CC రోడ్. |

ప్రదేశం : మల్కాజ్‌గిరి – తెలంగాణ
తేది : 03.10.2024

సం/- అధీకృత అధికారి
ఇండోస్టార్ హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ తరపున




వార్త

సమస్యలను వేరుచేసేవారి శక్తి సామర్థ్యాలపై వాటి పరిష్కారం ఆధారపడి ఉంటుంది.

-వివేకానంద

# మాటల్లోనే వ్యవ'సాయం'

మాటలు కోటలు దాటుతుంటే చేతలు గడపదాటలేదంటారు. పాలకులు వ్యవసాయం విషయంలో వ్యవహరిస్తున్న తీరు ఇందుకు అద్దం పడుతున్నది. కోట్లాది రూపాయలతో ఎన్నో రాయితీలతోపాటు రైతుల సంక్షేమంకోసం మరెన్నో పథకాలు, కార్యక్రమాలు చేపడుతున్నా రైతుల జీవనవిధానంలో ఆశించిన మార్పు రావడం లేదు. ఎవరెన్ని మాట్లాడినా, ఎంతో చేశామని చెప్పుకున్నా రైతుల పరిస్థితి నానాటికీ దిగజారిపోతున్నది. కారకులు ఎవరైనా, కారణాలు ఏమైనా దేశంలో రైతులు ఎంతో కాలంగా బలైపోతూనే ఉన్నారు. ఈ దుస్థితికి ఎంతోమంది మరెన్నో ప్రభుత్వ విభాగాలతోపాటు ప్రకృతి చేస్తున్న విన్యాసాలు కారణాలవుతున్నాయి. ప్రకృతి ఎందుకోఏమోకానీ పగబట్టి, పంతంపూని, రైతులపై దెబ్బమీద దెబ్బ వేస్తున్నదేమోననిపిస్తున్నది. అయితే అతివృష్టి, లేకుంటే అనావృష్టితో దేశంలోని రైతాంగం అల్లాడిపోతున్నది. కొన్ని రాష్ట్రాలు అతివృష్టితో, వరదల బీభత్సాలతో విలవిల్లాడుతుంటే మరికొన్ని చుక్కనీటికోసం అర్రులు చాస్తున్నాయి. ఒకే రాష్ట్రంలో కొన్ని ప్రాంతాల్లో అతివృష్టి, కుంభవృష్టిలతో వరుణదేవుడు విరుచుకుపడుతుంటే మరికొన్ని ప్రాంతాలు సాగునీటి సంగతి దేవుడెరుగు తాగునీటికి కటకటలాడుతున్నాయి. ఇటీవల తెలుగు రాష్ట్రాల్లో కురిసిన వర్షాలు సృష్టించిన బీభత్సం అంతా ఇంతా కాదు. ప్రధానంగా ఆంధ్రప్రాంతంలోని బుడమేరు పొంగి ప్రజలపై పడింది. తెలంగాణలో మున్నేరు ఉప్పొంగి పంటలను తుడిచిపెట్టింది. కొన్ని ప్రాంతాల్లో రైతులు తమ పొలాలను గుర్తుపట్టలేనంతగా ఇసుకమేటలు వేసింది. ఆ భూములు సాగుచేయడానికి మరో రెండు, మూడు యేళ్లుపట్టే అవకాశాలున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో రైతులకు కావాల్సింది మాటలు, వాగ్దానాలు కాదు. ఎవరి దయాదాక్షిణ్యాలమీదనో బతకాలని దేశంలోని ఏ రైతు కోరుకోవడం లేదు. కోరుకోడు కూడా. వారికి న్యాయబద్ధంగా రావాల్సింది, కావాల్సింది సకాలంలో అందిస్తే చాలు. ఈ బాధ్యతలు నిర్వహించడంలో పాలకులు విఫలమవుతుండడం వల్లనే ఈ పరిస్థితులు దాపురిస్తున్నాయి. ఈ వైఫల్యాలే అన్నదాతల ఆత్మహత్యలకు వ్యవసాయరంగం కుదేలుకు కారణమవుతున్నాయి. ఈ విషయాన్ని విస్మరించి ఏదో చేస్తామని చెప్పడం ఎంతవరకు సమంజసమో పెద్దలు ఆలోచించాలి. రాష్ట్రాలకు సంబంధించినంతవరకు ఆర్థిక వనరులనుబట్టి అంతోఇంతో చేయూతను అందిస్తున్నారు. వరద బాధితులకు చేయూతనిచ్చేందుకు ఎన్నో స్వచ్ఛంద సంస్థలు, ప్రజాస్వామ్యవాదులు పెద్దఎత్తున విరాళాలు అందిస్తున్నారు. కానీ కేంద్రప్రభుత్వం కొన్ని రాష్ట్రాల పట్ల సవతితల్లి ప్రేమ చూపెడుతుందనే విమర్శలకు మంగళవారం కేటాయించిన నిధులు బలం చేకూరుస్తున్నాయి. వర్షాలు, వరదలవల్ల పదివేల మూడువందల ఇరవై కోట్లు నష్టం వాటిల్లినట్లు తెలంగాణ ప్రభుత్వం కేంద్రానికి నివేదిస్తే కేవలం నాలుగువందల పదహారు కోట్లు మంజూరు చేసింది. దేశవ్యాప్తంగా చోటుచేసుకున్న ప్రకృతి విపత్తుల నష్టానికి సంబంధించి వివిధ రాష్ట్రాలకు నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫండ్ నుంచి నిధులు విడుదల చేశారు. తెలంగాణలో మూడువందల యాభైఎనిమిది గ్రామాలు మునిగిపోయి రెండు లక్షల మంది ప్రత్యక్షంగా, పరోక్షంగా ఇంకెంతోమంది నష్టపోయారని వివరించింది. పంటలు కొట్టుకుపోవడం, సాగుభూముల్లో ఇసుక మేటలు వేయడం, చెరువులు, కాలువలకు గండ్లు పడి భారీగా నష్టం వాటిల్లినట్లు తెలంగాణ ప్రభుత్వం కేంద్రానికి పంపిన నివేదికలో వివరించింది. కానీ కేంద్రం కేటాయించిన నిధులు అంతంత మాత్రంగానే ఉన్నాయి. పొరుగునున్న మహారాష్ట్రకు పధ్నాలుగువందల తొంభైరెండు కోట్లు, ఎపికి వెయ్యిముప్పైఆరు కోట్లు, అసొంకు ఏడువందల పదహారు కోట్లు, బీహార్‌కు ఆరువందల యాభైఐదు కోట్లు, గుజరాత్‌కు ఆరువందల కోట్లు, పశ్చిమబెంగాల్‌కు నాలుగువందల అరవైఎనిమిది కోట్లు కేటాయింపులు చేశారు. ఖరీఫ్‌లో జరిగిన నష్టాన్ని పూడ్చుకొని రైతులు తిరిగి రబీకి సమాయత్తం కావాల్సి ఉంటుంది. మళ్లీ పెట్టుబడి అవసరం ఉంటుంది. ఐదేళ్లలో రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని చెప్పిన కేంద్ర పెద్దలు రెట్టింపు సంగతి అటుంచి వ్యవసాయానికి పెట్టుబడి ఖర్చులు రెండింతలుగా పెరిగిపోయాయి. విత్తే దగ్గరనుంచి విక్రయించే వరకు రైతులకు అన్నీకష్టాలే. ప్రతిస్థాయిలోనూ దళారుల దోపిడీకి గురవుతున్నారు. మొత్తం వ్యవసాయరంగానికి మూలంవిత్తనాలు, ఎరువులు, గిట్టుబాటు ధర అలాగే మొలచిన మొక్కలకు చీడపీడలు ఆశించకుండా కాపాడే క్రిమిసంహారక మందులు, వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ఈ అంశాలు వ్యవసాయరంగంలో అత్యంత ప్రధానమైనవి. నకిలీ, నాసిరకం విత్తనాలు దేశమంతా సరఫరా అవుతున్నాయి. గతయేడాది ఈ నకిలీ విత్తనాల విషయంలో ఒక లేఖకు స్పందించి తెలంగాణ హైకోర్టు ప్రభుత్వానికి నోటీసు జారీ చేసింది. వాస్తవానికి నకిలీ, నాసిరకం విత్తనాల సమస్యలు రాను రాను తీవ్రరూపం దాలుస్తున్నాయి. తలతాకట్టుపెట్టి అప్పోసొప్పో చేసి, మొత్తం పెట్టుబడి, శ్రమంతా చేసిన తర్వాత కోతకు వచ్చే సమయంలో అవి నాసిరకమో, నకిలీవనో తేలితే రైతులు కుప్పకూలిపోతున్నారు. దేశవ్యాప్తంగావేలాదిమంది నేలతల్లిని నమ్ముకున్న హాలికులే అదే భూమిలో అర్థాంతరంగా కలిసిపోతున్నారు. ఇదేదో ఇప్పుడు ఈప్రభుత్వాలు వచ్చిన తర్వాత మొదలుకాలేదు. గత రెండు, మూడు దశాబ్దాలుగా జరుగుతూనే వస్తున్నది. రానురాను పెరిగిపోతున్నది. ఇలాంటి సమస్యలన్నీ వ్యవసాయరంగాన్ని కోలుకోకుండా చేస్తున్నది. దీంతో సాగు చేస్తేనే నష్టం వస్తుందనే ఆలోచనతో కొందరు రైతులు వ్యవసాయానికే మంగళం పాడుతున్నారు. ఇది విస్తరిస్తే ఏమవుతుందో పాలకపెద్దలు ఒక్కసారి ఆలోచించాలి.

విధి అంటూ ఎవరూ సృష్టించలేదు. మనకు మనమే సృష్టించుకున్నాం. మన మాట, ఆలోచన, ప్రవర్తన వల్ల మన జీవితానికి మనమే బాధ్యులం.



డబ్ల్యు ఎమర్సన్

వ్యక్తులను బట్టి సమాజం తీరు ఉంటుంది. ముందు వ్యక్తి మంచి ఆలోచనలకు, మంచి అలవాట్లకు మారాలి. అప్పుడే సమాజం బాగుంటుంది.



లాబోన్

# వన్యప్రాణుల సంరక్షణతోనే విపత్తుల కట్టడి!

**అంతరించే ప్రమాదంలో ఉన్న జంతువుల ఆవాసాలను కాపాడడం, అక్రమ వేటను అరికట్టడం, పోడు వ్యవసాయానికి ప్రత్యామ్నాయాలు వెతకడం, జాతీయ ఉద్యానవనాల ఏర్పాటు, అభయారణ్యాల నిర్వహణ, ఫారెస్ట్ రిజర్వుల అజమాయిషీ, అటవీ చట్టాలను కఠినంగాఅమలు చేయడం, అక్రమ అడవుల నరికివేతను అడ్డుకోవడం, అడవుల్లో మానవ రవాణా వ్యవస్థలను చేపట్టక పోవడం, విపత్తులో ఉన్న జీవజాతుల పునరుత్పత్తికి చర్యలు తీసుకోవడం, అడవుల్లో పెద్దఎత్తున మొక్కలు నాటడం లాంటి చర్యలు చేపట్టడం ద్వారా వన్యప్రాణుల సంరక్షణకు బీజాలు పడతాయి. వనానికి అందాన్నిచ్చే దట్టమైన వృక్షాలు, అనేక రకాల జంతుజాతులు సకల మానవాళికి జీవవైవిధ్యం కల్పిస్తూ అపూర్వ సేవలు అందిస్తున్నాయి. జీవవైవిధ్యానికి విఘాతం కలిగితే కరోనా లాంటి విశ్వమహమ్మారులు విజృంభిస్తాయని మనం ఎదుర్కొంటున్న చేదు అనుభవాలు తెలుపుతున్నాయి.**

డా.బుర్ర మధుసూదన్ రెడ్డి

మనిషికి ఊపిరితిత్తులు ఎంత ముఖ్యమో భూగోళ పర్యావరణానికి అటవీ సంపద అంతే ప్రధానం. అటవీ సంపదలో దట్టమైన హరిత సంపదలు, అందులో అంతర్భాగమైన జీవజాతులు లేదా వన్యప్రాణులు వస్తాయి. అడవుల్లో ఉండే జంతు వృక్షజాలం మానవాళికి వెలకట్టలేని మేలును చేస్తున్నది. మానవ ప్రమేయం లేకుండా స్వతంత్రంగా అడవులలో జీవించే వృక్షజంతుజాలాన్ని వన్యప్రాణులుగా పిలుస్తారు. వన్యప్రాణుల్లో భారీ ఏనుగులు, జిరాఫీలు, రైనోలతో మొదలు పక్షులు, క్రిమికీటకాలు, సూక్ష్మ జీవులు వస్తాయి. 1952లో ఏర్పాటు చేసిన భారత 'జాతీయ వన్యప్రాణుల మండలి' చొరవతో వన్యప్రాణి సంరక్షణ చట్టం-1972తీసుకువచ్చి దేశవ్యాప్తంగా వన్యప్రాణి సంరక్షణ కార్యక్రమాలు ఉద్యమంలా సాగుతున్నాయి. దేశవ్యాప్తంగా వన్యప్రాణులను అటవీ సంపదగా కాపాడుకుంటూ, జీవ వైవిధ్యాన్ని పదిలపరుచుకోవాలనే అవగాహన సమాజంలో కల్పించడానికి ప్రభుత్వాలు, ప్రభుత్వేతర సంస్థలు, స్వచ్ఛంద కార్యకర్తలు కృషిచేయాల్సిన సమయం ఆసన్నమైంది. వన్యప్రాణులను ఆహారంగానే కాకుండా జంతు అవయవాలు, కలప అక్రమ వ్యాపారం కోసం చట్టాలను ఉల్లంఘించి వేటాడం జరుగుతున్న మాట కఠిన వాస్తవం. వన్యప్రాణి ప్రాముఖ్యతను ప్రజలకు వివరించే సదుద్దేశంతో ప్రతి యేటా భారత ప్రభుత్వం అక్టోబరు రెండు నుండి ఎనిమిదో తేదీ వరకు 'ప్రపంచ వన్యప్రాణి వారోత్సవాల'ను ప్రతిష్టాత్మకంగా చేబడుతున్నది. అడవుల నరికివేతను కట్టడి చేస్తూ, జాతీయ ఉద్యానవనాలు, జీవావరణ నిల్వలు, వన్యప్రాణి అభయారణ్యాలు ఏర్పాటు చేయడం ద్వారా జీవ వైవిధ్యం కాపాడబడి, పర్యావరణ పరిరక్షణకు ఊతం ఇస్తుందన్న అవగాహన కలిగి ఉండాలి. 68వ ప్రపంచ వన్యప్రాణి వారోత్సవాలు -2024 థీమ్‌గా ' ప్రజలను భూగోళంతో కలపడం, డిజిటల్ విలక్షణత, వన్యప్రాణుల పరిరక్షణ' అనబడే అంశం తీసుకోబడింది. ప్రపంచవ్యాప్తంగా ప్రతియేటా 5,500 రకాలైన జీవజాతులను స్వార్థ ప్రయోజనాల కోసం అక్రమంగా విక్రయిస్తున్నారని తేలింది. వన్యప్రాణుల పరిరక్షణతోనే జీవ వైవిధ్యం నెలకొంటూ కాలుష్యం తగ్గించబడి, పర్యావరణ సమతుల్యత సాధ్యపడుతుంది. వన్యప్రాణి వారోత్సవాల్లో భాగంగా అటవీశాఖ నేతృత్వంలో సదస్సులు, సమావేశాలు, కార్యశాలలు, పలు రకాలైన పోటీలు, గోడ పత్రికల విడుదల, వీధి నాటికలు, జంతు, పక్షుల ప్రదర్శనశాల సందర్శనలు, వనసందర్శనలు, వనమహోత్సవాలు, వన్యప్రాణి పుస్తక పఠనం, వన్యప్రాణుల వీడియోలు చూపించడం, స్వచ్ఛభారత్, పర్యావరణ వేత్తలతో ముఖాముఖి లాంటి వేదికల ద్వారా ప్రజలకే కాకుండా విద్యార్థిలోకానికి వన్యప్రాణుల పరిరక్షణ అవసరాన్ని వివరిస్తారు. ఈ వారోత్సవాలలో వన్యప్రాణి పరిరక్షణకు తీసుకోవలసిన చర్యలు, చట్టాల అమలులో పటిష్టత, అవసరమైన నూతన చట్టాల రూపకల్పన, జీవ సంరక్షణ అవసరం. అభయారణ్యాల ఏర్పాటు, జాతీయ ఉద్యానవనాల స్థాపన, అడవుల నరికివేతను వ్యతిరేకించడం వంటి అంశాలలో లోతైన చర్చలు జరుగుతుంది. భారత అడవుల్లో 91,797 రకాలైన జంతుజాతులు, 46,340 రకాల వృక్షజాతులు ఉన్నాయి. వీటికి తోడుగా 2,634 రకాల చేపల జలజాతుల సంపద మనదేశంలో ఉన్నది. ప్రపంచంలోని జీవజాతుల్లో 80శాతం వరకు జీవ వైవిధ్యం కలిగిన జంతు సంపద మన దేశంలోనే ఉంది. వీటిలో క్షీరదాలు, పక్షులు, సరిసృపాలు, ఉభయచరాలు లాంటి జీవుల అపార సంపద మన అడవులకు, మానవాళికి ఎనలేని సేవలందిస్తున్నాయి. ఉత్తరాన హిమాలయాల నుండి దక్షిణాన కేరళ అడవుల వరకు అపార జీవ వైవిధ్యంతో అటవీ గొర్రెలు, మేకలు, పులులు, చిరుతలు, అడవి





దున్నలు, గేదెలు, అటవీ పిల్లులు, జింకలు, లంగూర్స్, కోతులు, గాడిదలు, ముళ్లపందులు, దుప్పులు ఇలా రకరకాల జంతువులు వైవిధ్యభరిత 2000 రకాల పక్షులు, అపార క్రిమికీటకాలు లాంటి అసంఖ్యాక జంతుజాలం మన అడవుల సౌందర్యాన్ని ఇనుమడింపచేస్తున్నాయి. జాతీయ జంతువుగా పులి, జాతీయ పక్షిగా నెమలి గుర్తించబడినవి. మనదేశంలో అనేక అభయారణ్యాలు, జాతీయ ఉద్యానవనాలు, జంతు నిల్వల అడవులు ఉన్నాయి. టైగర్ ప్రాజెక్టు పథకంలో భాగంగా 21 టైగర్ రిజర్వులు నిర్వహించబడుతున్నాయి. అతిపెద్ద జీవ వైవిధ్యం కలిగిన 12 దేశాలలో భారత్ ఒకటిగా పేరు తెచ్చుకుంది. మనదేశంలోని ఈస్టర్న్ హిమాలయాలు వెస్టర్న్ ఘాట్స్ అంతర్భాగంలో ప్రపంచపు 20శాతం జంతుజాలం ఉంది. ఇండియాలో 3.64 శాతం భారత భూభాగంలో 1.2లక్షల చదరపు కిలోమీటర్ల పరిధితో 553 అభయారణ్యాలు ఉన్నాయి. స్వార్థపూరిత మానవుడు వన్యప్రాణుల అక్రమ వ్యాపారం పేరుతో పలురకాలైన క్షీరదాలు, సరీసృపాలు, పక్షులు, చేపలను వేటాడుతూ జీవ వైవిధ్యానికి ఎనలేని నష్టాన్ని కలిగిస్తున్నాడు. జీవ సమతుల్యతకు, పర్యావరణ పరిరక్షణకు, ఆహార చక్ర గమనానికి, జీవ వైవిధ్య పరిపుష్టికి, వృక్షరాజ్య విస్తరణకు, పర్యావరణ శుద్ధికి, వన్యజంతువు సంతాన స్థిరాభివృద్ధికి, పలు రకాలైన కాలుష్యాల కట్టడికి, వృక్షజంతుజాలల వైవిధ్యానికి కాపాడటానికి, పర్యాటకరంగ అభివృద్ధికి, క్రీడలు (ఫిషింగ్, వేట) పరిశోధనలు మొదలగు అంశాలకు వన్యప్రాణుల సంరక్షణ అత్యంత అవసరమని గమనించాలి. వన్యప్రాణుల పరిరక్షణతో పలు అటవీ ఉత్పత్తులైన ఔషధాలు, తేనె, పట్టు, వెంట్రుకలు, ఈకలు, తోలు, చర్మాలు, దంతాలు వంటివి లభిస్తాయి. అడవుల నుంచి వంటచెరుకు, కలప, పండ్లు, కాయలు, పువ్వులు జిగురు లాంటి ఉత్పత్తులు కూడా ప్రత్యేకంగా లభిస్తాయి. మన సంస్కృతిలో భాగంగా ఏనుగు శిరస్సు గల గణపతి వెంట ఎలుక, దుర్గమాత వెంట పులి, సరస్వతి దేవి వెంట నెమలి, శ్రీరాముని వెంట వానరులు, ధైర్యసాహసాలకు ప్రతీకగా సింహం, శివుని మెడలో పాము వంటి జంతువుల సాహచర్యంతో వన్యప్రాణి ప్రాముఖ్యతను ఆధ్యాత్మికపాఠంగా బోధిస్తున్నాయి. వన్యప్రాణులతో మానవాళికి ప్రాణభయం, వాహనాల ధ్వంసం, సాధుజంతులపై దాడి, పంటచేను విధ్వంసం, క్రిమికీటకాలతో పంట తెగుళ్ల వంటి నష్టాలు కూడా వన్యప్రాణి పరిరక్షణకు సవాళ్లుగాఉన్నాయి. అడవుల నరికివేత, పోడు వ్యవసాయం, ప్రకృతి వైపరీత్యాలు, పారిశ్రామికీకరణ, డ్యాముల నిర్మాణం, రోడ్లువేయడం, రైలు మార్గాలు, జలాశయాల రూపకల్పన, అక్రమ సంపాదన జంతువేట, అటవీ సంపద దుర్వినియోగం, పర్యావరణ కాలుష్యం, భూతాపం, ఓజోన్‌పొర పలుచబడటం లాంటి కారణాలతో అటవీ జంతుజలానికి ప్రమాదం పొంచి ఉన్నది. సాధారణ జాతులు, విపత్తులో ఉన్న జాతులు, హానికర స్థితిలో ఉన్నజాతులు, అరుదైన జాతులు, అంతరించిపోయిన జాతులు వంటి పలు రకాలైన వన్యప్రాణులు ప్రమాద హెచ్చరికలు చేస్తున్నాయి. అంతరించిపోయిన వర్గంలో తెలుపు హెరోన్, స్యాండ్‌పైపర్, సైబేరియన్ క్రేన్, తెలుపు వల్చర్, సాఫిష్, రెడ్ టర్టిల్, రాక్‌ర్యాట్, పాండిచ్చెరిషార్క్, రీనోసీసరోస్, చేపలు తినే మొసళ్ల మొదలగు పలు జీవ జాతులు ఉన్నాయి. అంతరించే ప్రమాదంలో ఉన్న జంతువుల ఆవాసాలను కాపాడడం, అక్రమ వేటను అరికట్టడం, పోడు వ్యవసాయానికి ప్రత్యామ్నాయాలు వెతకడం, జాతీయ ఉద్యానవనాల ఏర్పాటు, అభయారణ్యాల నిర్వహణ, ఫారెస్ట్ రిజర్వుల అజమాయిషీ, అటవీ చట్టాలను కఠినంగాఅమలు చేయడం, అక్రమ అడవుల నరికివేతను అడ్డుకోవడం, అడవుల్లో మానవ రవాణా వ్యవస్థలను చేపట్టక పోవడం, విపత్తులో ఉన్న జీవజాతుల పునరుత్పత్తికి చర్యలు తీసుకోవడం, అడవుల్లో పెద్దఎత్తున మొక్కలు నాటడం లాంటి చర్యలు చేపట్టడం ద్వారా వన్యప్రాణుల సంరక్షణకు బీజాలు పడతాయి. వనానికి అందాన్నిచ్చే దట్టమైన వృక్షాలు, అనేక రకాల జంతుజాతులు సకల మానవాళికి జీవవైవిధ్యం కల్పిస్తూ అపూర్వ సేవలు అందిస్తున్నాయి. జీవవైవిధ్యానికి విఘాతం కలిగితే కరోనా లాంటి విశ్వమహమ్మారులు విజృంభిస్తాయని మనం ఎదుర్కొంటున్న చేదు అనుభవాలు తెలుపుతున్నాయి. భూమిని నివాసయోగ్యం గ్రహంగా కాపాడుకున్నప్పుడే భవిష్యత్ తరాలు పర్యావరణ పరిరక్షణతో ఆరోగ్యకర వాతావరణంలో నివసిం చగలుగుతారు. జీవకోటి సమతుల్యత, జీవ వైవిధ్యసాధనకు వన్యప్రాణులను కాపాడుకోవడం అందరి బాధ్యత అని గుర్తించాలి. ●

# దిసనాయకే శ్రీలంకకు తురుపు ముక్క కానున్నారా?

డా. చిట్యాల రవీందర్

శ్రీలంకలో ఈ మధ్యకాలంలో చారిత్రాత్మక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. దేశం ఆర్థికసంక్షోభంలో చిక్కుకుపోయిన సమయంలో చారిత్రాత్మక నాయకత్వంలో భారీ మార్పులు చోటు చేసుకుంటున్నాయి. ఆ సంక్షోభంలో గందరగోళం నుంచి దేశాన్ని బయటకు తీసుకురావడానికి అనుర కుమార దిసనాయకే నాయకత్వం కీలకంగామారింది. ఇటీవలే ఆయన శ్రీలంక అధ్యక్షుడిగా ప్రమాణం చేయడం, రాజపక్స కుటుంబపాలన తర్వాత ప్రజల్లో ఒక కొత్త ఆశను నింపింది. కొత్త నాయకుడి వలసతో ఆర్థికస్థిరత్వం, అంతర్జాతీయ సంబంధాల పునరుద్ధరణ పట్ల ప్రజలు ఎదురుచూస్తున్నారు. దిసనాయకే నాయకత్వాన్ని అంచనా వేస్తే ఆయన అభ్యుదయవాద దృక్పథం, కట్టుదిట్టమైన ఆర్థిక విధానాలు, ప్రజాస్వామ్య విలువలను సౌందర్యంగా సమతుల్యం చేసుకోవడంవల్ల శ్రీలంక రాజకీయాల్లో గణనీయ మార్పులు వచ్చాయి. అధ్యక్షుడిగా ప్రమాణం చేసిన తర్వాత, దిసనాయకే ముందు ఉంచిన సవాళ్లను ఎదుర్కోవడంలో దిశా నిర్దేశం చూపిస్తున్నారు. దేశం చరిత్రలోనే అతిపెద్ద ఆర్థిక సంక్షోభం, అంతర్గత రాజకీయ ఒత్తిళ్లను ఎదుర్కొంటున్న సమయంలో, దిసనాయకే అధికారంలోకి రావడం గొప్ప సమయస్ఫూర్తిగా భావించవచ్చు. ప్రజలకు ఉన్న మొదటి ఆశ ఆర్థికంగా దేశాన్ని స్థిరపరిచి, ప్రజల నమ్మకాన్ని పొందడం. అధికారంలోకి వచ్చినవెంటనే ఐఎమ్ఎఫ్ సహకారం తీసుకునేందుకుఆయన ప్రాధాన్యం ఇచ్చారు. అంతర్జాతీయంగా పెట్టుబడులను ఆకర్షించేందుకు చైనాతోపాటు ఇతర అగ్రరాజ్యాలతో సాన్నిహిత్యాన్ని పెంచే దిశగా చర్యలు ప్రారంభించారు. దేశంలో టూరిజం, ఎగుమతుల రంగాలను వృద్ధి చేసేందుకు ప్రత్యేక పథకాలు ప్రకటించారు. మౌలికవసతుల పునర్నిర్మాణం దృష్టిలో ఉంచుకొని, దిసనాయకే రవాణావ్యవస్థ, విద్యుత్ రంగంలో భారీమార్పులకు నాంది పలికారు. పటిష్టమైన రవాణా వ్యవస్థతోపాటు విద్యుత్, నీటి సరఫరాలను సమతుల్యం చేసే విధానాలను ప్రోత్సహించారు. శుద్ధి వ్యవస్థలను సవరించడం, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిని మరింత దృఢంగా చేయడం ద్వారా దేశాన్ని ముందుకు తీసుకువెళ్లేందుకు ప్రయత్నించారు. దిసనాయకే సారథ్యం చేపట్టిన వెంటనే అతని విధానం ప్రధానంగా చైనా, భారత్ వంటి ప్రధాన దేశాలతో సంబంధాలను మెరుగుపరచడంపై దృష్టి పెట్టింది. శ్రీలంక భౌగోళిక స్థితిని దృష్టిలో ఉంచుకొని, వ్యూహాత్మక భాగస్వామ్యాలను సాధించడంలో ఆయన సఫలీకృతులయ్యారు. దానికితోడు విదేశీ పెట్టుబడులు, వాణిజ్య ఒప్పందాలను అభివృద్ధి చేసేందుకు కార్యాచరణ రూపొందించారు. దిసనాయకే తన విదేశీ విధానంలో భారత్‌కు కీలక స్థానం ఇచ్చారు. భారత్‌తో వాణిజ్యసంబంధాలను మరింత బలోపేతం చేయడానికి ఆయన ప్రయత్నిస్తున్నారు. చైనా సరసన భారత్‌తో మంచి సాన్నిహిత్యం కలిగి, బలమైన వ్యూహాన్ని అనుసరించడంలో ఆయన చొరవ చూపించాలనుకుంటున్నారు. భారత్, శ్రీలంక మధ్య ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందాలు, సాంకేతిక సహకారంవంటి అంశాలు ఈవ్యూహంలో ప్రధానమైనవి. చైనాతో సంబంధాలను సమతుల్యం చేస్తూ నాయకే పెట్టుబడులను ఆకర్షించడంలో లక్ష్యంగాపెట్టుకున్నారు. చైనా సహకారంతో మౌలిక వసతుల అభివృద్ధి కోసం వివిధ ప్రాజెక్టులు శ్రీలంకలో చేపట్టబడ్డాయి. అయితే ఈ సహకారం వలన శ్రీలంక విదేశీ రుణభారం పెరగకుండా చూసేందుకు ప్రత్యేక పథకాలు ప్రవేశపెట్టబోతున్నారు. దిసనాయకే ప్రజాస్వామ్య విలువలను సుస్థిరం చేసేందుకు తన ప్రభుత్వంలో పారదర్శకతను, జవాబుదారీతనాన్ని కట్టుదిట్టం చేశారు. ●

# ప్రజావాక్కు



## చర్యలు చేపట్టాలి

ప్రపంచంలోనే హుండీ వలన అత్యంత ఎక్కువ ఆదాయంవచ్చే దేవుడుగా శ్రీ వెంకటేశ్వర స్వామిని చెబుతారు. శ్రీవెంకటేశ్వర స్వామికి భక్తులు ధన కనక వాస్తు వాహనాల ముడుపులతోపాటు తలనీలాలు కూడా సమర్పిస్తారు. గుండు గీయించుకుంటారు. అత్యంత దీక్షతో స్వామి వారిని దర్శించుకుంటారు. ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి స్వామివారిని దర్శించుకుని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలందరికి తెలిసేలా సొంత ధనాన్ని ఎక్కువ మొత్తంలో స్వామివారికి ముడుపుల రూపంలో సమర్పించాలి. ఇకపై స్వామి వారి సన్నిధానంలో ఎలాంటి కల్తీలేని లడ్డు ప్రసాదాన్ని ఎలాంటి అసౌకర్యాలు లేని స్వామివారి దర్శన భాగ్యాన్ని కల్పించడానికి తగు చర్యలు తీసుకోవాలి.

-వీరగంట భాస్కర్‌రావు, బొబ్బిలి

## చిత్ర జగతిలో చీడ పురుగులు

ఎంతో ఘనమైన చరిత్ర ఉన్న తెలుగు చిత్ర పరిశ్రమలో నేడు కొన్ని చీడ పురుగులు వస్తున్నాయి. కొన్ని నెలల కిందట డ్రగ్స్ కేసులో కొందరు సినీ నటీనటులు అరెస్టు అయ్యి పరిశ్రమ పరువు అడ్డంగా తీశారు. ఇటీవల రేప్ కేసులో ఒకడ్యాన్స్ మాస్టర్ అరెస్టుఅయి సంచలనం రేపారు. అలాగే అవకాశాల కోసం మహిళలు దర్శకుల హీరోల అనుకూలతను పొందవలసిందే అని ఇటీవల కొందరు జూనియర్ ఆర్టిస్టులు వాపోవడంచూశాం. ఇవ్వని తెలుగు చిత్ర పరిశ్రమలో చీడ పురుగులుగా తయారై సినిమా పరిశ్రమ ఇమేజ్‌ని దెబ్బతీస్తున్నాయి. కావునా ఇకనైనా ఇలాంటివి పునరావృతం కాకుండా సినీరంగ పెద్దలు చూడాలి. వారిపై గట్టి చర్యలు తీసుకోవాలి.

-శ్రిష్టి శేషగిరి, సికింద్రాబాద్

## ఆధ్యాత్మికతను బోధించాలి

ప్రతి పాఠశాల, కళాశాల స్థాయిలో ప్రతీరోజు కొంత సమయాన్ని ఆధ్యాత్మిక బోధనలకు కేటాయించాలి. తద్వారా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. సమాజంపై జాతి, దయ బాధ్యత పెరుగుతుంది. ఆధ్యాత్మిక బోధనలువలన నేరప్రవృత్తి తగ్గుతుంది. విద్యాలయాల్లో నిర్బంధ ఆధ్యాత్మిక విద్య బోధించేలా చర్యలు తీసుకోవాలి. ఆధ్యాత్మికతకు ప్రాధాన్యత ఇవ్వాలి.

-ఎస్. రామారావు, శ్రీకాకుళంజిల్లా

## సంక్షేమ పథకాల క్యాలెండరు ప్రకటించాలి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం తన ఎన్నికల వాగ్దానాలను వాస్తవంలోకి తీసుకురావడంలో జరుగుతున్న కార్యాచరణ ప్రక్రియలో జాప్యంకారణంగా సంక్షేమ పథకాలు అందుకోవాలను కొనే సామాన్యులు తీవ్ర నిరాశ చెందుతున్నారు. కూటమి ప్రభుత్వం తన ఎన్నికల మేనిఫెస్టోలో రాష్ట్రంలో వివిధ వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా ఆరు సంక్షేమ కార్యక్రమాలను 'సూపర్ సిక్స్' పేరుతో రూపొందించి ప్రజలలో విస్తృతంగా ప్రచారం చేసి అఖండ విజయం సాధించడం ద్వారా పాలనా పగ్గాలు చేపట్టింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 100 రోజులు పూర్తయినప్పటికీ ప్రజలకి ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో స్పష్టమైన విధి విధానాలు లేక పేదలకు సంక్షేమ ఫలాలు చేరడంలో కాలయాపన జరుగుతోంది. ఒక్క సామాజిక భద్రత పింఛన్ల పెంపు హామీ మాత్రమే అమలుకు నోచుకొని విజయవంతంగా కొనసాగుతోంది.

-అప్పన్న గొనప, విశాఖపట్నం

## ఎ.ఐదే భవిష్యత్తు

రానున్న రోజుల్లో ఎ.ఐదే భవిష్యత్తు అని ఇటీవల పలు అంతర్జాతీయ నివేదికలు సూచిస్తున్నాయి. ముఖ్యంగా ఎ.ఐతో అభివృద్ధి చెందిన, చెందుతున్న దేశాల్లో ఉత్పాదకత పెరుగుతుందని ఈ నివేదికలు వెల్లడిస్తున్నాయి. అదే సమయంలో దీనివల్ల ప్రపంచవ్యాప్తంగా భారీ సంఖ్యలో ఉద్యోగాలకు కోత పడనుంది. మన పాలకులు తదనుగుణంగా తగిన కార్యాచరణతో యువ భారత్‌ను ఈ రంగంలో ప్రపంచంలో అగ్రభాగాన నిలబెడతారని ఆశిద్దాం.

-ఎం.ముత్యంరెడ్డి, అందెగ్రామం, సిద్దిపేటజిల్లా

## మహిళలకు రక్షణ కల్పించాలి

పనిచేసే ప్రదేశాలలో మహిళలకు భద్రత కల్పించాలి. స్కూల్స్, కాలేజీలు, ఆఫీసులలో పనిచేసే ప్రతి చోట ఉద్యోగినులకు భద్రత కల్పించాల్సిన అవసరం ఉంది. పనిచేసే ప్రదేశాల్లో మహిళలకు రక్షణ కమిటీలను ఏర్పాటు చేయాలి. మహిళలపై దాడులకు పాల్పడితే విధించే కఠినమైన శిక్షలను విస్తృతంగా ప్రచారం చేయాలి. పోలీసు శాఖ కాలేజీల్లో, స్కూళ్లల్లో, మహిళలు పనిచేసే ప్రదేశాలల్లో మహిళలకు రక్షణకు యాజమాన్యాలు తీసుకోవాల్సిన చర్యల గురించి విస్తృత ప్రచార కార్యక్రమాలు చేపట్టాలి. ఆచరణలో చూపించాలి.

-తోట యోగేందర్, నల్గొండ జిల్లా

# ప్రణాళికను పక్కన పెట్టిన కూటమి ప్రభుత్వం!

బొల్లిముంత సాంబశివరావు

రెండువేల ఇరవైనాలుగులో జరిగిన సాధారణ ఎన్నికల సందర్భంగా టిడిపి, జనసేన పార్టీలు సూపర్ సిక్స్ పేరుతో విడుదల చేసిన ప్రణాళికలో అనేక హామీలు ఇచ్చాయి. వాటన్నిటినీ అధికారంలోకి రాగానే అమలు చేస్తామని చెప్పాయి. ప్రజలు ఆ పార్టీలు చేసిన హామీలు నమ్మారు. మూడు పార్టీల కూటమి విజయం సాధించి చంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రభుత్వం ఏర్పడింది. తాము అధికారంలోకి వస్తే ల్యాండ్ టైటిలింగ్ చట్టాన్ని రద్దు చేస్తానని ఎన్నికల ప్రణాళికలో పేర్కొంది. ప్రపంచ బ్యాంకు ఆదేశాల మేరకు కేంద్ర ప్రభుత్వం రూపొందించిన 'మోడల్' చట్టానికి అనుకూలంగా రాష్ట్ర ప్రభుత్వాలు, ఆయా రాష్ట్రాల్లో భూముల సర్వే చేపట్టి డిజిటలీకరణ చేస్తున్నాయి. దీనిద్వారా బహుళజాతి సంస్థలకు అవసరమైన భూములను వెంటనే కనుక్కొని, వాటిని సేకరించి వాటికి కట్టబెట్టటం, చిన్న, సన్నకారు రైతుల వద్ద మిగిలి ఉన్న కొద్ది భూములను కూడా అనేక అక్రమ మార్గాలలో సంపన్న వర్గాలకు దోచి పెట్టటం భూ సర్వే డిజిటలీకరణ లక్ష్యం. జగన్ ప్రభుత్వం ల్యాండ్ టైటిలింగ్ చట్టాన్ని తెచ్చినప్పుడు దాన్ని టిడిపిపార్టీ బలపర్చింది. ఎన్నికలు ప్రకటించిన తర్వాత చట్టం చేసిన కేంద్ర ప్రభుత్వం ఊసెత్తకుండా జగన్ ప్రభుత్వంపై విమర్శలు చేసింది. రాష్ట్రంలో ఎన్‌డిఎ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత చట్టాన్ని రద్దు చేసినట్లు ప్రచారం చేసుకుంటూనే, జగన్ ప్రభుత్వం చేయగా మిగిలిన గ్రామాల భూముల సర్వే చేస్తామని చెప్పటం ద్వారా మరో రూపంలో మోడీ ప్రభుత్వ చట్టాన్ని అమలు జరపటమే అవుతుంది. మరో ఎన్నికల వాగ్దానం రైతుల వ్యవసాయ మోటార్లకు కరెంట్ మీటర్లు పెట్టటం గురించి, వ్యవసాయ మోటార్లకు కరెంట్ మీటర్లు బిగించమని ప్రధాని రాష్ట్రాలకు తెలియ చేశాడు. మీటర్లు పెట్టటం అంటే ఉచిత కరెంట్‌కు తిలోదకాలు ఇవ్వటానికే. జగన్ ప్రభుత్వం మీటర్లు బిగించటానికి అంగీకరించి అమలు చేయటం ప్రారంభించింది. తాము అధికారంలోకి వస్తే మోటార్లకు మీటర్లు బిగించటాన్ని రద్దు చేస్తామని టిడిపి, జనసేన పార్టీలు చెప్పాయి. అధికారం చేపట్టిన తర్వాత మీటర్లు పెట్టము అనే ప్రస్తావనే తేవటం లేదు. జగన్ ప్రభుత్వం రైతు భరోసా పేరుతో ముందస్తు పంట పెట్టుబడి కింద ఏటా 13,500 వేలు రైతులకు ఇచ్చింది. తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రతిసంవత్సరం 20 వేలు ఇస్తామని టిడిపి, జనసేన మ్యానిఫెస్టో పేర్కొంది. అధికారంలోకి వచ్చి 100 రోజులు పూర్తైనా ఇంతవరకు రైతులకు ముందస్తు పెట్టుబడి అందలేదు. ఇస్తుందా లేదా అన్నది కూడా తెలియటం లేదు. సేద్య అవసరాలకు చిన్న, పేద రైతులు వడ్డీకి అప్పులు చేయాల్సివచ్చింది. పంటల బీమాకు రైతులు చెల్లించాల్సిన ప్రీమియం మొత్తం తామేచెల్లిస్తామని చంద్రబాబు, పవన్ కల్యాణ్ రైతులకు హామీ ఇచ్చారు. ఖరీఫ్ పంటలకు ముందుగానే ప్రీమియం చెల్లించాల్సిఉన్నా, ఇంతవరకు చంద్రబాబు ప్రభుత్వం చెల్లించక పోవటం వలన నేటి వర్షాలకు, వరదలకు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించటానికి బీమా కంపెనీలు నిరాకరించాయి. ఫలితంగా రైతులు బీమా పరిహారం కోల్పోయారు. చేనేత ఉత్పత్తులపై జీఎస్టీని రీయింబర్స్‌మెంట్ చేస్తామని, పవర్ లూమ్‌కు 500యూనిట్లు, హ్యాండ్‌లూమ్‌కి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తామన్న వాగ్దానంఅమలు కాలేదు. మగ్గం గల చేనేత వృత్తి కుటుంబానికి ప్రతి ఏడు ఇచ్చే 24 వేలు ఇప్పటికీ ఇవ్వలేదు. పేదరికంలో ఈ చేనేత కుటుంబాలుఆర్థిక సమస్యలతో సతమతమవుతున్నారు. ప్రభుత్వ సహాయం అందివుంటే కొంత ఊరటలభించేది. 59సంవత్సరాల మధ్య ఉన్న మహిళలకు 15వేలు ఇస్తామన్న పథకానికి ఇంతవరకు లబ్దిదారుల ఎంపికేజరగలేదు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం గురించి మాట్లాడటంలేదు. ప్రతి ఇంటికి ఏడాదికి మూడు సిలిండర్ల పథకం ఎప్పుడు అమలు జరుగుతుందో తెలియదు. బిసి, ఎస్టీ, ఎస్సీ లకు 50ఏళ్లకే 4వేల పెన్షన్ అని చెప్పినా, అందుకు దరఖాస్తుల సేకరణే మొదలుకాలేదు. గీత వృత్తిదారులకుమద్యం షాపుల్లో 10శాతం కేటాయింపులు చేస్తామని చెప్పి, ప్రభుత్వ నిర్వహణ నుంచి మద్యం అమ్మకాలు తొలగించి ప్రైవేట్‌పరం చేయటంవలన గీత కార్మికులకు 10 శాతం కేటాయింపులు ప్రశ్నార్థకమే. పిల్లల చదువు కోసం అమ్మ ఒడిపథకం కింద ఇచ్చేడబ్బులు స్కూల్స్ తెరిచి మూడునెలలు గడిచినా ఇవ్వలేదు. అమ్మఒడి పథకం డబ్బులు రాకపోవటంతో పిల్లల చదువులకు ఆర్థికంగాఇబ్బందులు పడుతున్నారు. స్కూల్స్, కాలేజీల్లో పేద విద్యార్థులకు 25 శాతం కేటాయింపులను ప్రభుత్వం రద్దుచేసి కార్పొరేట్ స్కూల్స్, కాలేజీలకు లబ్ధిచేకూర్చింది. వైద్యవిద్యను ప్రైవేట్ పరంచేసి పేద విద్యార్థులను వైద్యవిద్యకు దూరం చేస్తున్నది. మత్స్యకారులకు వేట విరామసమయంలో జగన్‌ప్రభుత్వం 10వేలు ఇస్తే, మేము అధికారంలోకి వచ్చిన తర్వాత 20వేలు ఇస్తామని టిడిపి, జనసేన పార్టీలు ఎన్నికల ప్రణాళికలో పేర్కొన్నాయి. వేట విరామసమయం అయిపోయి మూడునెలలు గడిచినా, కూటమి ప్రభుత్వం వారికి డబ్బులు విడుదలచేయలేదు. విరామ సహాయం అందక పేద మత్స్యకార కుటుంబాలు ఆర్థికఇబ్బందులపాలయ్యారు. ఇళ్లపట్టాలు పొందిన వారందరికీ కూటమి ప్రభుత్వం పక్కాఇళ్లు కట్టిస్తానని చెప్పి, అమరావతిలో జగన్ ప్రభుత్వం పేదలకు ఇచ్చిన ఇళ్ల పట్టాలన్నీ రద్దుచేయటం పేదలకు ఇళ్లనిర్మాణం ఎడల చంద్రబాబు వైఖరిని తెలియ చేస్తున్నది. ఇంకా చేసిన అనేక వాగ్దానాలుకూడా అమలుకు నోచుకోలేదు. ఎన్నికల సమయంలో అనేక వాగ్దానాలు చేయటం, గెలిచిన తర్వాత వాటిని అమలు జరపకుండా పక్కదారిపట్టించటం చంద్రబాబు అనుసరించేవిధానం. తాజాగా జరిగిన ఎన్నికల్లో అదే విధానం అనుసరించాడు. రాష్ట్రం అప్పుల్లో ఉందని, నిధుల కొరత ఉందని తెలిసికూడా అలవికాని వాగ్దానాలు చేశాడు. వాగ్దానాల అమలుకుకేంద్రం సహాయం చేస్తుందని, సంపద సృష్టిస్తానని ప్రగల్భాలు పలికాడు. ఎన్నికల్లో గెలిచిన తర్వాత పథకాలు అమలు జరపడానికి ఖజానాలో డబ్బులు లేవని చెప్పి, పథకాలకు తిలోదకాలు ఇస్తున్నట్లు పరోక్షంగాచెప్పటం జరిగింది. గ్రామీణ పేదలకు ఉపాధికల్పించే భూ పంపిణీ, పట్టణ పేదలకు ఉపాధి, చదువుకున్న యువతకు ఉద్యోగాలు, చేతివృత్తిదారులకు చేయూత లభిస్తే ఏ పథకాల అవసరం ప్రజలకు ఉండదు. పాలకప్రభుత్వాలు అలాంటి విధానాలు అమలు జరపకుండా సంక్షేమ పథకాల పేరుతో ప్రజలను మోసంచేస్తూ, అధికారాన్ని కాపాడుకుంటున్నాయి. ●

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com



మాజీ ప్రధాని లాల్‌బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా బుధవారం ఢిల్లీలోని విజయ్ ఘాట్ వద్ద నివాళులర్పిస్తున్న రాష్ట్రపతి ముర్ము



మాజీ ప్రధాని లాల్‌బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా బుధవారం ఢిల్లీలోని విజయ్ ఘాట్ వద్ద నివాళులర్పిస్తున్న ప్రధాని మోడీ

# ఇజ్రాయెల్ తర్వాతి టార్గెట్ ఖమేనీ?

## నెతన్యాహు పరోక్ష హెచ్చరిక!





**జెరూసలెం, అక్టోబరు 2:** ఇజ్రాయెల్‌పై ఇరాన్ బాలిస్టిక్ క్షిపణుల వర్షాన్ని కురిపించడంతో పశ్చిమాసియా నిప్పు కణికలా మారింది. ఏ క్షణాన ఏం జరుగుతుందో చెప్పలేని స్థితి నెలకొంది. ఈ దాడికి టెహ్రాన్ ఖచ్చితంగా భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని ఇజ్రాయెల్ ప్రధాని స్వయంగా చేసిన హెచ్చరిక ఇప్పుడు సంచలనంగా మారింది. దీంతో టెల్‌అవీవ్ దేనిని టార్గెట్ చేస్తుందనే అంశం చర్చనీయాంశమైంది. ఇజ్రాయెల్ ముందున్న ఆప్షన్లలో అణుస్థావరాల ధ్వంసం ప్రధానమైంది. టెహ్రాన్‌కు పశ్చిమ దేశాలతో ఘర్షణకు ఇవే కేంద్రబిందువు. ఇప్పుడు ఇజ్రాయెల్‌పై ఇరాన్ నేరుగా క్షిపణులను ప్రయోగించింది. దీంతో ఇప్పుడు దాని అణు కేంద్రాలను లక్ష్యంగా చేసుకోవడానికి టెల్ అవీవ్‌కు అవకాశం లభించినట్లయింది. ఇజ్రాయెల్ మాజీ ప్రధాని నెఫ్తలీ బెన్నెట్ ఇదే విషయాన్ని బలంగా చెబుతూ ఎక్స్‌లో పోస్టు చేయడం గమనార్హం. మిడిల్‌ఈస్ట్ ముఖచిత్రం మార్చేందుకు ఇదే అద్భుతమైన అవకాశం. సాధారణంగా ఇరాన్ వ్యూహాల్లో దిట్ట. కానీ. ఇప్పుడు భారీ తప్పుచేసింది. మనం ఇప్పుడు ఖచ్చితంగా ఆ దేశ అణుస్థావరాల, ప్రధాన విద్యుత్తు కేంద్రాలనుధ్వంసం చేయాలి. ఉగ్ర ఆక్టోపస్ శిరస్సును లక్ష్యంగా చేసుకోవాలి. ఇప్పటికే దాని సామ్రాజ్యం తాత్కాలికంగా నిర్వీర్యం అయింది. ఇప్పుడు శిరస్సు లక్ష్యం కావాలి అని రాసుకొచ్చారు.

మొస్సాద్ కార్యకలాపాలను అనుసరించి కొన్ని ఎక్స్ హ్యాండిల్స్ కూడా ఇరాన్‌లో భారీ విద్యుత్ కేంద్రాల వీడియోలను పోస్టుచేస్తున్నాయి. అమెరికా మాజీ డిఫెన్స్ సెక్రటరీ విలియమ్ కోహెన్ కూడా టెహ్రాన్ అణుస్థావరాలను ధ్వంసం చేయవచ్చని విశ్లేషించారు. డెమోక్రటిక్ పార్టీ ప్రతినిధి జారెడ్ మాస్కోవిట్జ్ కూడా న్యూక్లియర్ కేంద్రాలను ధ్వంసం చేయడమే సరైన పని అని అభిప్రాయపడినట్లు న్యూస్‌వీక్ పేర్కొంది. మరోవైపు ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు ప్రకటనను పరిశీలిస్తే ఐడిఎఫ్ దళాల గురి ఇరాన్ టాప్ లీడర్ ఖమేనీపై ఉన్నట్లు తెలుస్తోంది. నిరంకుశ పాలనను అంతంచేస్తామంటూ మొన్న ఆయన వీడియో సందేశం విడుదల చేశారు. ఆమర్నాడే ఇరాన్ క్షిపణుల దాడిచేసింది. దీనికి స్పందగా నెతన్యాహు ఇరాన్ పాకులు మా ఆత్మరక్షణ శక్తిని, మా శత్రువులపై ప్రతిదాడి చేసే సామర్థ్యాన్ని తక్కువగా అంచనా వేశారు. సిన్వార్, డెయిఫ్ ఇలానే అర్థం చేసుకోలేదు. నస్రల్లా, షుక్ర్ కూడా అలాగే వ్యవహరించారు. ఇప్పుడు ఇరాన్ కూడా ఇలానే చేస్తోంది. వారు అర్థం చేసుకొంటారు. మాపై ఎవరు దాడి చేశారో వారిపై మేం దాడి చేస్తాం అని నర్మగర్భ వ్యాఖ్యలు చేశారు. దీంతో ఇప్పుడు ఇరాన్ నాయకత్వం ఇజ్రాయెల్ రాడార్లోకి వచ్చిందని బలమైన సంకేతాలు వెళ్లాయి.

## హెజ్‌బొల్లా చీఫ్ హత్యకు నిరసనగా

# కాశ్మీర్‌లో ప్రదర్శనలు



**శ్రీనగర్, అక్టోబరు 2:** జమ్ముకాశ్మీర్‌లోని బుడగాం జిల్లాలో హెజ్‌బొల్లా చీఫ్ హసన్‌నస్రల్లా హత్యకు నిరసనగా ప్రదర్శనలు జరిగాయి. మధ్యకాశ్మీర్ జిల్లాలోని బుడగామ్ పట్టణంలో మాగమ్ మార్కెట్‌ప్రాంతంలో ఈనిరసనలు జరిగినట్లు పోలీసులు తెలిపారు. నస్రల్లా మృతికి సంతాపంగా నాలుగోరోజు పాటించిన నిరసనకారులు పెద్ద ఎత్తున నిరసనప్రదర్శనలు చేపట్టారు. ఈ ఆందోళనకారణంగా కొన్ని మార్కెట్‌కేంద్రాలను కూడా మూసివేసారు. గత శనివారం నస్రల్లా హత్యకు గురికాగా ఆయన భౌతికకాయానికి అంత్యక్రియలు ఆమరుసటిరోజే నిర్వహించారు. హెజ్‌బొల్లాకు మద్దతుగా మహిళలు, పురుషులు, చిన్నారులు కూడా మెయిన్‌రోడ్లపై గుమికూడారు. నల్లజెండాలు ప్రదర్శించారు. నస్రల్లా హత్యను తీవ్రంగా వ్యతిరేకిస్తూ నిరసన నినాదాలుచేసారు. ఇజ్రాయెల్, అమెరికాకు వ్యతిరేకంగా నినాదాలుచేసారు. వైమానిక దాడులు నిలిపివేయాలని డిమాండ్‌చేసారు. అయితే నిరసన ప్రదర్శనలు శాంతియుతంగానే ముగిసాయి. ఎలాంటి ఉద్రిక్తతలు చోటుచేసుకోకుండా పోలీసులు బందోబస్తు చర్యలు పటిష్టం చేసారు. బుడగామ్ పట్టణంలోని మాగమ్ మారెనకట్‌లోని షాపులన్నింటినీ మూసివేసారు. ప్రస్తుతం పరిస్థితులు ప్రశాంతంగానే ఉన్నట్లు తేలింది.

## ఇరాన్‌దాడి వేళ బంకర్‌లోకి నెతన్యాహు

**న్యూఢిల్లీ, అక్టోబర్ 2:** ఇరాన్ దాడి వేళ ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహుకు సంబంధించినదిగా చెబుతున్న ఓ వీడియో వైరల్‌గా మారింది. దీనిలో ఆయన వేగంగా ఓ గదిలోకి పరిగెడుతున్న దృశ్యాలున్నాయి. ఇరాన్ హైపర్‌సానిక్ క్షిపణి ఇజ్రాయెల్ గగనతలంలోకి ప్రవేశించడంతో ఆయన రక్షణకోసం బంకర్‌లోకి పరుగెడుతున్నారంటూ సోషల్ మీడియాలో ఇరాన్ మద్దతుదారులు చెబుతున్నారు. వాస్తవానికి ఈ వీడియోపై కొన్ని సంస్థలు ఫ్యాక్ట్ చెకింగ్ చేయగా మూడేళ్ల క్రితం వీడియోగా తేలింది. 2021లో ఇజ్రాయల్ పార్లమెంట్ భవన్‌లోని కారిడార్లలో ఆయన హడావుడిగా పరుగెడుతున్న దృశ్యమది. నాడు సమావేశంలో హాజరయ్యేందుకు ఆయన ఆ విధంగా వెళ్లినట్లు తెలుస్తోంది. ఇరాన్ 180 క్షిపణులను ఇజ్రాయెల్‌పై ప్రయోగించింది. ఈ యేడాది టెల్‌అవీవ్‌పై జరిపిన రెండోదాడి ఇది. చాలావరకు క్షిపణులను కూల్చివేయడంతో ప్రాణనష్టం తప్పింది. భారత్‌లోని ఇజ్రాయెల్ దౌత్య ప్రతినిధి గయ్ నిర్ మాట్లాడుతూ తాము టెహ్రాన్‌కు తగిన జవాబు ఇస్తామని వెల్లడించారు. ఒకవేళ ఇరాన్ పూర్తిస్థాయి యుద్ధం కోరుకుంటే అది దాని భారీ తప్పుగా మిగులుతుందని వ్యాఖ్యానించారు.

## ప్రశాంత్ కిశోర్ రాజకీయ పార్టీ

# 'జన్‌సురాజ్' ఆవిర్భావం



**పాట్నా, అక్టోబరు 2:** మాజీ ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్‌కిశోర్ ఎన్నికలరాజకీయాల్లోకిన ప్రవేశించారు. ఆయన పార్టీ జన్‌సురాజ్‌గ్రూప్‌ను రాజకీయ పార్టీగా ప్రారంభించారు. రానున్న బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో అన్ని స్థానాల్లోను తమ పార్టీ పోటీచేస్తుందని ప్రకటించారు. ఎన్నికల సరళిని మొత్తంమార్చేసే లక్ష్యంతోనే తాను ఎన్నికల రాజకీయాల్లోకి వస్తున్నట్లు ఆయన ప్రకటించారు. కుల ఎన్నికల రాజకీయాలను నిర్మూలించాల్సిన అవసరం ఎంతో ఉందని ఆయన చెప్పారు. గడచిన రెండేళ్లుగా ఆయన రాజకీయ పార్టీ ప్రారంభించే లక్ష్యంగా కసరత్తులుచేస్తూ వస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా గడచిన రెండేళ్లుగా ఆయన పర్యటించారు.

అంతకుముందే ఈ ఏడాదిలోనే ప్రశాంత్‌కిశోర్ తాను రాజకీయ పార్టీని ప్రారంభించేందుకు సిద్ధమేనని వెల్లడించారు. తన జన్‌సురాజ్‌పార్టీని ప్రజలకు ప్రత్యామ్నాయ అస్త్రంగా మార్చాలన్న లక్ష్యంతోనే రాజకీయ పార్టీని ప్రకటించినట్లు చెప్పారు. గడచిన 25 నుంచి 30 ఏళ్లలో బీహార్ ప్రజలు ఆర్జేడి లేదా బిజెపికి ఓట్లువేస్తున్నారని, ఈ ప్రత్యామ్నాయం లేని విధానానికి తమ పార్టీ ముగింపు చెపుతుందని అన్నారు. ప్రత్యామ్నాయంగా వచ్చే తమ పార్టీ ఎలాంంటి వంశపారంపర్య పార్టీలకు చెందినది కాదని, బీహార్‌ప్రజల ఆకాంక్షలమేరకే ఆవిర్భవించిన పార్టీ అని ప్రశాంత్‌కిశోర్ వెల్లడించారు.

## 'జాట్' ఓటుబ్యాంకుపైనే ప్రధాన పార్టీల ఫోకస్!



**చండీఘర్, అక్టోబరు 2 :** హర్యానాలోని 90 అసెంబ్లీ స్థానాల్లో ఎన్నికల పుణ్యమా అని జాట్ ఓటర్లను ఆకట్టుకునేందుకు ప్రధాన రాజకీయ పార్టీలన్నీ తాపత్రయపడుతున్నాయి. చిన్న రాష్ట్రంలో జాట్ సామాజికవర్గం అన్ని పార్టీలను ప్రభావితం చేస్తుందని నిస్సందేహంగా చెప్పవచ్చు. 1966లో పంజాబ్‌నుంచి వేరుపడి ప్రత్యేక రాష్ట్రంగా ఆవిర్భవించినప్పటినుంచి కూడా జాట్ ఓటర్లు హర్యానాలో కీలకపాత్ర పోషిస్తున్నారు. అయితే ఒబిసిలకంటే కొంతమేర తక్కువే ఉన్న ఈ సామాజికవర్గం జనతా హయాంలో మాజీ డిప్యూటిప్రధాని దేవీలాల్ హయాంనుంచి ప్రాధాన్యం పెంచుకోగలిగింది. చౌతాలాలకు ఇప్పటికీ హర్యానాలో పట్టున్న రాజకీయ కుటుంబంగా పేరుంది. ఎన్నికల ఫలితాలు వెల్లడిలో జాట్ వర్గం ఓట్లు కీలకంగా మారతాయి. ఒబిసిలు, ఎస్సీ ఓట్లకంటే ఇపుడు ప్రత్యక్ష ఎన్నికల్లో వీరి ప్రాబల్యం ఎక్కువ కనిపిస్తోంది. ఇపుడు బిజెపి ప్రతిపక్షంలోని కాంగ్రెస్ ఇతర పార్టీలకు అన్నింటికీ జాట్ ఓట్లే కీలకం అయ్యాయి. ఈ ఎన్నికల్లో జాటవర్గం, జాట్ వ్యతిరేకవర్గంగా విడిపోయి పనిచేసున్నాయి. కులం మతం ప్రాంతాలకు అతీతంగా అగ్నిపథ్ స్కీమ్, పాత పింఛన్‌వ్యవస్థ పునరుద్ధరణ, నిరుద్యోగం ప్రభుత్వ ఉద్యోగాలు, వృద్ధాప్య పింఛన్లు, నెలవారీ మహిళలకు ఆర్థికసాయం, శాంతిభద్రతల పర్యవేక్షణ వంటివి ఇపుడు ఈ వర్గాల్లో కీలకంగా పనిచేస్తున్నాయి. రైతులు జాతీయ స్థాయిలోనిర్వహించిన నిరవధిక ఆందోళనలో హర్యానా రైతులు కూడా కీలకపాత్రపోషించారు. అందువల్లనే ఇపుడు పదేళ్ల పాలనలో బిజెపికి ప్రభుత్వ వ్యతిరేకత సవాల్‌గా మారుతోంది.

రైతు చట్టాలను ఉపసంహరించుకున్నప్పటికీ ఆనిరసన సెగలు మాత్రం బిజెపిని వెంటాడుతూనే ఉన్నాయి. మాజీ హోంమంత్రి అంబాలా కంటోన్మెంట్ అభ్యర్థి అనిల్‌విజ్, నారాయణ్‌ఘర్ అభ్యర్థి పవన్ సైనీ, మల్లానా అభ్యర్థి సంతోష్ శార్వాన్, నర్వాణా అభ్యర్థి క్రిషన్‌బేడీ, తోహానా అభ్యర్థి దేవేందర్ బబ్లి, ఉక్లానా అభ్యర్థి అనూక్‌ధనక్‌లకు రైతులనుంచి ఎన్నికల ప్రచారంలో తీవ్ర నిరసన కూడా ఎదురయింది. అలాగే రెజ్లర్ల నిరసన కూడా బిజెపికి సమస్యలు తెచ్చిపెడుతోంది. వినేష్ ఫొగట్; సాక్షి మాలిక్, భజరంగ్ పూనియాలు రెజ్లింగ్ సమాఖ్య చీఫ్ బ్రిజ్‌భూషణ్ శరణ్‌సింగ్‌పై నిరవధిక నిరసన తెలిపిన సంగతి తెలిసిందే. మరోపక్క ఈ చిన్న రాష్ట్రంనుంచి ఆర్మీలోకి అనేక మంది వెళుతున్నారు. కేంద్రం ప్రవేశపెట్టిన అగ్నివీర్ పథకం వీరికి గండంగా మారింది. ఇది కేవలం తాత్కాలిక పథకంగానే వారు భావిస్తున్నారు. పారామిలిటరీ, ప్రభుత్వ ఉద్యోగాల్లో ప్రాధాన్యతలుంటాయని ప్రభుత్వం వారికి నచ్చచెపుతూ వస్తోంది. ఇక బ్రాహ్మణ, ఎస్సీ ఓబిసి కూటమి, నాన్‌జాట్ ఓటుబ్యాంకు ఇపుడు ఎన్నికల్లో నిర్ణయాత్మక ఓటర్లుగా నిలిచారు. బిజెపి ఇపుడు జిటిరోడ్ బెల్ట్, దక్షణ హర్యానాపై ఫోకస్ పెంచింది. లోక్‌సభ ఎన్నికల్లో ఈప్రాంతంలో అంతగా రాణించలేదు. జెజెపి, ఎఎస్పీ, ఐఎన్ఎల్డీ, బిఎస్‌పిలకు ఈప్రాంతం కీలకంగా ఉంది. గురుగ్రామ్, ఫరీదాబాద్; భివాని మహేంద్రఘర్ నియోజక వర్గాల్లో మొత్తం 27 స్థానాలున్నాయి. లోక్‌సభ ఎన్నికల్లో ఈమూడు సెగ్మెంట్లలోను బిజెపి గెలిచింది. ఇపుడుఒబిసి ఓట్లను సమీకరించుకోవడంలో బిజెపి తలమునకలవుతోంది. ఇందుకోసమే ఒబిసి నేత నాయబ్‌సింగ్‌సైనీని ముఖ్యమంత్రిని చేసింది. ఒబిసి కులాలపరంగా మద్దతు సాధించవచ్చన్న భావనతో ఉంది. మరోపక్క బిజెపి, కాంగ్రెస్‌లకు తిరుగుబాటు అభ్యర్థుల బెడద కూడా ఎక్కువగా ఉంది. సుమారు 20 అసెంబ్లీ నియోజకవర్గాల్లో రెబెల్స్ బెడద కనిపిస్తోంది.

## రైల్వే ట్రాక్ పేల్చివేత..

### ఝార్ఖండ్‌లో దుండగుల దుశ్చర్య!

**పాట్నా, అక్టోబర్ 2:** రైలు ప్రమాదాలే లక్ష్యంగా ట్రాకులపై రాళ్లు, పేలుడు పదార్థాలు పెట్టిన ఘటనలు ఇటీవల కలకలం రేపిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ఝార్ఖండ్‌లో కొందరు దుండగులు దుశ్చర్యకు పాల్పడ్డారు. బొగ్గు రవాణాకు వినియోగించే ట్రాక్‌లో కొంత భాగాన్ని పేల్చివేశారు. దీని వెనుక క్రిమినల్ ముఠాల హస్తం ఉందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అయితే, ఇది భారతీయ రైల్వే నెట్‌వర్క్‌లో భాగం కాదని అధికారులు వెల్లడించారు. ఝార్ఖండ్‌లోని సాహిబ్‌గంజ్ జిల్లాలో బొగ్గు రవాణాకు వినియోగించే రైల్వే ట్రాక్‌లో కొంత భాగాన్ని పేల్చేసినట్లు పోలీసులు వెల్లడించారు. ఈ ఘటనలో 470 సెంటిమీటర్ల మేర ట్రాకు పేలిపోయినట్లు తెలిపారు. గోడ్డాలోని లాల్‌మాటియా నుంచి పశ్చిమ బెంగాల్ ఫరక్కాలోని తన పవర్ స్టేషన్‌కు బొగ్గును రవాణా చేసేందుకు ఈ ట్రాక్‌ను నిర్వహిస్తున్నట్లు ఎన్టీపిసి వెల్లడించింది

## ఇరాన్‌కు అనవసర ప్రయాణాలు వద్దు: కేంద్రం

**న్యూఢిల్లీ, అక్టోబరు 2:** ఇరాన్, ఇజ్రాయెల్‌ల మధ్య యుద్ధంతో పశ్చిమాసియా అట్టుడుకుతోంది. ఇజ్రాయెల్‌పై ఇరాన్ భీకర దాడులు చేసింది. ఈ నేపథ్యంలో బుధవారం కేంద్ర ప్రభుత్వం ఓ కీలక ప్రకటన చేసింది. ఇరాన్‌కు అనవసర ప్రయాణాలు మానుకోవాలని సూచించింది. యుద్ధ ప్రాంతాల్లోని భద్రతా పరిస్థితులను మేము నిశితంగా పరిశీలిస్తున్నాం. భారత పౌరులు ఇరాన్‌కు అనవసరమైన ప్రయాణాలకు దూరంగా ఉండాలి. ప్రస్తుతం ఇరాన్‌లో నివసిస్తున్న వారు అప్రమత్తంగా ఉండాలి. అవసరమయితే టెహ్రాన్‌లోని భారత రాయబార కార్యాలయంతో సంప్రదింపులు జరపాలి అని కేంద్రం పేర్కొంది.



## ఉక్నా మిలిటెంట్‌ను కాల్చివేసిన ఆగంతకులు

**ఇంపాల్, అక్టోబరు 2:** తనకుతానుగానే ఇంపాల్ పట్టణ మిలిటెంట్ కమాండర్‌గా ప్రకటించుకున్న వ్యక్తిని గుర్తుతెలీని దుండగులు కాల్చి చంపారు. యునైటెడ్ కుకీ నేషనల్ ఆర్మీ (ఉక్నా)కుచెందిన మిలిటెంట్‌గా భావిస్తున్న ఈ కమాండర్‌ను చుర్‌చాంద్‌పూర్‌జిల్లాలోని లీషాంగ్ గ్రామంలో కాల్చివేసినట్లు తేలింది. సీఖోహావ్ హోయ్‌కిప్ గా మృతుడిని గుర్తించారు. చుర్‌చాంద్‌పూర్ జిల్లాలోని కాప్రాంగ్‌గ్రామానికి చెందినవాడుగా గుర్తించారు. పోలీసుల వివరాలప్రకారం జిల్లాలోని తోర్బంగ్ బంగ్లాకు 1.5 కిలోమీటర్ల దూరంలో ఈ ఘాతుకం జరిగింది. హోయ్‌కిప్ మృతదేహాన్ని చుర్‌చాంద్‌పూర్ మెడికల్‌కళాశాల మార్చురీకి తరలించారు. ఈసంఘటనకు సంబంధించి మరింత లోతుగా దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు వెల్లడించారు.

## వాంగ్‌చుక్ అరెస్టుతో హైవేపై ట్రాఫిక్ నిలిపివేత

### లే లో సోనమ్ మద్దతుదారుల నిరవధిక ఆందోళన



**న్యూఢిల్లీ, అక్టోబరు 2:** పర్యావరణ కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్‌ను ఢిల్లీపోలీసులు అదుపులోకి తీసుకోవడంతో సింఘు సరిహద్దువద్ద ఉద్రిక్తతలు చెలరేగాయి. ఆయన మద్దతుదారులు దేశ రాజధానివైపునకు తరలివస్తున్న క్రమంలోనే ఢిల్లీపోలీసులు వాంగ్‌చుక్‌ను అదుపులోకి తీసుకోవడంలో లడక్ వాసులు తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తంచేసారు. దీనితో ఒకటోనంబరు జాతీయ రహదారిపై ఆరుకిలోమీటర్ల పొడవునా అడ్డంకులు ఏర్పాటుచేసి ట్రాఫిక్‌కు తీవ్ర విఘాతం కలిగించారు. సుమారు రెండు డజన్లకుపైగా నిరసనకారులు కర్రలు, తారుడబ్బాలను రోడ్లపై వేసారు. స్థానిక పర్యావరణపరిరక్షణకోసం కృషిచేస్తున్న వాంగ్‌చుక్‌ను అరెస్టుచేయడంపై వారు ఒక్కసారిగా భగ్గుమన్నారు. ఫియాంగ్ పట్టణంనుంచే ఆరుకిలోమీటర్ల పొడవునా రోడ్లపై అడ్డంకులు ఏర్పాటుచేసి ట్రాఫిక్‌ను నిలిపివేసారు. దీనివల్ల పర్యాటకులకు తీవ్ర అంతరాయం కలిగింది. విదేశీ పర్యాటకులు కూడా భయాందోళనలకులోనయ్యారు. సుమారు వందకుపైగా కార్లు, 50కిపైగా ట్రక్కులు ఈ అంతరాయంలో నిలిచిపోయాయి. ఆందోళనకారులు ఎవ్వరినీ వెళ్లనీయడంలేదని దీనివల్ల తాము ఇక్కడే నిలిచిపోయామని మూడొందల మందికిపైగా పర్యాటకులు ఆందోళన వ్యక్తం చేసారు. 30మందివరకూ ఉన్న విదేశీ పర్యాటకులు ఫియాంగ్‌లోని బౌద్ధకేంద్రాన్ని సందర్శించేందుకు వచ్చారు. ట్రాఫిక్ నిలిచిపోవడంతో 15 కిలోమీటర్ల దూరంలో ఉన్న లేహ్‌పట్టణానికి వెళ్లాలని భావించారు. కార్లలోనే తమ బ్యాగేజిని భద్రంచేసుకుని వారు కాలినడకన బయలుదేరారు. ప్రస్తుతం ఇక్కడ పరిస్థితి ఉద్రిక్తంగా ఉందని విదేశీ పర్యాటకుల గైడ్ గీల్‌హ్యాండ్ చెప్పాడు. కేవలం మిలిటరీ వాహనాలను మినహాయించి మరెఇతర వాహనాన్ని కూడా వెళ్లనీయడంలేదని ఆతడుచెప్పాడు. వాంగ్‌చుక్‌తో పాటు వందమందికిపైగా మద్దతుదారులు రాజధానికి ర్యాలీగా బయలు దేరారు. రాజ్యాంగంలోని ఆరో షెడ్యూలులో లడక్‌ను చేర్చాలని దీనివల్ల కొన్ని గిరిజన ప్రాంతాలకు స్వయం ప్రతిపత్తి కలుగుతుందని, తమ వనరులను పరిరక్షించుకోగలగుతుతామని వాదిస్తున్నారు. ఢిల్లీ సరిహద్దుల్లో తనతోపాటు 150 మంది మద్దతుదారులను కూడా అదుపులోకి తీసుకున్నారని, వెయ్యిమందికిపైగా పోలీసులు తమను బలవంతంగా అదుపులోకి తీసుకున్నారని, వారిలో అందరూ వృద్ధులున్నారని, 80ఏళ్లు దాటిన మహిళలుకూడా ఉన్నారని, మరికొందరు మాజీ సైనికులు కూడా ఉన్నారన్నారు. బాపూ ఘాట్‌కు శాంతియుతంగా ర్యాలీకి వెళ్లాలనే వచ్చామని, అతిపెద్ద ప్రజాస్వామ్య వ్యవస్థలో ఇదేనా మన దుస్థితి అంటూ వ్యాఖ్యలు పోస్టు చేసారు. కాంగ్రెస్ ఎంపి రాహుల్ గాంధీ కూడా వాంగ్‌చుక్‌నుఅదుపులోకి తీసుకోవడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. లడక్ భవిష్యత్తుకోసం కృషిచేస్తున్న పౌరులపై ఈ చక్ర వ్యూహం ఎందుకు మీ అహంకారానికి ఇదే నిదర్శనమని అన్నారు.

## రేపటి నుంచి ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలు

**శ్రీహరికోట (తడ), అక్టోబరు 2 ప్రభాతవార్త:** అక్టోబర్ 4 నుంచి ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. సతీష్‌ధవన్ స్పేస్ సెంటర్ షార్, శ్రీహరికోట, భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఆధ్వర్యంలోని ప్రధాన కేంద్రాలలో ఒకటైన 'స్పేస్ పోర్ట్ ఆఫ్ ఇండియా' సాంప్రదాయకంగా ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలను విస్తృత ప్రజానీక కార్యక్రమాలు జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది.

1999లో ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలను ప్రతి ఏటా అక్టోబర్ 4 నుంచి 10వ తేదీ వరకు నిర్వహించాలని నిర్దేశించి 1957లో అక్టోబర్ 4న మానవుడు మొట్టమొదట తయారు చేసిన స్పుత్నిక్ అనే ఉపగ్రహాన్ని ప్రయోగించిన రోజు సందర్భంగా మరియు అక్టోబర్ 10వ తేదీ 1967లో ప్రపంచ దేశాలన్నీ అంతరిక్షాన్ని అన్వేషణకు శాంతియువమైన ప్రయోజనాలకు మాత్రమే ఉపయోగించాలని ఒక ఒప్పందాన్ని నిర్ణయించిన రోజును ఉద్దేశిస్తూ ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది సతీష్‌ధవన్ స్పేస్ సెంటర్ ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, ఒడిశా వంటి మూడు రాష్ట్రాలలో విస్తరించి ఉన్న ఏడు ఎంపిక చేసిన వేదికలలో అంతరిక్ష వారోత్సవాలు నిర్వహించనున్నారు. శ్రీహరికోటలో అక్టోబర్ 4న ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలు ప్రారంభం కానున్నాయి. అన్ని వేదికల వద్ద ప్రజల కోసం అంతరిక్ష ప్రదర్శనలు ఏర్పాటు చేయనున్నారు.

వేడుకల్లో భాగంగా అన్ని వేదికల వద్ద విద్యార్థులకు రాత క్విజ్, డ్రాయింగ్, ఎలక్యుషన్ పోటీలు నిర్వహిస్తు న్నారు. ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల ప్రమే యంతో ఎగ్జిబిషన్లు, వివిధ పోటీలు, వాక్ ఫర్ స్పేస్ వీక్ వంటి కార్యక్రమాలు అక్టోబర్ 4 నుంచి 10వ తేదీ వరకు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో అక్టోబర్ 4న శ్రీహరికోటలోని ఎంఆర్ కురుప్పు ఆడి టోరియంలో అంతరిక్ష వారోత్సవాలు ప్రారంభ మవుతాయి. నెల్లూరులోని నారాయణ ఇంజనీ రింగ్ కాలేజిలో 7, 9 తేదీలలో, తిరుపతిలోని శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం, వెంకటేశ్వర ఇంజనీరింగ్ కాలేజిలలో 5, 7 తేదీలలో, భీమవరంలోని విష్ణు స్కూల్లో 6, 7 తేదీలలో, నరసారావుపేటలోని నరసారావుపేట ఇంజనీరింగ్ కాలేజిలో 7, 9 తేదీలలో, కడపలోని కెఎస్ఆర్ఎం ఇంజనీరింగ్ కాలేజిలో 7, 9 తేదీలలో, దండిగల్‌లోని గాంధీగ్రం రూరల్ ఇన్‌స్టిట్యూట్‌లో 8, 9 తేదీలలో, ధర్మపురిలోని పచముత్తు వుమన్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజిలో 7, 9 తేదీలలో, బర్‌గార్‌లోని వికాష్ హయ్యర్ ఎడ్యుకేషన్ ఇన్‌స్టిట్యూషన్‌లో 4, 6 తేదీలలో ఉత్సవాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ఆయా వేదికలపై జరిగే ప్రదానోత్సవ కార్యక్రమంలో బహుమతులు అందజేస్తారు.

## వరదనీటిలో దించేసిన ఎయిర్‌ఫోర్స్ హెలికాప్టర్

### పైలట్ ముందస్తు అంచనాలపై అధికారుల ప్రశంసలు



**పాట్నా, అక్టోబరు 2:** బీహార్‌లోని వరదపీడిత ప్రాంతాలకు వరదసాయం పాకెట్లు సరఫరా చేస్తున్న వాయుసేన హెలికాప్టర్ అత్యవసరంగా ల్యాండ్ కావాల్సి వచ్చింది. అతిపెద్దప్రమాదం నుంచి చాకచక్యంగా పైలట్లు తప్పించారని ఈ సందర్భంగా వైమానికరంగ నిపుణులు పేర్కొంటున్నారు. పైలట్ ముందస్తుగానే ప్రమాదాన్ని ఊహించి నీళ్లలోకి హెలికాప్టర్‌ను దించేయడంతో అతిపెద్దప్రమాదం తప్పిందని అధికారులు ప్రశంసించారు. కాగా హెలికాప్టర్‌లో ఉన్న నలుగురు వాయుసేన సిబ్బంది సురక్షితంగా బయటకు వచ్చేసారు.

దర్భంగా ఎయిర్‌ఫోర్స్ బేస్ నుంచి బయలుదేరిన ఈ హెలికాప్టర్ ముజఫరాపూర్ సమీపంలోని నయాగాంవ్ వద్దనీళ్లలో విధిగా దిగిపోవాల్సివచ్చింది. వరదనీటిలో హెలికాప్టర్ వెనుక సగభాగం నీటిలోనే నిండిపోయింది. ఉపద్రవ కట్టడి సంస్థ ప్రిన్సిపల్ కార్యదర్శి ప్రత్యాయఅమృత్ మాట్లా డుతూ పైలట్ వివేకం వల్లనే అతిపెద్ద ప్రమాదం నుంచి బయటపడినట్లు చెప్పారు. ఇంజన్‌లో సాంకేతికలోపం తలెత్తినట్లు గుర్తించిన పైలట్ ముందస్తుగానే రక్షణ చర్యలుప్రారంభించి కనిపిస్తున్న వరదనీటిలోకి దించేసాడు. మొత్తం నలుగురినీ సమీప ఆసుపత్రికి తరలించారు.

## ప్రతి తండా, బస్తీ, గూడాలలో సభ్యత్వ నమోదు చేయాలి

### బిజెపి ఎస్సీ మోర్చా జాతీయ అధ్యక్షుడు డా.కళ్యాణ నాయక్

**హైదరాబాద్, అక్టోబరు 2 ప్రభాతవార్త:** తెలంగాణలో ప్రతి తండాలో, బస్తీ, గూడాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమాలు చేపట్టాలని బిజెపి ఎస్సీ మోర్చా జాతీయ అధ్యక్షులు కళ్యాణ నాయక్ కార్యకర్తలకు సూచించారు. బుధవారం పార్టీ కార్యాలయంలో బిజెపి గిరిజన మోర్చా ఆధ్వర్యంలో అక్టోబరు 15వ తేదీ వరకు సభ్యత్వ నమోదు కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా కళ్యాణ నాయక్ మాట్లాడుతూ తండాలు, గూడాలు, బస్తీలు గిరిజన ప్రాంతాలలోతెలంగాణ వ్యాప్తంగా 500 సభ్యత్వ నమోదు క్యాంపులను ప్రారంభిస్తా మన్నారు. ఈ సందర్భంగా అన్ని ప్రాంతాలలో తిరిగి సభ్యత్వ నమోదు చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పధాధికారులు, జిల్లా అధ్యక్షులు, కన్వినర్లు పాల్గొన్నారు.

## డిజిపి కార్యాలయంలో జాతిపిత జయంతి

### మహాత్ముడి చిత్ర పటానికి నివాళులర్పించిన మహేష్ భగవత్



బుధవారం డిజిపి కార్యాలయంలో జరిగిన జాతిపిత మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి నివాళులు అర్పిస్తున్న శాంతి భద్రతల అదనపు డిజి మహేష్ భగవత్

**హైదరాబాద్, అక్టోబరు 2, ప్రభాతవార్త:** జాతిపిత మహాత్మాగాంధీ 155వ జయంతి వేడుకలు డిజిపి కార్యాలయంలో బుధవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భం గా శాంతి భద్రతల అదనపు డిజి మహేష్ భగవత్ జాతిపిత చిత్రపటానికి పూల మాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ప్రపంచ చరిత్రలో గొప్పనాయకుల్లో మహాత్మా గాంధీ ఒకరని ఆయన కొనియాడారు. అహింసను ఆయుధంగా వాడి దేశానికి స్వాతంత్రం సాధించడంలో తనదైన పోరాటం కనబరిచారని మహేష్ భగవత్ తెలిపారు. బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా అప్పట్లో జాతిపిత అడుగు జాడల్లో అందరు నడిచారని ఆయన అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాల నాయకులకు జా తిపిత ప్రేరణగా నిలిచారని ఆయన వెల్లడిం చారు. ఈ కార్యక్రమంలో ఏఐజి రమణ సహా ఇతర అధికారులు పాల్గొన్నారు.

## జాతిపితకు బిజెఎల్పీనేత మహేశ్వర్‌రెడ్డి నివాళి

**హైదరాబాద్, అక్టోబరు 2 ప్రభాతవార్త:** జాతిపిత మహాత్మగాంధీ జయంతి సందర్భంగా బిజెఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి ఆయనకు నివాళులు అర్పించారు. బుధవారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. అహింస మార్గాన్ని చూపించి, ఆచరించి, ప్రపంచానికే శాంతి దూతగా నిలిచిన మహాత్మగాంధీ సిద్ధాంతాలు, ఆదర్శాలు దేశ ప్రజలకు ఎల్లప్పుడు స్ఫూర్తిని స్తాయన్నారు. సత్యం, సామరస్యం, సమానత్వం అనే సిద్ధాంతోనే బపూజీ జీవితం గడిచిందని మహాత్ముడి సేవలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు.

## అణగారిన వర్గాల అభివృద్ధికి కృషి చేద్దాం

### మహాత్మాగాంధీ జయంతి వేడుకల్లో మహేష్‌కుమార్‌గౌడ్

**హైదరాబాద్, అక్టోబరు 2, ప్రభాత వార్త:** ఆరోగ్య తెలంగాణ నిర్మాణంకు బాపూజీ ఆశయాలతో అడుగేద్దామని సత్యనిష్ఠతో అహింసతో అణగారి నవర్గాల అభివృద్ధికి కృషి చేద్దామని టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్‌గౌడ్ అన్నారు. బుధవారం గాంధీ భవన్‌లో మహాత్మాగాంధీ భారత రెండవ ప్రధాని లాల్ బహద్దూర్ శాస్త్రీ జయంతిని ఘనంగా జరిపారు. మహేష్ కుమార్‌తోపాటు మంత్రి పొన్నం ప్రభాకర్, కొండసురేఖ ఎంపి అనిల్‌క మార్ యాదవ్, విప్ లక్ష్మణ్ కుమారు కార్పొరేషన్ చైర్మన్ మల్రెడ్డి రాంరెడ్డి మెట్టు సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు. సేవాదళ్ అధ్యక్షుడు జితేందర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని లాంఛనంగా మహేష్‌కుమార్ గౌడ్ ప్రారంభించారు. అనంతరం గాంధీభవన్ రెనోవా ఆసుపత్రి ఆధ్వర్యంలో జరిగిన మెగా హెల్త్‌క్యాంపును ప్రారంభించారు. ఈశిబిరంలో రెనోవా డైరెక్టర్ నగేష్ మాజీ ఎంపి హనుమం తరావు, తదితులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో ఒకే రాష్ట్రం ఒకేకార్డు ద్వారా అందులో ప్రజలహెల్త్ ప్రొఫైల్ కూడా నిర్వహిస్తామని తెలిపారు.



బుధవారం గాంధీ భవన్‌లో రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న మహేష్

## వరద నష్టంలో తెలంగాణకు మొక్కుబడి సాయం

**హైదరాబాద్, అక్టోబరు 2, ప్రభాతవార్త:** ఇటీవల తెలంగాణలో కురిసిన అతి భారీ వర్షాలు, వరదల నేపథ్యంలో భారీగా ప్రాణ, ఆస్థి నష్టం సంభవించింది. అయితే ఈ నష్టం నుండి రాష్ట్రాన్ని ఆదుకోవడంలో కేంద్రం మొండి చెయ్యి చూపించిందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నష్టం కొండంత, సాయం గోరంత అన్న చందంగా తెలంగాణ పట్ల కేంద్రం వివక్ష చూపింది. ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా కురిసిన భారీ వర్షాలు, వరదల కారణంగా 10,320.72 కోట్ల రూపాయల మేర భారీగా నష్టం సంభవించింది. రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ ఈ స్థాయిలో భీకర వరదలు రాలేదని, ఈ నేపథ్యంలో జరిగిన నష్టం నుండి ఆదుకుంటుందని కేంద్రంపై రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో ఆశలు పెట్టుకుంది. కానీ వాటన్నింటినీ నీరు గారుస్తూ కేంద్రం రాష్ట్రానికి మొండి చెయ్యి చూపించింది. అయితే కేంద్రం మాత్రం జాతీయ విపత్తుల సహాయ నిధి నుండి కేవలం 416.8 కోట్ల రూపాయల మొక్కుబడి ఆర్థిక సాయాన్ని తెలంగాణకు విడుదల చేసింది. కేంద్రం తాజాగా విడుతల చేసిన ఈ ఆర్థిక సాయం ఏ మూలకూ సరిపోదని ప్రభుత్వ అధికారవర్గాలు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి. కాగా మంగళవారం విడుదల చేసిన జాతీయ విపత్తుల సహాయ నిధి నుండి బిజెపి, ఎన్డీయే పాలిత రాష్ట్రాలు ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, అస్సాం, బీహార్, గుజరాత్‌లకు అధిక నిధులు అందించింది. విపక్షాల పాలనలో ఉన్న తెలంగాణ, కేరళ, హిమాచల్‌ప్రదేశ్ తదితర రాష్ట్రాలకు నిధుల విడుదల చేయడంలో వివక్ష చూపిందనే విమర్శలు చోటు చేసుకుంటున్నాయి.

## స్నేహితుని మోసగించిన ముగ్గురికి రిమాండ్

**హైదరాబాద్ (బోడుప్పల్), అక్టోబర్ 2 ప్రభాతవార్త :** రెవెన్యూ శాఖలో ఉద్యోగం ఇపిస్తామని స్నేహితుని కుటుంబాన్ని మోసం చేసిన ఐదుగురు నిందితులలో ముగ్గురిని మేడిపల్లి పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. పోలీసుల కథనం ప్రకారం మావురపు గోపాల్ అతని భార్య శ్రావణి మేడిపల్లి ఓం విహార్ కాలనీలో ఉంటున్నారు. గోపాల్ స్నేహితులు వనస్థలిపురం నివాసి బూసి ప్రవీణ్ సాయి. శాలిబండ నివాసి కిరణ్‌కుమార్‌రెడ్డి, ఇసిఐఎల్‌కు చెందిన వంచ ప్రవీణ్ రెడ్డి, వేణు, సంజీవలు తమకు పెద్ద రాజకీయ నాయకులతో పరిచయాలు ఉన్నాయని గోపాల్ భార్య శ్రావణికి రెవెన్యూ శాఖలో జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పారు. ఫేక్ అపాయింట్‌మెంట్ లెటర్ చూపించి 8 లక్షల రూపాయలు తీసుకున్నారు. మోసపోయామని తెలుసుకున్న గోపాల్ దంపతులు మేడిపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. దర్యాప్తు చేపట్టిన పోలీసులు బుధవారం రోజు పీర్జాదిగూడ కమాన్ వద్ద బూసి ప్రవీణ్ సాయి, కిరణ్ కుమార్‌రెడ్డి, వంచ ప్రవీణ్ రెడ్డిలను అరెస్టు చేసి వారి వద్ద నుండి ఒక కారు, మూడు సెల్ ఫోన్లు, ఒక గ్రీన్ పెన్, కలర్ ప్రింటెడ్ ఫేక్ అపాయింట్‌మెంట్ ఆర్డర్‌ను సీజ్ చేశారు. అనంతరం వారిని రిమాండ్‌కు తరలించారు. బూసి ప్రవీణ్ సాయి అబ్దుల్లాపూర్ మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో భూమి విషయంలో మోసం చేసినందుకు గాను గతంలో పోలీసులు జైలుకు పంపారు.



మేడిపల్లి పోలీసులు అరెస్టు చేసిన నిందితులు

## ఆ అంగన్వాడీలకు నాసి రకం ఆహారం

**హైదరాబాద్, అక్టోబరు2, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని అంగన్వాడీ కేంద్రాలకు నాసికరం ఆహారం సరఫరా అవుతున్నట్లు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. బాలింతలు, గర్భిణులతో పాటు, చిన్నారుల కోసం ప్రభుత్వం సరఫరా చేసే పౌష్టికాహారం తింటే తినండి లేదంటే పొండి అన్నట్లు సాగుతోంది. చేసేది ఏమీ లేక అంగన్వాడీ టీచర్లు ఇబ్బందులు పడుతున్నారు. అంగన్వాడీ కేంద్రాలకు ప్రభుత్వం సరఫరాచేసే సరుకుల పంపిణీలో గుత్తేదారుల ఇష్టారాజ్యమైంది. ప్రధానంగా పలు కేంద్రాలకు కుళ్లిన కోడిగుడ్ల సరఫరా అవుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. పోషక విలువలు అందించడం కోసం అంగన్వాడీల ద్వారా గర్భిణులు, బాలింతలతో పాటు, చిన్నారులకు అందించే గుడ్ల సరఫరాలో కొందరు కాంట్రాక్టర్లు కక్కుర్తి పడుతున్నారు. కుళ్లిన, గడువు ముగిసి పాడైపోయిన గుడ్లను సరఫరా చేస్తున్నారు. ఫలితంగా లబ్దిదారుల్లో పోషక విలువలు లోపిస్తున్నట్లు చెబుతున్నారు. ఇదే సమయంలో ప్రభుత్వం విడుదల చేసే నిధులు దుర్వినియోగం అవుతున్నాయి. కాగా పలు చోట్ల గుత్తేదారులు సరఫరా చేసే సరుకుల నాణ్యతను జిల్లా స్థాయిల్లో పరిశీలించే వ్యవస్థే లేదు. సరుకుల నాణ్యతను పరిశీలించకుండా వడ్డించడంతో దాని ప్రభావం మాతా శిశువులపై తీవ్రగా చూపుతోందనే ఆందోళన వ్యక్తమవుతోంది.

# హైడ్రాకు, రాహుల్‌కు ఏం సంబంధం?

### కెటిఆర్‌కు కామన్‌సెన్స్ ఉందా?: టిపిసిసి చీఫ్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్

### 317 జివో తెచ్చినోళ్లే ప్రభుత్వంపై విమర్శలా: మంత్రి పొన్నం విసుర్లు

**హైదరాబాద్, అక్టోబరు2,ప్రభాతవార్త:** హైడ్రాకు, రాహుల్ గాంధీకి ఏం సంబంధం ఇంతకు కెటిఆర్‌కు కామన్‌సెన్స్ ఉందా అని టిపిసిసి చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గాంధీభవన్‌లో మహేష్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ ఏఐసిసి కావొచ్చు, టిపిసిసి కావొచ్చు రాష్ట్ర పరిపాలనలో జోక్యం చేసుకోదని పార్టీ వేరు ప్రభుత్వాలు వేరని అయన స్పష్టం చేశారు. హైడ్రా విషయంలో రాహుల్‌గాంధీపై కెటిఆర్ చేసిన వ్యాఖ్యలను ఖండించారు. బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు 800 చెరువులు కబ్జా చేశారని అందువల్లే కూల్చివేతలపై భయపడుతున్నారని మహేశ్‌కుమార్‌గౌడ్ అన్నారు. మూసీ నది డిపిఆర్ ఇంకా తయారు కానప్పుడు అవినీతి ఎలా జరుగుతుందని ఫైర్ అయ్యారు. మూసి ప్రవాహాన్ని అడ్డుగా ఉన్నవాటిని తొలగిస్తున్నట్లు చెప్పారు. ఎఫ్‌టిఎల్ బఫర్ జోన్‌లో ఉన్న వాటిని హైడ్రా కూల్చివేస్తుందని, మూసీ వేరు హైడ్రా వేరని వెల్లడించారు. ప్రభుత్వ చర్యలతో హైదరాబాద్‌లో చెరువులకు పూర్వవైభవం వస్తుందని అన్నారు. మూసి ప్రక్షాళన చేస్తామని గతంలో కెసిఆర్ చెప్పారని గుర్తుచేశారు. కెసిఆర్ ఎక్కడ దాక్కున్నారో కెటిఆర్ చెప్పాలని డిమాండ్ చేశారు. హైడ్రాదూకుడుతో బాధపడుతున్నది బిఆర్ఎస్ వాళ్ళేనని అందువల్ల ఎఫటిఎల్ బఫర్‌జోన్‌లో నిర్మాణాలనే హైడ్రా కూల్చుతుంటే సోషల్ మీడియా తప్పుడు ప్రచారం చేస్తున్నారని మహేష్‌గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.



**317 జివో ను వెంటనే పరిష్కరిస్తాం : మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండ సురేఖ:** 317 జివోను వెంటనే పరిష్కరిస్తామని మహేష్‌కుమార్‌గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ హామి ఇచ్చారు. 317జివో సమస్యను పరిష్కరించాని తమకు న్యాయం చేయాలని గాంధీభవన్ ఎదట రహదారిపై ఉద్యోగ ఉపాధ్యాయులు నిరసన చేయగా వారితో మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండసురేఖ, టిపిసిసి అధ్యక్షుడు వారితో చర్చలు జరిపారు. 317జివోపై దృష్టిసారించామని మంత్రి దామోదర రాజనర్సింహ ఆధ్వర్యంలో ఉపసంఘం సైతం వేశామని తెలిపారు. 2021 డిసెంబరులో ఈ జివో అప్పటి ప్రభుత్వం తీసుకొచ్చిందని సమస్యను తాము పరిష్కరిస్తామని హామి ఇచ్చామని చెప్పారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ 317 జివో తెచ్చిన వాళ్ళే ఇప్పుడు ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని ఆరోపిం చారు. ఎట్టిపరిస్థితిలో 317 జివో బాధితులకు న్యాయం చేస్తామని హామి ఇచ్చారు. కమిటి సభ్యులు శ్రీధర్ బాబు అమెరికాకు వెళ్ళారని అసెంబ్లీ సమావేశాల వల్ల కమిటీ సమావేశాలు జరగలేదని చెప్పారు. సబ్‌కమిటీ అధ్యయనం తరువాత ఉద్యోగుల న్యాయమైన కోర్కెను పరిష్కరిస్తామని తెలిపారు.

## చేనేత వృత్తి భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు నిలయం

### కార్మికులకు ప్రభుత్వం అండగా ఉంటుంది: మంత్రి తుమ్మల నాగేశ్వర రావు



బుధవారం ప్రదర్శనలో ఏర్పాటు చేసిన రాట్నంను తిప్పుతున్న మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తదితరులు

**హైదరాబాద్, అక్టోబరు 2,ప్రభాతవార్త:** భారతీయ సంస్కృతి సాంప్రదాయాలకు నిలయమైన చేనేత వృత్తి అతిపురాతనమైనదని, చేనేత వృత్తిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిదని తెలంగాణ అగ్రికల్చర్, హ్యాండ్లూమ్, టెక్స్‌టైల్స్ మినిస్టర్ తుమ్మల నాగేశ్వర్‌రావు అన్నారు. బుధవారం అమీర్‌పేట్ కమ్మసంఘంలో మినిస్ట్రీ ఆఫ్ టెక్స్‌టైల్స్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో స్పెషల్ ఈవెంట్ ఎక్స్‌పో పేరిట ఏర్పాటు చేసిన చేనేత వస్త్ర ప్రదర్శనను ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ చేనేత వృత్తులు కొన్ని ఒడిదుడుకులు ఎదుర్కొంటున్నాయని,ప్రభుత్వం చేనేత కార్మికులకు అండగా ఉంటుందన్నారు. జాతీయ అంతర్జాతీయ స్థాయిలో చేనేతలకు మార్కెటింగ్ అందించేలా కృషి చేస్తామన్నారు. పద్మశ్రీ అవార్డు గ్రహీత, చేనేత వృత్తి కోసం పాటుపడిన అంజయ్య సలహాలు, సూచనలు తీసుకుని చేనేత వస్త్ర పరిశ్రమ అభివృద్ధి పథకంలోకి తీసుకువస్తామన్నారు. చేనేత కారుల ప్రోత్సాహానికి ముందుకు వచ్చిన మినిస్ట్రీ ఆఫ్ టెక్స్‌టైల్స్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా కృషిని మంత్రి అభినందించారు. దేశంలోని పలురాష్ట్రాలకు చెందిన నిష్ణాతులైన చేనేత కారుల సిల్క్ కాటన్ వస్త్రాలు ఎక్స్‌పోలో ఉన్నాయన్నారు. ఈనెల15వ తేదీవరకు ఈచేనేత పరిశ్రమ వినియోగదారులకు అందుబాటులో ఉంటుందని మినిస్ట్రీ ఆఫ్ టెక్స్‌టైల్స్ వీవర్స్ సర్వీస్ డాక్టర్ అరుణ్‌కుమార్ తెలిపారు. ఈకార్యక్రమంలో కమ్మసంఘం ఫౌండర్ సివీరావు, స్టేట్ హ్యాండ్లూమ్ అడిషనల్ డైరెక్టర్ వెంకటేషమ్, శివ కుమార్, పోచంపల్లి కోఆపరేటివ్ బ్యాంక్ ప్రెసిడెంట్ టి.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## చిల్లరరాజకీయాలు మానుకో కెటిఆర్

### మంత్రి పొన్నం ప్రభాకర్ హెచ్చరిక

**హైదరాబాద్,అక్టోబరు 2,ప్రభాతవార్త:** రాష్ట్ర పాలనలో రాహుల్‌గాంధీ ప్రస్తావన తేవడం కెటిఆర్ అవివేకమని చిల్లర రాజకీయాలు మానుకో అంటూ రాష్ట్ర బిసి,రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. గాంధీభవన్‌లో ఆయన మాట్లాడుతూ రాహుల్‌గాంధీ మాట్లా డిన తీరు అభ్యంతరంగా ఉందని అసలు మూసీ ప్రక్షాళనపై బిఆర్ఎస్ వైఖరీ ఏంటో చెప్పాలని ప్రశ్నించారు. మూసి బాదితులకు ప్రత్యామ్నయం చూపకుండా ఒక్క ఇల్లుకూడా కూల్చబోమని కూలగొట్టమని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పేదల పార్టీ కాంగ్రెస్ రాష్ట్రాన్నిఅన్నిరంగాలలో అభివృద్ధి చేశామని తెలిపారు. వీలైతే ప్రతిపక్షంగా బాధ్యతతో నిర్మాణాత్మక సూచనలు ఇవ్వండి అని కోరారు. రాహుల్‌గాంధీ ప్రస్తావన చేయడం ఆయన అవివేకానికి నిదర్శనం అని అన్నారు.

## మహిళలు తలుచుకుంటే బిఆర్ఎస్ నేతలు రోడ్లపై తిరగరు

### మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతారావు

**హైదరాబాద్, అక్టోబరు 2,ప్రభాతవార్త :** భారత రాష్ట్రసమితి వర్కింగ్ ప్రసిడెంట్ మహిళపట్ల అనుచితంగా వ్యవహరిస్తున్నారని ఆయన తన పద్ధతులను మార్చుకోవాలని లేదంటే చెప్పదెబ్బలు తప్పవని తెలంగాణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతారావు ఒక వీడియో ప్రకటనలో హెచ్చరించారు. మంత్రులు కొండా సురేఖ, సీతక్క,ఇతర నాయకులపై బిఆర్ఎస్ సోషల్ మీడియా ట్రోల్ చేస్తూ వ్యక్తిత్వ హననంకు పాల్పడుతున్నారని ఇది సభ్యసమాజం ఆయన ప్రవర్తన తీరుతో తలవంచుకొంటున్నదని అన్నారు. బస్సుల్లో తిరిగే మహిళలను క్యాబరే డాన్సర్స్‌గా చిత్రీకరిస్తూ బ్రేక్ డ్యాన్స్‌లు అంటు సెటైర్లు వేసి మనోభావాలు దెబ్బతీశారని ఆవేదన చెందారు. మహిళలను కించపరిచిన ఎవ్వరూ కూడా చరిత్రలో బాగుపడలేదని ఆమె అన్నారు. మహిళలను అవమాన పరుస్తూ జీవితాలతో చెలగాటం ఆడుకున్న కెటిఆర్‌ను సభ్యసమాజం నుంచి వెలివేయాలని ఆమె అన్నారు. ఇప్పటికైనా కెటిఆర్ తన విధానాలు మార్చుకోవాలని మంత్రి కొండ సురేఖకు అదే విధంగా సీతక్కకు భేషర్తుగా క్షమాపణచెప్పాలని ఆయన కోరారు. బిఆర్ఎస్ పార్టీ ఏనాడు కూడా మహిళలను గౌరవంగా చూడలేదని గతంలో ఆయన మంత్రి మండలిలో మహిళలకు చోటు కూడా ఇవ్వలేదని ఆమె తెలిపారు. మహిళలు తలుచుకుంటే బిఆర్ఎస్ నాయకులు రోడ్లపై తిరుగరని ఇకనైనా ఒళ్ళు దగ్గరపెట్టుకొని వ్యవహరించాలని ఆమె హెచ్చరించారు.

## లీగల్ నోటీసులు ఎన్ని పంపినా అక్రమాలు బయటపెడుతూనే ఉంటా

### ఎక్స్‌వేదికపై ఎంపి అనీల్‌కుమార్ యాదవ్

**హైదరాబాద్,అక్టోబరు 2,ప్రభాతవార్త:** హరీష్‌రావు ఎన్ని లీగల్ నోటిసులు పంపినా పదేళ్ళలో నువ్వు చేసిన అక్రమాలను బయటపపెడుతూనే ఉంటాయని 'ఎక్స్"వేదికపై ఎంపి అనీల్ యాదవ్ ట్వీట్ చేశారు. సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం రామంచ గ్రామంలో రంగనాయక సాగర్ ప్రాజెక్టు పక్కనే ఉన్న హరీష్‌రావు విలాసవంతమైన ఫాంహౌజ్ అక్రమాల చిట్టా చెప్పాలంటే అనేకం ఉన్నాయని తెలిపారు. రంగనాయకసాగర్ ప్రాజెక్టు కోసం సర్వేనెంబర్ 402లో 2.36ఎకరాలభూమి సేకరణ చేయలేదు కానీ పక్కనే ఉన్న రైతువి 2.08 ఎకరాలు సేకరించారని అన్నారు. హరీష్‌రావు ఇరిగేషన్ మంత్రి అయినందుకు సేకరించలేదా అని ప్రశ్నించారు. అదే విధంగా 13 ఎకరాల మీ గెస్టహౌజ్‌భూమి సేకరించలేదు మా అళ్ళులు పోటి పడి ఫాంహౌజ్‌లు కట్టుకున్నారని అన్నారు.

# డాటా సరిగా లేక రుణమాఫీ ఆలస్యం

### హామీ ప్రకారం సిఎం రుణమాఫీ చేశారు, కేంద్రం ఇచ్చిన హామీలు నెరవేర్చలేదు: మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి

**హైదరాబాద్, అక్టోబరు 2,ప్రభాతవార్త:** కాంగ్రెస్ రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ ప్రకారం ఆర్థిక పరమైన ఇబ్బందులు ఉన్నా సిఎం రేవంత్‌రెడ్డి రుణమాఫీ చేశారని రూ.31 వేల కోట్ల రూపాయల రుణమాఫికి తీర్మానం చేసి 18వేల కోట్లు బ్యాంకుల ఖాతాలో వేశారని మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి అన్నారు. గాంధీభవన్‌లో మాట్లాడుతూ ఎనిమిది నెలల లోపే రుణమాఫీ చేశాం మిగితావి డాటా సరిగా లేకపోవడంతో బ్యాంకు ఖాతాలో వేయడంలో ఆలస్యం అవుతుందని అన్నారు. బిజెపి నేతలు రాజకీయంగా ఉనికిని పెంచుకోవడానికి తెలంగాణలో బలంపెంచుకోవాలని రుణమాఫీ జరగలేదని దీక్ష చేశారు అయితే అంతకంటే ముందు గత పదేళ్ళ క్రితం నల్లధనం బయటి దేశాలనుంచి తీసుకొచ్చి ప్రతి ఒక్కరి అకౌంట్లలో లక్షల రూపాయల డబ్బుల వేస్తా అని మోడీ ఇచ్చిన హామి ఇంతవరకు ఎందుకు అమలు చేయలేదని ఆయన ప్రశ్నించారు. ఏడాడికి రెండు కోట్ల చొప్పున 22కోట్ల మంది యువతకు ఉపాధి ఎందుకు చూపలేదని ఆయన నిలదీశారు. రైతుల ఆదాయం రెట్టింపు చేస్తా అని చెప్పిన రైతుల నడ్డివిరిగిపోయే నల్లచట్టాలు చేసింది మీ మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం కాదా అని జగ్గారెడ్డి ప్రశ్నించారు. దీక్షచేస్తున్న రైతులను తొక్కి చంపిన చరిత్ర మీ పార్టీ నేతలదే కదా అని ఆయన అన్నారు. గ్యాస్ ధర పెంచారు డీజిల్ ధర పెంచారు బిజెపి వాళ్ళ కండ్లు నెత్తికెక్కాయి అని అన్నారు. కాంగ్రెస్ నేతలు ప్రాక్టికల్‌గా ఉంటారు బిజెపి నేతలు నటనలోపుట్టి నటనలో పెరిగారని ఆయన అన్నారు. బిజెపి నేతలు డ్రామా నేతలు అని అన్నారు. రాహుల్‌గాంధీపై నిందవేయడం సరికాదు గాంధీ కుటుంబం గురించి అందరికి తెలుసు అని జగ్గారెడ్డి అన్నారు. మూసి డబ్బుల తోనే రాహుల్‌గాంధీ బతుకాలిఅని అనుకుంటాడా అని ఆయన ఆశ్చర్యం వ్యక్తంచేశారు. మా ప్రభుత్వాని చెడ్డపేరు తేవాలని చూస్తున్నారని దుయ్యబట్టారు. హైడ్రా మీద ఆచితూచి సిఎం ఆలోచన చేస్తున్నారు జాగ్రత్త చేసేందుకే నేను ప్రకటన చేశానని అన్నారు. కొందరు అధికారులకు బిఆర్ఎస్‌తో సోపతి పోలేదు అని ఆయన అన్నారు.




## ఎక్సైజ్ శాఖ అంటేనే వెన్నులో వణుకు పుట్టించాలి

### గత నెలలో సిబ్బంది పనితీరు అభినందనీయం

### ఎక్సైజ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ కమలాసన్‌రెడ్డి

**హైదరాబాద్, అక్టోబరు2, ప్రభాతవార్త :** చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారికి ఎక్సైజ్ శాఖ అంటేనే వెన్నులో వణుకు పుట్టించాలని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ విబి కమలాసన్‌రెడ్డి అన్నారు. సెప్టెంబర్ నెలలో ఎక్సైజ్ శాఖ పనితీరుపై నిర్వహించిన సమీక్షలో ఉత్తమ పనితీరు కనబరచినందుకు గాను సిబ్బందిని అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదక ద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణాను అరికట్టడానికి నిరంతరం శ్రమిసున్న ఎక్సైజ్ శాఖ ఒకే నెలలో భారీ మొత్తంలో గాంజా, డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకోవడం, నాన్‌డ్యూటీ పెయిడ్ లిక్కర్ రవాణాకు కళ్లెం వేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. సెప్టెంబర్ నెలలో హైదరాబాద్ నగరంలోని ధూల్‌పేటతో పాటు పలు ప్రాంతాలు, ఖమ్మంతో పాటు వివిధ జిల్లాలలో భారీగా గాంజా పట్టుబడటం మిగతా నెలలతో పోలిస్తే గత నెలలో ఎక్కువగా నమోదు కావడం పట్ల సిబ్బందికి విధుల పట్ల ఉన్న నిబద్ధతకు నిదర్శనమన్నారు. ప్రధానంగా పెద్ద అంబర్‌పేటలో 170 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకోవడం, బంజారాహిల్స్, మాదాపూర్ ప్రాంతాల్లో ఉన్న పబ్బుల్లో తనిఖీలు నిర్వహించి డ్రగ్స్ వినియోగించిన వారిని గుర్తించడానికి డిటెక్షన్ కిట్స్‌తో పరీక్షలు నిర్వహించగా, నలుగురికి పాజిటివ్‌గా నిర్ధారణ అయింది. ఢిల్లీ, హర్యానా, గోవా ప్రాంతాలకు చెందిన మద్యం అంటూ ఖరీదైన మద్యం బాటిళ్లలో కల్తీ మద్యం నింపి అమ్మకాలు జరపడం, పసుపు పాకెట్లలో గంజాయి అమ్మకాలు చేపట్టడం వంటి కేసులను నమోదు చేయడం పట్ల సిబ్బందిని అభినందించారు. వీటన్నింటితో పాటు గోవాకు టూరిస్టులుగా వెళ్లి తిరుగు ప్రయాణంలో మూడు విమానాల్లో రూ.12 లక్షల విలువ చేసే 415 ఖరీదైన మద్యం బాటిళ్లను తీసుకు రాగా, రాజీవ్ గాంధీ విమానాశ్రయంలో జరిపిన తనిఖీల్లో వాటిని పట్టుకోవడం జరిగిందని వివరించారు. హైదరాబాద్ నగరానికి గంజాయికి కేంద్రంగా ఉన్న ధూల్‌పేటలో గంజాయి దందాకు కళ్లెం వేయగలిగామనీ ఇందుకోసం ఎన్‌ఫోర్స్‌మెంట్ సిబ్బంది అంకితభావంతో అలుపెరుగని పోరాటం చేశారని చెప్పారు.

## తెలంగాణ పర్యాటక రంగానికి నూతన జవసత్వాలు

### పర్యాటక బ్రాండింగ్, ప్రమోషన్‌పై ఫోకస్

### టూరిజం ప్రమోషన్‌లో అన్ని వర్గాలకు భాగస్వామ్యం

**హైదరాబాద్, ఆక్టోబరు 2, ప్రభాతవార్త :** తెలంగాణ పర్యాటక రంగానికి నూతన జవసత్వాలు సంతరించేలా పర్యాటక శాఖ వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుడుతోంది. ప్రపంచ పర్యాటక ముఖ చిత్రంలో తెలంగాణ కీలక స్థానంలో ఉండాలనే సీఎం రేవంత్ రెడ్డి ఆకాంక్షలకు అనుగుణంగా పర్యాటక రంగ అభివృద్ధి బ్రాండింగ్ వంటి అంశాల దృష్టి సారించింది. ఇందులో భాగంగా రాష్ట్ర పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసి తగిన ప్రాచుర్యం కల్పించి ప్రోత్సహించేందుకు పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారు. ఇందులో భాగంగా జిల్లాల్లోని పర్యాటక ప్రదేశాల్లో విస్తృతంగా పర్యటిస్తూ టూరిజం ప్రమోషన్‌లో సహచర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఇతర ప్రజాప్రతినిధులను భాగస్వాములను చేస్తున్నారు. మరోవైపు, ఐటీ ఉద్యోగులు, యువత వివిధ సంఘాల నేతలు స్థానికుల సహకారంతో తెలంగాణ పర్యాటక ప్రాంతాల గురించి విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. టూరిజం ప్రమోషన్‌లో భాగంగా ఐటీ ఉద్యోగులకు హరిత హోటల్స్‌లో 15 శాతం డిస్కౌంట్ కల్పిస్తున్నారు. దీంతో ఐటీ ఉద్యోగులు వారాంతాల్లో పర్యాటక ప్రాంతాలను సందర్శించడంతో పాటు తద్వారా పర్యాటక శాఖకు భారీగా ఆదాయం సమకూరుతుందని భావిస్తున్నారు. ఈ ప్రయోగం విజయవంతమైతే దీన్ని మరిన్ని ప్రైవేట్ కంపెనీ ఉద్యోగులకు విస్తరించనున్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ఎంతో ప్రత్యేకమైనవనీ, చరిత్ర, వారసత్వ సంపద, ప్రకృతి సిద్ధంగా ఏర్పడిన జలపాతాలు, జలవనరులు, సెలయేర్లు, దేవాలయాలు, ఎకో టూరిజం, ట్రైబల్ టూరిజం, ట్రైబల్ సంస్కృతి, మెడికల్ టూరిజం వంటి ఎన్నో ప్రత్యేకతలు ఉన్నాయని టూరిజం శాఖ అధికారులు ప్రచారం నిర్వహిస్తున్నారు. ఎన్నో వైవిధ్యమైన ప్రదేశాలు ఉన్న తెలంగాణలో పర్యాకట రంగం కనీస అభివృద్ధికి కూడా నోచుకోలేదని దేశవ్యాప్తంగా వివిధ విమానాశ్రయాలు, రైల్వే స్టేషన్లు, ఇతర ప్రాంతాల్లో తెలంగాణ పర్యాటక ప్రాంతాలను ప్రదర్శించి విస్తృత ప్రచారం నిర్వహించనున్నారు. త్వరలోనే కొత్త పర్యాటక శాఖ వెబ్‌సైట్‌ను లాంచ్ చేసేందుకు పర్యాటక శాఖ అధికారులు యోచిస్తున్నారు.

## ఉత్తమ్‌కు ఫోన్ చేసి సంతాపం తెలిపిన రాహుల్

**హైదరాబాద్,అక్టోబరు 2,ప్రభాతవార్త:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ బుధవారం మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డికి ఫోన్ చేసి తన ప్రగాఢ సంతాపం తెలిపారు. మూడు రోజుల క్రితం ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తండ్రి పురుషోత్తమ్‌రెడ్డి స్వర్గస్తులవడంతో ఆయన మరణంకు దారితీసిన ఆరోగ్యపరిస్థితులను ఆయన అడిగి తెలుసుకున్నారు. మీ కుటుంబంలో చోటు చేసుకున్న పూడ్చలేని ఈ లోటును ఎదుర్కొనేందుకు భగవంతుడు మీకు మనోధైర్యం కల్పించాలని అన్నారు. పార్లమెంట్ ప్రతిపక్ష నాయకుడి లెటర్ హెడ్‌పై రాహుల్ సంతాప సందేశంతో కూడిన లేఖను మంత్రికి పంపారు. ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్‌కూడా ఉత్తమ్ నివాసంకు వెళ్ళి పురుషోత్తమ్‌రెడ్డి చిత్రపటంకు నివాళ్ళు అర్పించారు.

## సన్న ధాన్యం అవుట్ టర్న్ రేషియోను తేల్చండి

### రా రైస్ మిల్లర్ల అసోసియేషన్ ప్రభుత్వానికి విజ్ఞప్తి

**హైదరాబాద్,అక్టోబరు 2, ప్రభాతవార్త:** ప్రస్తుత వానాకాలం మార్కెటింగ్ సీజనుకు సంబంధించి సన్న రకసం ధాన్యం విషయంలో అవుట్ టర్న్ రేషియోను తేల్చాలని రా రైస్ మిల్లర్ల అసోసియేషన్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. అవుట్ టర్న్ తేల్చకుండా ముందుకెళ్తే సిఎమ్మార్ బియ్యంకు సమస్యలు తలెత్తుతాయని ఆందోళన వ్యక్తం చేసింది. ఈ మేరకు హైదరాబాద్‌లో గణపతిరెడ్డి అధ్యక్షతన జరిగిన రా రైస్ మిల్లర్ల రాష్ట్ర స్థాయి సమావేశంలో పలు కీలక తీర్మానాలు చేసింది. వానాకలం ధాన్యంలో అవుట్ టర్న్ రేషియోను తేల్చిన తదుపరి ధాన్యం దించాలని సూచించింది. ఇందుకోసం టెస్ట్ మిల్లింగ్ చేయించాలని తెలిపింది. టెస్టు మిల్లింగ్‌లో ఎంత శాతం బియ్యం వస్తే అంత ఇస్తామని స్పష్టం చేసింది. ఇప్పటికే వానాకాలం ధాన్యం దించుకోబోమని రైస్ మిల్లర్లు కలెక్టర్లుకు వినపత్రాలు సమర్పించినట్లు పేర్కొంది. ఇదే బాటలో రా రైస్ మిల్లర్లు కూడా నడవాలని సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు.

# నేత్రపర్వంగా బతుకమ్మ నవరాత్రి ఉత్సవం

## ప్రభుత్వ సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు

**హైదరాబాద్ (రవీంద్రభారతి), అక్టోబరు 2 ప్రభాతవార్త :** తెలంగాణ ప్రజలందరూ, ఆడబిడ్డలు అందరూ ఎంతో భక్తిశ్రద్ధలతో సంబరంగా జరుపుకునే బతుకమ్మ పండుగ నవరాత్రోత్సవ వేడుకలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వపరంగా ప్రభుత్వ భాషా సాంస్కృతికశాఖ ఆధ్వర్యంలో మహిళలు, చిన్నారుల ఆట పాటలు, వివిధ సాంస్కృతిక, సాహిత్య ప్రదర్శనలతో నేత్రపర్వంగా, అంగరంగ వైభవంగా జరిగాయి. సకలజనులు, సబ్బండ వర్గాలు కలిసి ఏకత్వ స్ఫూర్తిని చాటుతూ జరుపుకునే ఈ బతుకమ్మ పండుగను ప్రకృతి, చెరువులు, మహిళా సంరక్షణకు తగిన స్ఫూర్తిని తీసుకునే ఉత్సవంగా భావిస్తూ, సమాజంలోని అన్నివర్గాల ప్రజలు బతుకమ్మ పండుగను 9రోజులపాటు సంబరంగా నిర్వహించుకోవడానికి తెలంగాణ ప్రజాప్రభుత్వం సన్నాహాలు చేసింది. ఈ సందర్భంగా రూపొందించిన కార్యక్రమాల్లో : ఈరోజు బుధవారం (ఎంగిలిపూల బతుకమ్మ) రవీంద్రభారతి ప్రాంగణంలో రాత్రి 6గంటల నుండి బతుకమ్మ నవరాత్రుల ప్రారంభోత్సవంలో మహిళలంతా ఒక్కచోటచేరి బతుకమ్మ ఆటపాటలతో పాల్గొన్నారు. తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతికశాఖ, అక్షరయాన్ మహిళా రచయిత్రుల వేదిక రూపొందించిన ఒక్కొక్క పువ్వేసి చందమామ పుస్తకాన్ని రాష్ట్ర సాంస్కృతిక, పర్యాటకశాఖల ముఖ్యకార్యదర్శి వాణీప్రసాద్, రాష్ట్ర సంగీత నాటక అకాడమీ అధ్యక్షురాలు అలేఖ్యపుంజాల, రాష్ట్ర భాషా సాంస్కృతికశాఖ సంచాలకుడు డా. మామిడిహరికృష్ణ తదితరులతో కలిసి ఆవిష్కరించారు. 3 గురువారం (అటుకుల బతుకమ్మ) రవీంద్రభారతి ప్రధాన మందిరంలో రాత్రి 6గంటల నుండి బతుకమ్మ పాటలుపాడుతూ సకలవర్గాల స్త్రీలందరూ ఉత్సవం జరుపుకుంటారు. 4 శుక్రవారం (ముద్దపప్పు బతుకమ్మ) రవీంద్రభారతి ప్రధాన మందిరంలో ఉదయం 10నుండి మధ్యాహ్నం 2వరకు బతుకమ్మ నేపథ్యంగా తెలంగాణ సాహిత్య అకాడమీ, భాషా సాంస్కృతికశాఖ సంయుక్త నిర్వహణలో కవిసమ్మేళనం; రాత్రి 6గంటల నుండి వసుమతి పరకాల బృందంచే రవీంద్రభారతి ప్రధాన మందిరంలో కాళి-భద్రకాళి పేరిణి నృత్యరూపకం. 5 శనివారం (నానబియ్యం బతుకమ్మ) రవీంద్రభారతి ప్రాంగణంలో రాత్రి 6గంటల నుండి యువతులు, మహిళలందరిచే బతుకమ్మ ఆట పాటలు. 6 ఆదివారం (అట్ల బతుకమ్మ) రవీంద్రభారతి ప్రధాన మందిరంలో రాత్రి 6గంటల నుండి ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం స్వరనీరాజనం, రవీంద్రభారతి ప్రాంగణంలో రాత్రి 7గంటల నుండి నగరంలో అన్ని నృత్యసంస్థలు, నృత్యకళాకారులచే అభినేత్రి ఆర్ట్స్ అకాడమీ ప్రమోద్‌కుమార్‌రెడ్డి నేతృత్వంలో బతుకమ్మ నీరాజనం. 7 సోమవారం (అలిగిన బతుకమ్మ/ అలక బతుకమ్మ/ ఆర్రెం) రవీంద్రభారతి ప్రధాన మందిరంలో ఉదయం 10నుండి బతుకమ్మ, పర్యావరణ ప్రభావం, మహిళల భద్రత, చెరువుల పరిరక్షణ తదితర అంశాలపై విమలక్క సారథ్యంలో చర్చా కార్యక్రమం-ప్రసంగాలు, రాత్రి 6గంటల నుండి తెలంగాణ సంగీత నాటక అకాడమీ, భాషా సాంస్కృతికశాఖ సంయుక్త సారథ్యంలో నాట్య, సంగీత, నాటక ప్రదర్శనలు. 8 మంగళవారం (వేపకాయల బతుకమ్మ) రవీంద్రభారతి ప్రాంగణంలో రాత్రి 6గంటల నుండి మహిళలు, యువతుల బతుకమ్మ ఆట పాటలు, రవీంద్రభారతి ప్రధాన మందిరంలో రాత్రి 6గంటల నుండి ప్రభుత్వ నిర్వహణలో నాట్య, సంగీత, నాటక ప్రదర్శనలు. 9 బుధవారం (వెన్నెల ముద్దల బతుకమ్మ) రవీంద్రభారతి ప్రాంగణంలో రాత్రి 6గంటల నుండి యువతులు, మహిళల బతుకమ్మ ఆటలు, పాటలు; రవీంద్రభారతి ప్రధాన మందిరంలో రాత్రి 6గంటల నుండి ప్రభుత్వ నిర్వహణలో నాట్య, సంగీత, నాటక ప్రదర్శనలు.



బతుకమ్మ వేడుకల పూజా కార్యక్రమంలో సాంస్కృతికశాఖ ముఖ్యకార్యదర్శి వాణిప్రసాద్, మామిడి హరికృష్ణ, అలేఖ్యపుంజాల తదితరులు

10 గురువారం (సద్దుల బతుకమ్మ) చివరి 9వరోజు : ఉదయం 10నుండి అమరవీరుల స్మారకం నుండి వెయ్యిమంది బతుకమ్మలు, వెయ్యిమంది జానపద గిరిజన కళాకారులతో ఊరేగింపు; మధ్యాహ్నం 2గంటల నుండి వెయ్యి బతుకమ్మలను, 6అడుగుల ఎత్తైన పెద్ద బతుకమ్మను, ఇతర బతుకమ్మల పేర్చడం; సాయంత్రం 5.30లకు రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, పర్యాటక, సాంస్కృతికశాఖ ముఖ్యకార్యదర్శి, విమలక్క, ఇతర పెద్దల సారథ్యంలో బతుకమ్మకి పెద్దయెత్తున పూజ నిర్వహణ; రాత్రి 6.30లకు అమరవీరుల స్మారక నుండి బతుకమ్మ ఊరేగింపు; 7గంటలకు ట్యాంక్‌బండ్‌పైన వేదికకు ముఖ్యమంత్రి ఇతర మంత్రులు, పెద్దల ఆగమనం; 8గంటల వరకు ఊరేగింపుగా వచ్చిన కళాకారుల కళాప్రదర్శనలు, బతుకమ్మలతో వచ్చిన మహిళల ఆటపాటల విన్యాసాలు; రాత్రి 8గంటల నుండి లేజర్‌షో, ఆకాశంలో మిరిమిట్లు గొలిపే తారాజువ్వలతో బతుకమ్మ ఉత్సవ సంబరాలు వైభవోపేతం నిర్వహిస్తున్న రాష్ట్ర భాషా సాంస్కృతికశాఖ తెలిపింది.



## సంప్రదాయాలను భవిష్యత్ తరాలకు అందించే చోట అభివృద్ధి

### దుండిగల్‌లో దత్త మండపాన్ని ప్రారంభించిన సిఎం రేవంత్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, అక్టోబర్2:** సంప్రదాయాలను భవిష్యత్ తరాలకు అందించే చోట అభివృద్ధి జరుగుతుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం దుండిగల్‌లోని శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ ఆశ్రమంలో దత్త మండపాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దసరా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా తెలంగాణ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఆశీర్వదించిన శ్రీ గణపతి సచ్చిదానంద స్వామివారికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని పాడి పంటలతో వర్ధిల్లాలని స్వామీజీ ఆశీర్వదించడం సంతోషమన్నారు. మైసూర్‌లో జరగాల్సిన దసరా నవరాత్రి ఉత్సవాలు... స్వామీజీ ఇక్కడ నిర్వహించడం సంతోషమని, ఇది గొప్ప నిర్ణయమని, ఈ నిర్ణయం ప్రజలందరికీ ప్రయోజనకారిగా ఉండాలని భావిస్తున్నానని తెలిపారు. ఇటువంటి పరిణామం చోటు చేసుకోవడం తెలంగాణకు శుభ సూచకమని సిఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. అలాగే తాను గతంలో ఇదే ప్రాంతానికి ఎంపీగా ఉన్నానని, ఇక్కడి నుంచే తెలంగాణ రాష్ట్రానికి సిఎం అయ్యే అవకాశం కలిగిందన్నారు. శ్రీగణపతి సచ్చిదానంద స్వామీజీ ఆశ్రమం పెద్ద ఎత్తున అభివృది చెంది ప్రపంచ పర్యాటక క్షేత్రంగా మారి రాష్ట్ర ప్రజలకు ఉపయోగపడాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. కాగా, అంతకు ముందు ఆశ్రమానికి వచ్చిన సిఎంకు అర్చకులు వేద మంత్రాలతో ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో సిఎంతో పాటు మంత్రి శ్రీధర్‌బాబు, గణపతి సచ్చిదానంద స్వామీజీ, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రైతులను ఆదుకోండి..వారికి భరోసా కల్పించాలి

### సిఎం రేవంత్‌రెడ్డికి బహిరంగ లేఖ రాసిన బిజెఎల్పీ నేత మహేశ్వర్‌రెడ్డి

**హైదరాబాద్, అక్టోబరు 2 ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఉన్న రైతులను ఆదుకోవాలని, వారికి భరోసా కల్పించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని బిజెఎల్పీ నేత మహేశ్వర్‌రెడ్డి కోరారు. ఈ మేరకు సిఎంకు ఒక బహిరంగ లేఖ రాశారు. బుధవారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. బిజెపి రైతులకు అండగా ఉంటుందని ఒక బరోసా కల్పించాం అన్నారు. కాంగ్రెస్ అరాచక ప్రభుత్వంను నడిపిస్తుందన్నారు. దుర్మార్గపు పాలన చేస్తున్న కాంగ్రెస్ మెడలు వంచేలా కార్యక్రమాలు చేపడతామన్నారు. రేవంత్‌రెడ్డి తాను ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడంతో రైతన్నలు పండుతున్న గోస చూడాలన్నారు. వడ్లకు బోనస్ ఇవ్వడం లేదన్నారు. ఇతర పంటలకు ఇస్తానన్న బోనస్ మరిచిపోయారు అన్నారు. మా దీక్షతో తుప్పు తెలుసుకున్న రైతులకు మంచి చేస్తారు అనుకున్న అన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావుది తుమ్మితే ఊడిపోయే ముక్కులాంటిం దన్నారు. ఆయన పదవి ఎప్పుడు ఉడుతుందో తెలియదన్నారు. ఢిల్లీ కాంగ్రెస్‌లో ఆయనకు పెద్దగా పట్టులేదన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎరువులకు రూ.20వేలపైగా సబ్సిడీ ఇస్తుందన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చే పార్టీ బిజెపిది అన్నారు. మహారాష్ట్రలో యుపిలలో ఎలాంటి నిబంధనలు లేకుండా రుణమాఫీ చేశామన్నారు. తప్పుడు హామీలను ఇచ్చిన గద్దెనెక్కడం లేదన్నారు. బూటకపు హామీలను ఇచ్చి గద్దెనెక్కిన తరువాత తప్పించుకునే నైజం మాది కాదన్నారు. 13వేల కోట్ల రుణమాఫీ ఎప్పటి వరకు అకౌంట్‌లలో వేస్తారని ప్రశ్నించారు. వెంటనే రైతుల ఖాతాలో రుణమాఫీ జిమ్ చేయాలన్నారు. 17933 కోట్ల రుపాయలు ఎవరి ఖాతాలో వేశారో లిస్ట్ విడుదల చేయాలన్నారు. బిజెపిలో కాదు కాంగ్రెస్‌లోనే కుర్చీలు కోసం కుమ్ములాటలు ఉంటాయన్నారు. తాము చేపట్టింది దీక్ష, మా ప్రజాప్రతినిధులందరం పాల్గొన్న సంగతి చూడలేదా అంటూ ప్రశ్నిం చారు. రైతులకు మూడు లక్షల వడ్డీ లేని రుణా లు ఎప్పుడు ఇస్తారో చెప్పాలని ప్రకటించాలని బహిరంగ లేఖలో ప్రస్తావించారు.

# అమెరికాలో తుపాకీ సంస్కృతి కట్టడికి బైడెన్ అత్యవసర ఉత్తర్వులు!

**వాషింగ్టన్‌డిసి, అక్టోబరు 2:** అమెరికాలో పెచ్చుమీరు తున్న తుపాకీ సంస్కృతిని కట్టడిచేసేందుకు అధ్యక్షుడు జోబైడెన్ కొతనత చట్టం తెచ్చారు. తుపాకీ హింసను అరికట్టేందుకు కొత్త కార్యనిర్వాహక ఉత్తర్వులు జారీచేసారు. అమెరికాలో పెరుగుతున్న తుపాకీ సంస్కృతి ఆందోళన కలిగిస్తోందని, సమూలంగా అరికట్టాల్సిన అవసరం ఎంతో ఉందని అందువల్లనే తనతోపాటు కమలా హ్యారిస్ కూడా ఈ సంస్కృతి కట్టడికి సుదీర్ఘంగా ఆలోచించిన తర్వాత ఈకొత్త ఆర్డర్ తెస్తున్నట్లు వెల్లడించారు. తుపాకీ హింసకంటే ముందు అమెరికాలో తుపాకులు విచ్చలవిడిగా లభించడంపైనే ఆందోళనగా ఉందన్నారు. అమెరికాలో చిన్నారుల మరణాల్లో అత్యధికశాతం రివాల్వర్ కాల్పులవల్లనే జరుగుతున్నట్లు బైడెన్ పేర్కొన్నారు. అంతకుముందు తన ఎక్స్ ఖాతాలో అధ్యక్షుడు బైడెన్ పోస్టుపెట్టారు. తాను ఈరోజు కొత్త ఎగ్జిక్యూటివ్ ఉత్తర్వులపై సంతకంచేస్తున్నానని మారణాయుధాలను కట్టడిచేసేందుకు ఈ చట్టం ఉపకరిస్తుందనిచ ఎప్పారు. సీరియల్‌నంబర్లులేని తుపాకులు, ఇతర మారణాయుధాలు, 3డి ప్రింటెడ్ తుపాకులు, మెషిన్ గన్‌గా మారుస్తున్న తుపాకులు వంటి వాటిని కట్టడిచేసేందుకు ఈ ఆదేశాలు తీసుకువచ్చినట్లు తెలిపారు. అంతేకాకుండా పాఠశాలల్లోజరిగే షూటింగ్‌డ్రిల్స్‌ను కూడా కొంతమేర పర్యవేక్షణ చేయాలని తన కేబినెట్‌సహచరులకు కూడా సూచిస్తున్నట్లు చెప్పారు. ప్రతి వందమందికి ఒక తుపాకీ ఉందని ఇపుడు 120.5 మందికి ఒక గన్ చొప్పున కలిగి ఉన్నారని ఆయన ఆందోళన వ్యక్తంచేసారు. అదే యెమెన్‌లో 52.8 మందికి ఒక తుపాకీ ఉంది. వాస్తవానికి అమెరికాలో తుపాకీ హింస సమస్యాత్మకంగా మారుతోంది. స్కూళ్లు, యూనివర్సిటీ ప్రాంతాల్లో కాల్పులు ఎక్కువ చోటుచేసుకుంటున్నాయి. తుపాకీ కాల్పుల్లో చనిపోయిన చిన్నారుల మరణాలు రికార్డుస్థాయిలో ఉన్నట్లు అమెరికా వైద్యసంస్థలు కూడా వెల్లడించాయి. 2021లో 4752 మంది చిన్నారులు తుపాకీ కాల్పుల్లోనే చనిపోయారు.



2020లో 4368 మందిచనిపోయారని తేలింది. 2019లో 3390మంది చిన్నారులు బుల్లెట్లకే ప్రాణాలు కోల్పోయారు. వీరిలో ఎక్కువగా 67శాతం మంది నల్లజాతీయుల పిల్లలే చనిపోయినవారిలో ఉన్నారు. శ్వేతజాతి చిన్నారుల్లో తుపాకీ సాయంతో ఆత్మహత్యలు చేసుకుంటున్నవారు 78శాతంవరకూ ఉన్నట్లు అమెరికా అధికార గణాంకాలు చెపుతున్నాయి. 2023లో ఉపాధ్యక్షురాలు కమలా హ్యారిస్‌కు ఈ బాధ్యతలు అప్పగించారు. పాఠశాలలు, ఇతర విద్యాసంస్థల్లో తుపాకులు కనిపించకుండా చర్యలు తీసుకోవాలని హానయరిస్ నిర్ణయించారు. అమెరికా అధ్యక్ష ఎన్నికలకు ముందే బైడెన్ ఒక ఉత్తర్వును తీసుకురావాలని భావించారు. ఈ ఉత్తర్వుల్లో మొదట మారణాయుధాలతో బెదిరింపులపై దృష్టిపెడతారు. అలాగే మెషిన్‌గన్‌లుగా మార్చే ఉత్పత్తులను కూడా తనిఖీచేసి పట్టుకుంటారు. పిస్టల్, ఆటోమేటిక్ గన్ వంటివాటిపై నిషేధం ప్రకటించాలని చిన్నారులకు అందుబాటులో లేకుండా చట్టం తీసుకురావాలని నిర్ణయించారు. మొత్తంగా బైడన్ తుపాకీ సంస్కృతికి చెక్‌పెట్టేందుకు ఈ అత్యవసర ఉత్తర్వులను అమలుకు తెచ్చినట్లు తెలుస్తోంది. జార్జియాతోపాటు కనెక్టికట్, పార్క్‌లాండ్, ఫ్లోరిడా, న్యూటౌన్, యువాల్డే, టెక్సాస్‌ప్రాంతాల్లో ఇలాంటి సంఘటనలే జరిగాయి. మొత్తంగా 385 మాస్‌షూటింగ్ ఘనలు అమెరికాలో జరిగాయి. ఈ ఏడాది సగటున ప్రతిరోజు 1.5 సంఘటనలు జరిగినట్లు తేలడంతో అత్యవసరంగా బైడెన్ ఈ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌ను తెచ్చారు.

# పశ్చిమాసియాలో యుద్ధ మేఘాలు..భయం గుప్పిట్లో భారతీయులు

## ఇజ్రాయెల్, ఇరాన్, లెబనాన్‌లో 50 వేల మంది భారత్ ఉద్యోగులు, నిపుణులు

**హైదరాబాద్, అక్టోబరు 2, ప్రభాతవార్త:** ఇజ్రాయిల్ దళాలు లెబనాన్‌లోని ఉగ్రవాద స్థావరాలను టార్గెట్ చేసిన తరువాత ఇరాన్ తొలిసారిగా ఇజ్రాయిల్‌పై క్షిపణులతో దాడికి దిగడంతో పశ్చిమాసియాలో ఒక్కసారిగా యుద్ధ మేఘాలు కమ్ముకున్నాయి. ఇజ్రాయిల్‌పై ఇరాన్ మంగళవారం నాడు సుమారు 200 వరకు క్షిపణులతో దాడికి దిగగా దీనికి ప్రతీకారం తప్పదని ఇజ్రాయిల్ హెచ్చరించింది. ఇరాన్‌తో పాటు లెబనాన్‌లపై ఏకకాలంలో దాడులకు ఇజ్రాయిల్ సన్నాహాలు చేస్తుండగా ఈ మూడు దే శాలలో వున్న సుమారు 50 వేల మంది వరకు భారతీయులు ఇప్పుడు ఇబ్బందుల్లో పడ్డారు. వీరి లో ఐదు వేల మందికి పైగా తెలుగు రాష్ట్రాలకు చెందిన వారు వు న్నట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు చెబుతున్నాయి. వీరిలో ఎక్కువగా నిపుణులైన కార్మికులతో పాటు ఉన్నతస్థాయిలో వున్న ఉద్యోగులే ఎక్కువగా వున్నారని వా ర్తలు వెలువడుతున్నాయి.

గల్ఫ్ దేశాలలో భారత్‌కు చెందిన వారు ఉద్యోగాల కోసం వెళ్లడం 1950 దశకం నుంచే మొదలయ్యింది. అయితే ఆయా దేశాలలో కొన్నేళ్లుగా అమలు చేస్తున్న కఠిన నిబంధనల వల్ల గల్ఫ్ దేశాలకు వెళుతున్న వారి సంఖ్య ఇటీవల కాలంలో బాగా తగ్గినా నిపుణులైన వారు మాత్రం ఇప్పటికీ అక్కడి ఉద్యోగాలపై మక్కువ చూపుతున్నారు. అయితే గల్ఫ్‌లో ఎప్పుడు సంక్షోభం తలెత్తినా, అక్కడి దేశాల మధ్య యుద్ధాలు మొదలైనా మొదట ఇబ్బందులు పడేది భారతీయులే కావడం గమనార్హం. కువైత్‌ను అప్పట్లో ఇరాక్ సద్దాం హుస్సేన్ హయాంలో ఆక్రమిస్తే దాని ప్రభావం యావత్ గల్ఫ్‌పై పడింది. దీని తరువాత ఇరాక్‌పై అమెరికా దాడిచేసిన సమయంలోనూ ఇది కనిపించింది. అనంతరం ఐసిస్ ఉగ్రవాదులు సిరియా, ఇరాక్‌లలోని కొంత భాగాన్ని ఆక్రమించి ఖలీఫా సామ్రాజ్యం పేరిట కొత్త దేశాన్ని ప్రకటించినపుడు కూడా భారతీయులు ఇబ్బందులకు గురయ్యారు. ఇక తాజా విషయానికి వస్తే ఇజ్రాయిల్ ఏడాదిగా లెబనాన్‌తో పాటు గల్ఫ్‌లోని పలు దేశాలలో గల ఉగ్రవాద స్థావరాలను ల క్ష్యంగా చేసుకుని రహస్య ఆపరేషన్లు చేబడుతోంది. తమపై హమస్ ఉగ్రవాదులు దాడులకు దిగడానికి ప్రతీకారంగా ఇజ్రాయిల్ ఈ దాడులు చేయసాగింది. ఇదే సమయ ంలో ఇజ్రాయిల్‌పై ఇరాన్ నేరుగా క్షిపణులతో దాడులకు దిగింది. వాస్తవానికి ఇజ్రాయిల్‌తో ఇరాన్‌కు నేరుగా సరిహద్దులు లేవు. అయినా ఇరాన్ తమ దేశంలో వున్న పలువురిని ఇజ్రాయిల్ టార్గెట్ చేయడానికి ప్రతీకారంగా ఈ దాడులు చేసింది. దీంతో ఇజ్రాయిల్, లెబనాన్, ఇరాన్‌లలో ఉద్రిక్తతలు తీవ్రమయ్యాయి. ఈ మూడు దేశా లలో 50 వేల మంది వరకు భారతీయులు వున్నారని అంచనా. ఇజ్రాయిల్‌లో ఇటీవలే వేల సంఖ్యలో భవన నిర్మాణ కార్మికులతో పాటు ఇంజనీరింగ్ నిపుణు చేరారు. వీరిని భారత ప్రభుత్వ అనుమతితో ఇజ్రాయిల్ తమ దేశానికి కొన్ని నెలల క్రితం తీసుకువెళ్లింది. అధిక వేతనం కోసం వీరంతా వెళ్లగా ఇప్పుడు ఇజ్రాయిల్‌లో నెల కొన్న పరిస్థితులు వారికి మనశాంతి లేకుండా చేయసాగాయి. ఇజ్రాయిల్ నుంచి ఇతర దేశాలకు వెళ్లే విమాన సర్వీసులను ఆ దేశం రద్దు చేసింది. ఇజ్రాయిల్‌తో పాటు లెబనాన్, ఇరాన్‌లోనూ భారతీయులు ఎక్కువగానే వున్నారు. ఇజ్రాయిల్‌పై దాడికి ప్రతీకారంగా అమెరికా దాని మిత్ర దేశాలు ఇరాన్‌పై దాడికి దిగితే పరిణామాలు ఏ మిటన్న దానిపై అక్కడున్న భారతీయుల్లో ఆందోళన మొదలయ్యింది.

ఇరాన్‌లోని అణ్వాయుధ కేంద్రాలను ఇజ్రాయిల్ టార్గెట్ చేస్తుందని వార్తలు వస్తుండడంతో రెండు దేశాలలో వున్న భారతీ యులను మరింత ఆందోళనకు గురిచేయసాగింది. మరోవైపు పశ్చిమాసియా దేశాలలో వున్న భారతీయుల క్షేమ సమాచారం గురించి విదేశాంగ శాఖ ఎప్పటికప్పుడు ఆయా దేశాలలోని రాయబార కార్యాయాలతో సంప్రదింపులు జరుపుతూనే వుందని అధికారులు చెబుతున్నారు.

## అంతర్ రాష్ట్ర మాదకద్రవ్యాల ముఠా అరెస్టు

### రూ.30 లక్షల ఓజీవీడు గాంజ స్వాధీనం, నలుగురికి రిమాండ్, ఒకరు పరార్, 5 సెల్‌ఫోన్లు స్వాధీనం



సమావేశంలో మాట్లాడుతున్న డీసీపీ జి.చంద్రమోహన్ కుమార్.

**మెహిదీపట్నం,అక్టోబరు 2, ప్రభాతవార్త :** అంతర్ రాష్ట్ర మాదకద్రవ్యాలను సరఫరా చేస్తున్న రెండు ముఠాలను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు సౌత్ అండ్ వెస్ట్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు. బుధవారం మెహిదీపట్నం డీసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో డీసీపీ జి.చంద్ర మోహన్ కుమార్ అంతర్ రాష్ట్ర ముఠాల వివరాలను వెల్లడించారు. గత నెల 30న హబీబ్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రవీంద్రభారతీ హై స్కూల్ వద్ద ముగ్గురు వ్యక్తులు అనుమానస్పదంగా కనిపించగా అదుపులోకి తీసుకొని విచారించారు. సయ్యద్ అబ్దుల్లా (32) మల్లెపల్లి, అనాస్ అహ్మద్ (24) గోవండి మహారాష్ట్ర, ఇర్ఫాన్‌రాజ్‌షేక్ (20) దారావి మహరాష్ట్రకు చెందిన వీరి వద్ద నుంచి 4 సెల్‌ఫోన్‌లతో పాటు 144.72 ఓజీవీడు గాంజని స్వాదీనం చేసుకోగా దీని విలువ సుమారు రూ.8 లక్షలు ఉంటుందన్నారు. అదే విదంగా ఆసిఫ్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గుడిమల్కాపూర్ సాయిబాబా దేవాలయం వద్ద అనుమానస్పదంగా కనిపించిన ఓవ్యక్తిని అదుపులోకి తీసుకొని విచారించగా అతను ఒడిస్సా మల్కన్‌గిరికి చెందిన అంతల్ గోబర్ధన్ (32) గా గుర్తించారు. ఇతని వద్ద నుంచి 1 సెల్‌ఫోన్, 2 కేజీల హాష్ ఆయిల్ దీని విలువ సుమారు రూ.20 లక్షలు ఉంటుందన్నారు. ఇతను ఒడిస్సాలోని కోరాపుట్ జిల్లా నివాసి అయిన మనోజ్‌ను కలుసుకొని గత ఐదు సంవత్సరాలుగా గంజ, హాష్ ఆయిల్‌ను నగరంలోని హైదరాబాద్, విశాఖపట్నం ప్రాంతాలలోని వినియోగదారులకు సరఫరా చేస్తున్నారు. మనోజ్ డెలవరీ పరిమాణం ఆధారంగా లాభాలను పంచుకోవడంతో పాటు గోబర్ధన్‌కు ప్రయాణ ఖర్చులను ఇచ్చేవాడు. అయితే మనోజ్ ఎప్పుడూ కస్టమర్ పేర్లు, లేదా మొబైల్ నంబర్‌లను బహిర్గతం చేయలేదు. ఐదు రోజుల క్రితం మనోజ్ హైదరాబాద్‌లోని ఒకస్టమర్‌కి 2 కిలోల హాష్ ఆయిల్ డెలివరీ చేయాలని గోబర్ధన్‌కు సూచించడంతో అతను గుడిమల్కాపూర్‌లోని సాయిబాబా దేవాలయం వద్ద అనుమానస్పదంగా టాస్క్‌ఫోర్స్ పోలీసులకు కనిపించడంతో అతన్ని పోలీసులు అదులోకి తీసుకోని విచారించారు. మనోజ్ పరారిలో ఉన్నట్లు తెలిపారు. సమావేశంలో టాస్క్‌ఫోర్స్ అడిషనల్ డీసీపీ అందె శ్రీనివాసరావు, ఆసీఫ్‌నగర్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ టి.రాంబాబు, హబీబ్‌నగర్ ఎస్ఐ ఆర్. శరత్ చంద్ర,వి.సందీప్,కలీముద్దీన్, సిబ్బంది ఉన్నారు.

# కుమార్తెలతో కలిసి పవన్ శ్రీవారి దర్శనం

## ప్రాయశ్చిత్త దీక్ష విరమణ, డిక్లరేషన్‌పై చిన్నకుమార్తె తరపున సంతకం , భక్తితో అన్నప్రసాదం స్వీకరణ, వారాహి డిక్లరేషన్ బుక్‌కు స్వామివారి ఆశీస్సులు

**తిరుమల,అక్టోబరు 2, ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి,జనసేనాని పవన్ కల్యాణ్ ఇద్దరు కుమార్తెలతో కలసి బుధవారం ఉదయం కలియుగ ప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. దేవుని లడ్డూల తయారీలో కల్తీనెయ్యి ఉపయోగించారని వివాదంతో స్వామి అపచారం జరిగింది... క్షమించ మని వేడుకుంటూ ఆయన చేపట్టిన ప్రాయశ్చిత్త దీక్షకూడా విరమించారు. ఉదయం విఐపి బ్రేక్ దర్శ నాల సమయంలో పవన్‌కల్యాణ్ ఇద్దరు కుమార్తెలు ఆద్యకొణిదెల, పలీనా అంజలి కొణిదెలతో కలసి ఆలయ మహద్వారం నుండి లోనికెళ్ళారు. తొలుత ధ్వజస్తంభానికి మొక్కారు. అనంతరం ఆనంద నిలయంలోనికి చేరుకుని ఏడుకొండల వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. కానుకలు సమ ర్పించారు. రంగనాయకుల మండపంలో వేద పండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, వసతికల్పన విభాగం డిప్యూటీ ఇఒ భాస్కర్, వింగ్ విఎస్ఒ ఎస్టీవిరామ్‌కుమార్ ,అర్చకులు శ్రీవారి తీర్థప్రసా దాలను డిసిఎం పవన్‌కల్యాణ్‌కు అందజేశారు. వారివెంట తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, జిల్లా ఇన్‌చార్జి డాక్టర్ హరిప్రసాద్ ఉన్నారు. కాగా శ్రీవారి దర్శనం ముగించుకుని దీక్షను కూడా పవన్ విరమింపజేశారు. ఇదిలా జిజి ఉండగా తిరుమలలో భక్తుల రద్దీ విపరీతంగా ఉండటం, వైకుంఠమ్ క్యూలైన్లలో సామాన్యభక్తులు నిరీక్షిస్తుండటంతో పవన్ కొంతసమయంలోపే వెంకన్నను దర్శించుకుని వెలుపలకు వచ్చేశారు.





బుధవారం కుమార్తెలతో కలిసి తిరుమలేశుని ధ్వజస్తంభం వద్ద మొక్కుతున్న డి.సిఎం పవన్ కల్యాణ్. డిక్లరేషన్‌పై చిన్నకుమార్తె తరపున సంతకం చేస్తున్న డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్

**స్వామివారి చెంత వారాహిడిక్లరేషన్ బుక్:** సనాతన ధర్మపరిరక్షణకోసం తనవంతు కృషి చేస్తానని చెప్పిన ఉపముఖ్యమంత్రి వపన్‌కల్యాణ్ ఆ బాధ్యతలను భుజాలకెత్తుకున్నారు. ఇప్పుడు దీనికి సంబంధించి వారాహిడిక్లరేషన్ బుక్‌ను శ్రీవారి పాదాలచెంత ఉంచి ప్రత్యేక పూజలు చేయించారు. ఆలయం వెలుపల ఆ పుస్తకాన్ని ఆయనచేతిలోనే పట్టుకున్నారు. ఆలయం వెలుపలకు వచ్చిన ఆయన వారాహి డిక్లరేషన్ పుస్తకాన్ని చూపారు. ఇందులోని విషయాలను గురువారం(నేడు)సాయంత్రం తిరుపతిలో జరిగే బహిరంగసభలో ఆయన వెల్లడించనున్నారు. ఇందుకు జనసేన పార్టీ నేతలు అన్ని రకాల ఏర్పాట్లు చేపట్టారు. **ఆలయ సాంప్రదాయంతో చిన్నకుమార్తె డిక్లరేషన్:** రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ చిన్నకుమార్తె పలీనా అంజలి కొణిదెల అన్యమతస్థురాలు కావడం, అదే సంప్రదాయాల ప్రకారం పెరగడంతో టిటిడి అధికారులు ఆమె నుండి హిందూ మతంపై విశ్వాసం, శ్రీవారిపైనమ్మకం ఉందని డిక్లరేషన్‌ను తీసుకున్నారు. ఆ పుస్తకాన్ని టిటిడి అధికారులు డిసిఎం బసచేసిన అతిథిగృహం వద్దకు తీసుకొచ్చారు. దీనిపై పలీనా సంతకం చేయడంతోబాటు ఆమె మైనర్ కావడంతో తండ్రి పవన్ సంతకం చేశారు. **అన్నప్రసాదం స్వీకరణ:** ప్రాయశ్చిత్తదీక్ష చేపట్టి తిరుమలేశుని దర్శనా నంతరం దీక్ష విరమించిన పవన్ కుమార్తెలతో కలసి మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్న ప్రసాదం భవనం చేరుకున్నారు. అక్కడ సామాన్య భక్తులతో కలసి డిసిఎం అన్నప్రసాదం స్వీకరిం చారు. భక్తులకు వడ్డిస్తున్న అన్నప్రసాదాలను ఆయన పరిశీలించారు. నాణ్యత, రుచి బావుందని అభినందించారు. అక్కడ నుండి అతిథిగృహం చేరుకున్నారు. ఆలయం వెలుపల తన చిన్న కుమార్తెను అభిమానులకు చూపించారు. **మీడియాపై ఆంక్షలు:** ఉపముఖ్యమంత్రి హోదాలో తొలిసారిగా పవన్‌కల్యాణ్ తిరుమల పర్యటనలో ఈ సారి టిటిడి అధికారులు మీడియాపైఆంక్షలు విధించారు. పూర్తిగా మీడియాప్రతినిధులను పవన్‌కల్యాణ్ కార్యక్రమానికి గొల్లమండపంపైకే పరిమితం చేశారు. ఆలయం వెలుపలకు వచ్చినా కూడా మీడియాను అనుమతించలేదు. ఆ తరువాత అన్న ప్రసాద భవనంలోకి కూడా మీడియాను అనుమ తించక పోవడంతో మీడియాప్రతినిధులు నిరసన వ్యక్తం చేశారు. అయితే సాయంత్రం వరకు కూడా టిటిడి అధికారులు ఈ విషయంపై స్పందించలేదు. కొందరు టిటిడి అధికారులు కావాలనే మీడియాను అడ్డుకున్నారనే ఆరోపణలు వినిపించాయి.

## హైడ్రాను నడిపిస్తోంది రేవంత్ కాదు..రాహుల్ గాంధీ:

### మీడియాతో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, అక్టోబర్2:** డబ్బు సంచుల కోసమే మూసీ సుందరీకరణ ప్రాజెక్టుకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అనుమతిచ్చారని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు విమర్శించారు. రాహులే వెనకుండి పేదల ఇళ్లపైకి బుల్డోజర్ పంపిస్తున్నారని ఆరోపించారు. హైడ్రాను నడిపిస్తోంది సిఎం రేవంత్‌రెడ్డి కాదని, రాహుల్ గాంధీయేనని వ్యాఖ్యానించారు. తెలంగాణ భవన్‌లో బుధవారం ఆయన మీడియాతో చిట్ చాట్ చేశారు. మూసీ ప్రాజెక్టును రాహుల్‌గాంధీ డబ్బుల సంచుల కోసమే అనుమతి ఇచ్చాడని ఆరోపించారు. హైదరాబాద్ నగరంలో బుల్డోజర్ ప్రభుత్వంతో ప్రజలు చచ్చిపోతుంటే రాహుల్ గాంధీ ఎక్కడ చచ్చిపోయాడు? తెలంగాణలో చిన్నపిల్లగాడు పిలిచినా సరే వస్తాను అని చెప్పిన రాహుల్‌గాంధీ... ఇప్పుడు ఎక్కడ సచ్చాడో చెప్పాలని వ్యాఖ్యానించారు. ఈ ప్రాజెక్టును ఏ కాంట్రాక్టర్‌కు ఇస్తారో త్వరలో బయటపెడతా. కాంగ్రెస్‌కు నోట్ల కట్టలు కావాలి కానీ, బాధితుల కష్టాలు పట్టవా? ఇది మూసీ బ్యూటిఫికేషన్ కాదు, లూటిఫికేషన్, ఈ విషయంలో బిజెపి ఎందుకు మౌనంగా ఉందని ప్రశ్నించారు. కేంద్ర,బిజెపి పెద్దల ఒత్తిడితోనే ఆర్డినెన్స్‌కు గవర్నర్ అనుమతి ఇచ్చారన్నారు. హైడ్రాపైన చర్చించేందుకు స్పెషల్ అసెంబ్లీ సెషన్ పెట్టాలన్నారు. దీనిపై డిపిఆర్ కాదు, ప్రాజెక్టు రిపోర్టు కూడా లేదన్నారు. దీని కోసం డబ్బు ఎక్కడి నుంచి తెస్తారు? ఈ అంశంపై ఒకటి,రెండు రోజుల్లో పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇస్తానని తెలిపారు. రూ.16వేల కోట్లతో పూర్తయ్యే ప్రాజెక్టుకు రూ.1,50,000 కోట్లు ఖర్చు చేస్తున్న రేవంత్‌రెడ్డి సర్కార్ స్కాంపైన వివరాలు వెల్లడిస్తానన్నారు. రేవంత్‌రెడ్డి ఓ అభినవ గోబల్స్‌గా మారాడని, మూసీ నదికి ఇరువైపుల బంగారు తాపడం చేపిస్తే తప్ప లక్షన్నర కోట్లు ఖర్చు అవ్వవన్నారు. సిఎం,మంత్రులకు సయోధ్య ఉన్నట్లు లేదని, ఈ సిఎం,మంత్రివర్గ విస్తరణ కూడా చేసుకోలేని అసమర్థుడు అని కెటిఆర్ వ్యాఖ్యానించారు.

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత: మంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, అక్టోబరు 2 ప్రభాతవార్త:** పర్యావరణ పరిరక్షణ గొప్పతనాన్ని చాటుతూ, సామాజిక స్పృహ తో కూడిన టుమారో విల్ నాట్ కేర్ ఆఫ్ ఇట్ సెల్ఫ్ చిత్రాన్ని రూపొందించిన దియాను కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అభినందించారు. బుధవారం ఈ షార్ట్‌ఫిల్మ్‌ను కేంద్ర మంత్రి బిజెపి రాష్ట్ర కార్యాలయంలో విడుదల చేశారు. ప్రముఖ డైరెక్టర్ కోన వెంకట్ సైతం కార్యాలయానికి వచ్చారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ చిన్న వయస్సులోనే మంచి సందేశాత్మక షార్ట్‌ఫిల్మ్ తీసిన స్ఫూర్తి, పర్యావరణాన్ని నిర్లక్ష్యం చేస్తే కలిగే దుష్పరిమాణాలను షార్ట్ ఫిల్మ్ ద్వారా కళ్లకు కట్టినట్లు చూపించారన్నారు.

3-9-TERA PAGE 8:3-9-TERA PAGE 8.qxd 10/2/2024 8:06 PM Page 1



# ప్రిన్స్, నరేష్ అగస్త్య పర్‌ఫార్మెన్స్ 'కలి'



యంగ్ హీరోలు ప్రిన్స్, నరేష్ అగస్త్య నటిస్తున్న సినిమా కలి. ఈ చిత్రాన్ని ప్రముఖ కథా రచయిత కె.రాఘవేంద్ర రెడ్డి సమర్పణలో రుద్ర క్రియేషన్స్ సంస్థ నిర్మిస్తోంది. శివ శేషు దర్శకత్వం వహిస్తున్నారు. లీలా గౌతమ్ వర్మ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. సైకలాజికల్ థ్రిల్లర్ కథతో తెరకెక్కిన ఈ సినిమా ఈ నెల 4న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఈ నేపథ్యంలో చిత్ర విశేషాలను తన ఇంటర్వ్యూలో తెలిపారు చిత్ర సమర్పకులు కె.రాఘవేంద్ర రెడ్డి. తెలుగు చిత్ర పరిశ్రమలో పాత్రికేయుడిగా, పిఆర్‌ఒగా మూవీ రైట్స్ కన్సల్టెంట్‌గా, రచయితగా పాతికేళ్లుగా జర్నీ చేస్తున్నాను. ఈ క్రమంలో నా మనసుకు నచ్చిన కథలు విన్నప్పుడు వాటికి చిత్ర సమర్పకుడిగా పనిచేశాను. గతంలో అలాంటి సిత్రాలు అనే సినిమాకు ప్రెజెంటర్‌గా వ్యవహరించారు. కలి సినిమా కథ విన్నప్పుడు బాగా ఇంప్రెస్ అయ్యి ఈ మూవీకి వర్క్ చేయడం జరిగింది. కరోనా పాండమిక్ తర్వాత ప్రపంచవ్యాప్తంగా ఆత్మహత్యలకు పాల్పడే వారి సంఖ్య పెరిగింది. మన దేశంలో కూడా ఇది ఎక్కువగా ఉంది. ఆత్మహత్య ప్రయత్నం చేసినప్పుడు ఎవరైనా అడ్డుకుని, వారికి ఆ ఆలోచనను దూరం చేస్తే బాగుంటుంది. ఆత్మహత్య చేసుకోవాలని అనుకునేవారికి మరోసారి అలాంటి ఆలోచనలు రావు. దర్శకుడు శివ శేషు ఈ పాయింట్‌తో కలి సినిమా కథ రాసుకున్నాడు. కథ విన్నప్పుడు నాకు కొత్తగా అనిపించింది. ఇలాంటి నేపథ్యంతో సినిమా ఎవరూ చేయలేదనిపించింది. నేపథ్యం కొత్తగా ఉంది. కలి లాంటి సినిమా చేస్తే మనకూ పేరొస్తుందని అనిపించింది. ఈ సినిమాకు ప్రెజెంటర్‌గా వ్యవహరించారు. థియేటర్స్ మల్టీప్లెక్స్‌లతో పాటు ఒటిటిలోనూ ఆదరణ పొందేలా మా సినిమా ఎవరూ చేయలేదనిపించింది. నేపథ్యం కొత్తగా ఉంది. కలి లాంటి సినిమా చేస్తే వరకూ పేరొస్తుందని అనిపించింది. కలి సినిమా ట్రైలర్ రిలీజ్ అయ్యాక చాలా మంది దగ్గర నుంచి ప్రశంసలు వచ్చాయి. కలి సినిమా టీజర్‌ను కల్కి దర్శకుడు నాగ్ అశ్విన్ రిలీజ్‌చేశారు. ప్రభాస్ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. దాంతో ఒక్కసారిగా మా సినిమా అందరికీ రీచ్ అయ్యింది. ట్రైలర్ దర్శకుడు ప్రశాంత్ వర్మ రిలీజ్ చేశారు. ట్రైలర్ రిలీజ్ తర్వాత ఒటిటి సహా బిజినెస్ ఎంక్వయిరీస్ జరిగాయి. ఆ వివరాలు మూవీ రిలీజ్ తర్వాత చెబుతాం. ప్రిన్స్, నరేష్ అగస్త్య ప్రతిభ గత నటులు. ఇప్పటికే పలు చిత్రాలతో వారు ప్రూవ్ చేసుకున్నారు.


# పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాల్లో 'దీక్ష'

ఆర్.కె.ఫిలింస్, స్నిగ్ధ క్రియేషన్స్ బ్యానర్‌పై ప్రముఖ దర్శక, నిర్మాత, తెలంగాణ ఫిలిం ఛాంబర్ అధ్యక్షుడు ప్రతాని రామకృష్ణ గౌడ్ స్వీయ దర్శకత్వంలో రూపొందిస్తున్న చిత్రం దీక్ష. పినిశెట్టి అశోక్ కుమార్, ఆర్.కె.గౌడ్ నిర్మాతలు. కిరణ్ కుమార్, అలేఖ్యరెడ్డి జంటగా నటిస్తున్నారు. తాజాగా జరిగిన కార్యక్రమంలో ఈ చిత్ర ప్రోగ్రెస్‌ను తెలిపారు దర్శక నిర్మాత ఆర్‌కె గౌడ్. ఈ సందర్భంగా దర్శక నిర్మాత ఆర్.కె.గౌడ్ మాట్లాడుతూ, మా దీక్ష సినిమా షూటింగ్ పూర్తి చేసుకుని, గ్రాఫిక్ వర్క్, పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయి. ఈ చిత్రంలో 5 పాటలున్నాయి. సంగీత దర్శకుడు రాజ్ కిరణ్ అద్భుతమైన మ్యూజిక్ అందించారు. మంచి కంటెంట్ ఉన్న సినిమా. ఆక్స ఖాన్ స్పెషల్ సాంగ్‌లో అద్భుతమైన డాన్స్ చేసింది. జెవి ఆర్ మంచి క్యారెక్టర్‌లో నటించారు. దీక్ష ఉంటే ఏదైనా సాధించగలం అనే పాయింట్‌తో మూవీని తెరకెక్కించాం. ఈ పాయింట్ ప్రతి ఒక్క ప్రేక్షకుడికి కనెక్ట్ అవుతుంది. ఎందుకంటే మన లైఫ్‌లో కూడా ఏదో ఒకటి సాధించాలనే తపనతోనే ఉంటాయి. ఈ మూవీలో హీరో కిరణ్ పర్‌ఫార్మెన్స్ ఆకట్టుకుంటుంది. ఆయనకు హీరోగా మంచి పేరు తెచ్చే చిత్రమిది. మా ప్రొడ్యూసర్ అశోక్ కుమార్ వెనకుండి మమ్మల్ని నడిపిస్తున్నారు. ఆయనకు థాంక్స్ చెబుతున్నా అన్నారు. నటి అక్సా ఖాన్ మాట్లాడుతూ, దీక్ష సినిమాలో మంచి క్యారెక్టర్ చేశాను. మంచి కాన్సెప్ట్ ఉన్న మూవీ ఇది. ఈ సినిమాలో నటించే అవకాశం ఇచ్చిన ఆర్కే గౌడ్‌కి థాంక్స్. ఈ చిత్రంతో పాటు 18 భాషల్లో వస్తున్న మహిళా కబడ్డి మూవీలోనూ ఆర్కే గౌడ్ అవకాశం ఇచ్చినందుకు సంతోషంగా ఉంది అన్నారు. నటుడు జెవిఆర్ మాట్లాడుతూ దీక్ష సినిమాలో ప్రిన్సిపాల్‌గా మంచి క్యారెక్టర్ చేశాను. కామెడీ, సీరియస్ కలగలసిన పాత్ర నాది. డైరెక్టర్ ఆర్‌కె గౌడ్ నాకు గొప్పపాత్రలో నటించే అవకాశం ఇచ్చారు. కొత్త పాత నటీనటులతో రూపొందుతున్న ఈచిత్రం ఘన విజయం సాధించాలని కోరుకుంటున్నాను అన్నారు.




# 'రష్మిక మందన్నా'కు సల్మాన్‌ఖాన్‌తో ఛాన్స్

క్యూట్ లుక్‌లో కాక పుట్టించేలా అడ్వర్టైజ్‌మెంట్ అలా చేయగలిగింది కాబట్టి నేడు సల్మాన్ ఖాన్‌తో ఛాన్స్ అందుకుంది. నేషనల్ క్రష్ రష్మిక మందన్నా హాట్ అప్పిరియన్స్ గురించి చెప్పాల్సిన పనిలేదు. అమ్మడు బాలీవుడ్‌కి వెళ్లిన నాటి నుంచి తనలో కొత్త యాంగిల్‌ని బయటకు తీసింది. అక్కడ కల్చర్‌కి తగ్గట్టు మూవ్ అవుతుంది. నార్త్ భామల నుంచి పోటీని తట్టుకుని మార్కెట్‌లో నిలబడలంటే ఆ మాత్రం తప్పని సరి. అలా చేయ గలిగింది కాబట్టి నేడు సల్మాన్‌ఖాన్ తో ఛాన్స్ అందుకుంది. స్టార్స్ చిత్రాల్లో భాగమవుతుంది. అప్పటి నుంచి సోషల్ మీడియా యాక్టివిటీని మరింత స్పీడప్ చేసింది. ఎప్పటికప్పుడు కొత్త ఫోటోలతో ట్రెండ్‌కి తెరతీస్తుంది. తాజాగా అమ్మడు క్యూట్ లుక్ ఫోటోలు కొన్ని షేర్ చేసింది. జర్నీ చేస్తూ క్యాబిన్ నుంచి ఫోటోలు పంచుకుంది. ఇందులో అమ్మడు తన మార్క్ చేష్టలతో అలరించింది. రెండు చేతుల వెళ్లను కలిపి లవ్ సింబల్ చేసింది. ముఖం నుంచి రకరకాల హావభావాలు ఒలికించింది.



# 'శ్వాగ్' సక్సెస్ ఇస్తుంది: నిర్మాత టిజి విశ్వప్రసాద్



కింగ్ ఆఫ్ కంటెంట్ శ్రీవిష్ణు, ట్యాలెంటెడ్ డైరెక్టర్ హసిత్ గోలి అప్ కమింగ్ హిలేరియస్ ఎంటర్‌టైనర్ శ్వాగ్. పీపుల్ మీడియా ఫ్యాక్టరీపై నిర్మాత టిజి విశ్వప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. రీతూ వర్మ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రంలో మీరా జాస్మిన్, దక్ష నాగర్కర్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్ హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. శ్వాగ్ అక్టోబర్ 4న థియేటర్లలో విడుదల కానుంది. ఈ నేపథ్యంలో మేకర్స్ ప్రీ రిలీజ్ ఈవెంట్ చాలా గ్రాండ్‌ఆ నిర్వహించారు. ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో హీరో శ్రీ విష్ణు మాట్లాడుతూ, అందరికీ వెల్ కమ్. శ్వాగ్ సినిమా రాజ రాజ చోరఎడింగ్‌కి వచ్చినప్పుడు చేద్దామని అనుకున్నాం. హసిత్ అరేడు నెలల తర్వాత స్క్రిప్ట్ పూర్తి చేసి చెప్పాడు. కథ విని ఆశ్చర్యపోయా అన్నారు. నిర్మాత టిజి విశ్వప్రసాద్ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. ప్రతి సినిమాకి ఒక కమర్షియల్‌మీటర్, స్పాన్‌ఉంటుంది. ఒక్కొక్కసారి కంటెంట్ ఉన్నప్పుడు, మార్కెట్‌కి మించిన స్పాన్ ఉన్నప్పుడు చేసి సినిమాలు కొన్ని ఉంటాయి. అలా చేసిన వాటిలో మాకు గూఢచారి, ఓ బేబీ, కార్తికేయ2 చాలా పెద్ద సక్సెస్ ఇచ్చాయి. శ్వాగ్ కూడా లాంటి కేటగిరీలోకి వస్తుంది అన్నారు. హీరోయిన్ రీతు వర్మ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. శ్వాగ్ లాంటి మంచి కథని నమ్మి సినిమాని నిర్మించిన మానిర్మాత విశ్వప్రసాద్‌కి థాంక్‌యూ అన్నారు. మూవీ డైరెక్టర్ హసిత్ గోలి మాట్లాడుతూ, శ్రీ విష్ణు, వివేక్ నాకు గురు సమానులు. వాళ్ల సపోర్ట్‌తోనే ఈ జర్నీ కంటిన్యూ చేస్తున్నాను అన్నారు.డైరెక్టర్ వివేక్ ఆత్రేయ మాట్లాడుతూ, రాజ రాజ చోరా సినిమా జరుగుతున్నప్పుడే మంచి విజయం సాధిస్తుందని విశ్వకి చెప్పాను. శ్వాగ్ సినిమా కూడా చాలా మంచి హిట్ చొట్టబోతుంది అన్నారు. హీరోయిన్ దక్ష మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. ఈ సినిమాలో అవకాశం ఇచ్చిన నిర్మాత విశ్వప్రసాద్‌కి థాంక్‌యూ అన్నారు. డైరెక్టర్ అనుదీప్ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. శ్రీ విష్ణు ఎప్పటికప్పుడు వైవిధ్యమైన సినిమాలు చేస్తున్నారు. శ్వాగ్‌లో ఆయన గెటప్స్ చాలా బావున్నాయి ఈ సినిమా మరో హిట్ కావాలి.

# 'దేవర' లో అనిరుద్ మ్యూజిక్‌కి పాజిటివ్ రెస్పాన్స్



సినిమాలో సాంగ్స్ మాత్రం హిట్ అయ్యాయి. మరల చాలా గ్యాప్ తర్వాత తాజాగా దేవర సినిమాతో అనిరుద్ తెలుగు ప్రేక్షకులకి తన సంగీతం రుచి చూపించారు. ఈ సినిమాలో సాంగ్స్,బ్యాగ్రౌండ్ మ్యూజిక్‌కి పాజిటివ్ రెస్పాన్స్ వస్తోంది. దేవర మరో రైటర్ వర్క్ చేశాడా? కథ కొంత వీక్‌గా ఉన్నా అనిరుద్ బ్యాగ్రౌండ్ మ్యూజిక్‌తో సినిమాకి హైప్ వచ్చిందనే టాక్ వినిపిస్తోంది. ప్రస్తుతం తెలుగులో విజయ్ దేవరకొండ హీరోగా గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో తెరకెక్కుతోన్న పాన్ ఇండియా మూవీకి అనిరుద్ మ్యూజిక్ అందిస్తున్నారు. ఇదిలా ఉండగా అనిరుద్ మరోసారి నేచురల్ నానితో వర్క్‌చేయబోతున్నాడని టాక్ వినిపిస్తోంది. నాని హీరోగా శ్రీకాంత్ ఓదేల దర్శకత్వంలో వచ్చిన దసరా ఎంత పెద్ద హిట్ అయ్యిందో అందరికీ తెలిసందే. హరిహర వీరమల్లు మళ్లీ అదే జరిగిందా? మరోసారి వీరిద్దరి కాంబోలో సినిమా తెరకెక్కబోతోంది. ఇప్పటికే నాని ఈ సినిమాపై క్లారిటీ ఇచ్చేశాడు. ప్రస్తుతం చేస్తోన్న హిట్3 కంప్లీట్ అయిన వెంటనే శ్రీకాంత్ ఓదేల దర్శకత్వంలో మూవీ సెట్స్‌పైకి వెళ్తుందని చెప్పారు. ప్రస్తుతం ఈ మూవీ ప్రీప్రొడక్షన్ వర్క్ జరుగుతోంది. దసరాకి మించిన ఇంటరెస్టింగ్ కథాంశంతో శ్రీకాంత్ ఓదేల నానితో నెక్స్ట్ మూవీ చేయబోతున్నట్లు స్పష్టం చేశాడు. ఇదిలా ఉండగా, ఈ మూవీకి మ్యూజిక్ డైరెక్టర్‌గా అనిరుద్‌ని కన్ఫర్మ్ చేసినట్లు టాక్ వినిపిస్తోంది. త్వరలో దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన రావొచ్చని అంటున్నారు.




# 'ఫణి' టైటిల్ లాంచ్



టాలెంటెడ్ డైరెక్టర్ డాక్టర్ విఎన్ ఆదిత్య రూపొందిస్తున్న పాన్ ఇండియా సినిమాకు ఫణి అనే టైటిల్ ఖరారు చేశారు. ఈ థ్రిల్లర్ సినిమాను ఒ.ఎం.జి ప్రొడక్షన్స్ బ్యానర్‌పై ఎయు అండ్ ఐ స్టూడియో సమర్పణలో డాక్టర్ మీనాక్షి అనిపిండి నిర్మిస్తున్నారు. ఫణి సినిమాలో బ్యూటిఫుల్ హీరోయిన్ కేథరీన్ ట్రెసా లీడ్ రోల్‌లో నటిస్తున్నారు. హిందీతో పాటు తెలుగు, తమిళ, కన్నడ, మలయాళంలో ఫణి సినిమాను విడుదల చేయబోతున్నారు. తాజాగా ఫణి సినిమా టైటిల్ ఒ.ఎం.జి ప్రొడక్షన్స్ బ్యానర్ లోగో ఆవిష్కరణ కార్యక్రమం అమెరికాలోని డల్లాస్‌లో జరిగింది. ఫణి సినిమా టైటిల్‌ను డాక్టర్ తోటకూర ప్రసాద్‌లాంచ్ చేయగా, ప్రముఖ నిర్మాత అనిల్ సుంకర బ్యానర్ లోగోను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఆళ్ల శ్రీనివాస రెడ్డి, డాక్టర్ ఇస్మాయిల్ సుహైల్ పెనుగొండ అతిథులుగా పాల్గొని ఫణి సినిమా టీమ్‌కు తమ బెస్ట్ విశెష్ అందించారు. ఈ కార్యక్రమంలో మ్యూజిక్ డైరెక్టర్, నిర్మాత డా.మీనాక్షి అనిపిండి మాట్లాడుతూ నేను ఇప్పటి వరకూ మీకు బాగా మ్యూజిక్ చేస్తారని, పాటలు పాడతానని తెలుసు. ఫణి సినిమాతో విఎన్ ఆదిత్య దర్శకత్వంలో మా ఒ.ఎం.జి ప్రొడక్షన్ బ్యానర్‌పై తొలి ప్రయత్నం చేస్తున్నాము అన్నారు. యాక్టర్ మహేశ్ శ్రీరామ్ మాట్లాడుతూ, ఫణి మూవీలో నటించే అవకావం రావడం అదృష్టంగా భావిస్తున్నా. డాక్టర్ విఎన్ ఆదిత్య దర్శకత్వంలో నటించడం ఎంతో సంతోషంగా ఉంది. ఆయన సినిమాలను మనం ఎంత గానో ఇష్టపడతాం అన్నారు. నటీ నేహాకృష్ణ మాట్లాడుతూ, ఫణి మూవీ టైటిల్ లాంచ్‌కు వచ్చిన మీ అందరికీ థాంక్స్. మీరు మా మూవీకి ఇలాగే సపోర్ట్ అందిస్తూ ఉండాలి. ఫణి మూవీతో నాకు నటిగా మంచి గుర్తింపు వస్తుందని ఆశిస్తున్నా అన్నారు. అతిథిగా వచ్చిన ప్రొడ్యూసర్ అనిల్ సుంకర మాట్లాడుతూ, ఒ.ఎం.జి ప్రొడక్షన్స్ టాలీవుడ్ మూవీమేకింగ్ లోకిరావడం హ్యాపీగాఉంది. ఈ రోజు 90 శాతం టాలీవుడ్ మూవీ ప్రొడక్షన్ చేస్తున్నది అమెరికాలో ఉంటున్న తెలుగు ప్రొడ్యూసర్సే. ఫణి మూవీ టైటిల్ బాగుంది అన్నారు. హీరోయిన్ కేథరీన్ ట్రెసా మాట్లాడుతూ ఫణి మూవీ కథ విన్న వెంటనే ఈ మూవీ చేస్తానని చెప్పాను. కథ నన్ను అంతగా ఇంప్రెస్ చేసింది. నా కెరీర్‌లో చేస్తున్న ఛాలెంజింగ్ క్యారెక్టర్ ఇదేనని చెప్పగలను. దర్శకుడు డాక్టర్ విఎన్ ఆదిత్యతో వర్క్ చేయడం వండర్ ఫుల్ ఎక్సీపిరియన్స్ ఇచ్చింది అన్నారు. డైరెక్టర్ డాక్టర్ విఎన్ ఆదిత్య మాట్లాడుతూ, ఫణి మూవీ టైటిల్ లాంచ్ చేసిన డాక్టర్ తోటకూర ప్రసాద్‌కి, బ్యానర్ లాంచ్ చేసిన ప్రొడ్యూసర్ అనిల్ సుంకర్ కి, ఇతర గెస్ట్‌లు అందరికీ థాంక్స్. మీనాక్షి మ్యూజిక్ డైరెక్టర్‌గా నాకు బాగా తెలుసు. తను సినిమా ప్రొడ్యూస్ చేస్తానని అన్నప్పుడు ముందు ఒక షార్ట్ ఫిలిం చేయి, ప్రొడ్యూసర్ ఇబ్బందులు తెలుస్తాయి అన్నాను. కథ చెప్పండి అంది. అలా ఒక కథ చెప్పి సాయంత్రమే షూటింగ్ అంటే వెంటనే ఏర్పాట్లు చేసింది. అప్పుడు అనుకున్నా తను ప్రొడ్యూసర్‌గా రాణిస్తుందని ఫణి సినిమాకథ చెప్పగానే కేథరీన్ నాకు బాగా నచ్చింది అన్నారు. నిర్మాత డాక్టర్ మీనాక్షి అనిపిండి త్వరలోనే వాకో సిటీలో తను నిర్మించబోయే ఫిష్ ఐ స్టూడియో బ్రోచర్‌ని మాస్టర్ ధన్విన్ పాకా, మాస్టర్ శ్రీకర్ కల్లూర ఆవిష్కరించారు.

# 'సత్యం సుందరం' సక్సెస్ మీట్

హీరో కార్తీ, అరవింద్ స్వామి లేటెస్ట్ బస్టర్ హిట్ సత్యం సుందరం. 96 ఫేమ్ సి ప్రేమ్ దర్శకత్వంలో, 2డి ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై సూర్య, జ్యోతిక ఈ చిత్రాన్ని నిర్మించారు. ఏసియన్ సురేష్ ఎంటర్‌టైన్‌మెంట్స్ ఈ చిత్రాన్ని తెలుగులో గ్రాండ్‌గా రిలీజ్ చేశారు. సెప్టెంబర్ 28న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ సినిమా ప్రేక్షకులు, విమర్శకుల ప్రసంశలు అందుకొని యూని మాస్ బ్లాక్ బస్టర్ విజయంతో సక్సెస్ ఫుల్‌గా రన్ అవుతోంది. ఈ సందర్భంగా టీం సక్సెస్ మీట్‌ని నిర్వహించింది. సక్సెస్ మీట్‌లో హీరో కార్తీ మాట్లాడుతూ ఇది సక్సెస్ మీట్‌లా లేదు. ఫ్యామిలీ ఫంక్షన్‌లా ఉంది. మీరంతా ఎంతో ప్రేమతో అప్రిషియేట్ చేయడం చాలా ఆనందాన్ని ఇచ్చింది. మంచి సినిమాలు చేసినప్పుడు అప్రిషియేట్ చేస్తారు. కానీ సత్యం సుందరంకు ప్రేక్షకులు చూపిస్తున్న ప్రేమ కొత్త అనుభూతిని ఇచ్చింది. ఇంతప్రేమని ఇస్తున్న అందరికీ థాంక్ యూ. మీరు చూపించిన లవ్‌కి చాలా ఎమోషనల్ అయ్యాను. ముందుగా కె విశ్వనాథ్, బాలచందర్, కమల్‌హాసన్, దాసరి లాంటి గొప్పవారికి థాంక్స్ అన్నారు. డైరెక్టర్ సి ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ, అందరికీ థాంక్ యూ సో మచ్. ఈ సినిమాకి మీడియా, ప్రేక్షకులు ఇచ్చిన అప్రిషియేషన్స్ నాకు చాలా కొత్త అనుభూతిని ఇచ్చాయి. ఈ సినిమా కార్తిపై మీరు చూపిస్తున్న ప్రేమకు థాంక్ యూ.ఆర్య, జడగం సినిమాలతో తెలుగులోనే కెరీర్ మొదలుపెట్టాను. తెలుగు నా సెకండ్ హోమ్. అందరికీ థాంక్ యూ అన్నారు. హీరోయిన్ శ్రీ దివ్య మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. సినిమాకి మీడియా ఇన్ని మంచి ప్రసంశలు రావడం చాలా బావుంది. సినిమాని ఇంత సక్సెస్ చేసిన ఆడియన్స్‌కి థాంక్ యూ. ఆడియన్స్ చూసి సక్సెస్ చేస్తేనే ఇలాంటి బ్యూటీఫుల్ ఫిలిమ్స్ ఇంకా వస్తాయి. కార్తితో వర్క్ చేయడం గ్రేట్ ఎక్స్‌పీరియన్స్. మా డైరెక్టర్‌గా ఐ ఫీస్ట్ లా సినిమా చేశారు. మా సినిమాకి వర్క్ చేసిన అందరికీ థాంక్ యూ అన్నారు. రాకేందు మౌళి మాట్లాడుతూ, ఈ సినిమాని ఇంత మంచి సక్సెస్ చేసిన మీడియా, ఆడియన్స్‌కి థాంక్ యూ. ఈ సినిమా ఇచ్చిన కార్తి, సూర్య, జ్యోతికకి థాంక్ యూ. ఈ సినిమాలో భాగం కావడం చాలా ఆనందంగా అనిపించింది. తెలుగు ఆడియన్స్ అభిరుచికి తగ్గట్టు ఈ సినిమా చూపించాలని డైరెక్టర్‌కి ఒక ఎడిట్ అడిగాను. దానిని అంగీకరించిన ఆయనకు థాంక్ యూ. చాలా మంచి సినిమా ఇది.



# జాతీయ, అంతర్జాతీయ అవార్డులెన్నో..

**స్టేజ్ షోలతో ప్రయాణం మొదలుపెట్టి.. జింగిల్స్‌తో అనుభవం అందుకుని.. క్లాసికల్స్ అయినా, గజల్స్ పాడినా.. మంత్రముగ్ధుల్ని చేసే సుస్వరం ఆమెది.. తాజాగా టాలీవుడ్‌ని 'చుట్టమల్లె చుట్టేస్తాందె', అంతకముందే 'నువ్వు కావాలయ్యా' అంటూ అందరికీ దగ్గరైంది. ఆమె మరెవరో కాదు..బాలీవుడ్ గాయని శిల్పారావ్. తెలుగమ్మాయి.**



హిందీలో కెరియర్ మొదలుపెట్టాను కానీ.. నేను అచ్చతెలుగమ్మాయినే. తాతయ్య, నాన్న, మామయ్య.. ఇలా మా ఇంట్లో చాలామంది టాటా సంస్థలో పనిచేయడం వల్ల జంషెడ్‌పూర్‌లో స్థిరపడ్డాం. మా ఇంట్లో అన్నీ తెలుగు అలవాట్లే. చిన్నప్పుడు నేను తెలుగు బాగానే మాట్లాడేదాన్ని ఇప్పుడు కాస్త అలవాటు తప్పినా అర్థం చేసుకోగలను. విజయనగరం మా స్వస్థలం. ఇప్పటికి అక్కడ మా బంధువులున్నారు. మా కుటుంబ సభ్యులంతా సంగీతాన్ని అరాధించేవారు. ముఖ్యంగా నాన్న ఘంటసాల పాటలకు పెద్ద అభిమాని. సంగీతంపై ఇష్టంతో ఎంఎ మ్యూజిక్ కూడా చేశారు. నేనూ, తమ్ముడూ స్కూల్లో చేరకముందు నుంచే ఆయన దగ్గర సంగీతం నేర్చుకోవడం ఆరంభించాం. తబలా, హార్మోనియం, సితార వంటి అన్ని రకాల వాద్యాలనూ నాన్న మాకోసం కొనిపెట్టరు.

**కాలేజీలో ఉండగానే...** జంషెడ్‌పూర్‌లో వారాంతాల్లో కాన్సర్ట్‌లు జరిగేవి. దేశంలోని ప్రముఖ కళాకారులంతా అక్కడకు వచ్చి ప్రదర్శనలు ఇచ్చేవారు. మేం వారాంతాలే కాదు, సాయంత్రాలూ వీటికి హాజరయ్యేవాళ్లం. అలాగని చదువుని పక్కన పెట్టలేదండోయ్. కానీ, దీన్నే కెరియర్‌గా తీసుకుంటానని మాత్రం చిన్నప్పుడు అనుకోలేదు. స్కూల్లో మ్యూజిక్ గ్రూప్‌లో ఉండి పలు ప్రదర్శనలు ఇచ్చేదాన్ని. నాకు పదమూడేళ్లున్నప్పుడు ఓసారి హరిహరన్‌ని కలిశా. ఆయన సూచనతో ఉస్తాద్ గులాం ముస్తఫాఖాన్ వద్ద హిందుస్థానీ మ్యూజిక్‌లో శిక్షణ తీసుకున్నా. తరవాత తిరిగి హరిహరన్‌తో లైవ్‌కాన్సర్ట్‌లో పాల్గొనడం ఆరంభించా. ఆ తరవాత జాతీయ స్థాయిలో జరిగిన ఓ టాలెంట్ హంట్‌లో విజేతగా నిలిచా. అప్పుడు శంకర్‌మహదేవన్..ముంబయిలోనే ఉంటే అవకాశాలు వస్తాయని చెప్పడంతో కొన్నాళ్లకి ఆ పనే చేశా. క్యాడ్‌బరీస్, మంచ్, సన్‌సిల్క్, యాంకర్‌జెల్, నోమార్క్ వంటి ఉత్పత్తులకూ పాటలు పాడా. ముంబయిలోని సెయింట్ జేవియర్స్ కాలేజీలో అప్లైడ్ స్టాటిస్టిక్స్‌లో పిజి చేశా. దానికంటే ముందు అంటే, 2001లో ఓ నేషనల్‌టాలెంట్ హంట్‌లో విజేతగా నిలిచా. దాంతో జింగిల్ సింగర్‌గా మూడేళ్ల పనిచేసే అవకాశం లభించింది. తరవాత 2007లో మ్యూజిక్ డైరెక్టర్ మిథున్..అన్వర్ సినిమాలోని 'తోసే సైనా' పాట అవకాశం కల్పించారు. అలా బాలీవుడ్‌లో నా కెరియర్ మొదలైంది. ఆపై రెండేళ్లకే ఉత్తమ మహిళా నేపథ్య గాయనిగా ఫిల్మ్‌ఫేర్ అవార్డు అందుకున్నా. ఆ తరవాత హృతిక్ రోషన్ హీరోగా వచ్చిన 'వార్' సినిమాలో గుంగ్రూ పాటతో బాగాగుర్తింపు వచ్చింది. ఆ తరవాత మరికొన్ని సినిమాల్లోనూ పాడా. 2016లో కోక్‌స్టూడియో పాకిస్థాన్ సిరీస్‌లో 'పార్ చనాదే' ప్రదర్శన ఇచ్చా. ఇదో అద్భుత అనుభవం. ఖుదా జానే, వో అజ్ఞాతవాసి, బేషరమ్ రంగ్,నువ్వు కావాలయ్యా, చలేయా వంటి పాటలన్నీ హిట్ కావడంతో సామాజిక మాధ్యమాల్లో నన్ను ఆకాశానికి కెత్తేశారు. తరవాత గుంటూరు కారంలో 'ఓ మైబేబీ', ఇప్పుడు దేవరలో 'చుట్టమల్లె చుట్టేస్తాందె' అంటూ మరోసారి తెలుగు ప్రేక్షకులకు దగ్గరయ్యే అవకాశం వచ్చింది. ఈ పాటను తెలుగుతో పాటు హిందీలో ధీరే ధీరే, మలయాళం కన్నినాథన్ కమనోట్టం,కన్నడ-స్వాతిముత్తే సికకంగైతే అంటూ నాలుగు భాషల్లోనూ పాడేశా.

**ఎత్తుపల్లాలెన్నో..** విభిన్న శైలిలో, ఎన్నో పిచ్‌లతో పాడాల్సి వస్తుంది. ఓ కొత్త పాట పాడుతున్నప్పుడు కొన్నిసార్లు ఎందుకు పాడుతున్నాయో, ఎవరికోసం పాడుతున్నామో కూడా తెలియదు. అప్పుడు మనసులోకి వచ్చే ఆలోచన ఒక్కటే మనం మెప్పించగలమా అని. కానీ, సాధన చేస్తే కచ్చితంగా సాధించగలం. విమెన్ బేస్డ్ ఆల్బమ్స్ తక్కువ ఉన్నాయి. వైవిధ్యమైన సంగీతాన్ని ప్రయత్నించాలంటే.. బాగా వినాలి. కొత్త సంగీతాన్నీ, శైలినీ అర్థం చేసుకోవాలి. ఇందుకోసం మనం ఓపెన్ మైండ్‌తో ఉండాలి. ఈ సాధనే మనల్ని జీవితంలో ముందుకు నడిపిస్తుంది. నేను రోజుకు కనీసం మూడు గంటలు సాధన చేస్తా కర్ష్‌కాలే, అగ్ని, నూరి, అనౌష్క శంకర్, ఎఆర్ రెహమాన్, ప్రీతమ్,అమిత్ త్రివేది. విశాల్ శేఖర్, ఫరీద్‌కోట్ వంటి పలు ప్రతిభావంతులైన సంగీతకారులతో కలిసి పనిచేశా. 2021లో గ్రామీ అవార్డుకి నామినేట్ అయ్యా. జాతీయ, అంతర్జాతీయ అవార్డులెన్నో అందుకున్నా నిత్యం సోషల్‌మీడియాలో అభిమానులకు దగ్గరగా ఉంటా.

## నేడు అలంకరణ

# బాలత్రిపుర సుందరీ దేవిగా దుర్గమ్మ



"హ్రీంకారాసన గర్భితానల శిఖాం సౌః క్లీం కళాం బిభ్రతీం
సౌవర్ణాంబర ధారిణీం వరసుధాదౌతాం త్రినేత్రోజ్జ్వలం
వందే పుస్తక పాశమంకుశధరాం స్రగ్భూషితాముజ్జ్వలం
త్వాంగౌరీం త్రిపురాం పరాత్పర కళాం శ్రీచక్ర సంచారిణీమ్"

శరన్నవరాత్రి ఉత స వాలలో మొదటి రోజు దుర్గమ్మ బాలాత్రిపుర సుందరిగా భక్తులను కటాక్షిస్తుంది. త్రిపురుని భార్య త్రిపుర సుందరీదేవి, అంటే ఈశ్వరుడి భార్య అయిన గౌరిదేవి అనేది పరమార్థం. మనస్సు, బుద్ధి, చిత్తం, అహంకారం త్రిపుర సుందరీదేవి అధీనంలో ఉంటాయి. అభయహస్త ముద్రతో, అక్షమాల ధరించిన ఈమెను ఆరాధిస్తే మనోవికారాలు తొలగిపోతాయి. ఈ తల్లి నిత్యసంతోషం ప్రసాదిస్తుంది. త్రిపుర సుందరీదేవి శ్రీచక్రంలోని త్రిపురాత్రయంలో మొదటి దేవతగా భక్తులచే పూజలందుకుంటుంది. షోడశవిద్యకు ఈమే అధిష్టాన దేవతగా నిలిచివుంటుంది. అందుకే ఉపాసకులు త్రిపుర సుందరీదేవి అనుగ్రహం కోసం బాలార్చన చేస్తారు. సత్సంతానాన్ని అనుగ్రహించే దేవతగా త్రిపురసుందరీదేవి భక్తుల పూజలందుకుని వారిని అనుగ్రహిస్తుంది. ఈ రోజు రెండు నుంచి పదేళ్లలోపు బాలికలను అమ్మవారి స్వరూపంగా పూజచేసి కొత్త బట్టలు పెట్టాలి.

**అలంకారం:** అమ్మవారిని చాక్లెట్ వర్ణంతో లేదా కనకాంబరం వర్ణంతో వున్న పట్టుచీరను అలంకరిస్తారు.

**మంత్రం:** "ఓం ఐం హ్రీం శ్రీం బాలా త్రిపుర సుందర్యైః నమోనమః" అనే మంత్రాన్ని 108 సార్లు జపించాలి.

**నివేదన:** అమ్మవారికి పాయస ం నివేదన చేసి, త్రిశతీ పారాయణ చేయాలి.

**- భట్టిప్రోలు నటరాజ కుమార్**

# నిమిషాల్లో బిసి బెలే బాత్!



కన్నడిగుల వంటల్లో మనకు బాగా నచ్చేది బిసి బెలె బాత్. తరచూ చేసి, ఇష్టంగా తింటాం కనుక ఇది మనదే అనిపిస్తుంది. అయితే.. అప్పటికప్పుడు అన్ని దినుసులనూ వేయించి, నూరాలంటే కొంచెం పెద్ద ప్రహసనమని.. పౌడర్ కొనుక్కుంటాం. అందులో నిలవుండేందుకు రసాయనాలు కలుపుతారు. అందువల్ల ఈ పొడిని ఇంట్లోనే చేసుకుందామా.. ఇది చేసేందుకు.. శనగ పప్పు, ధనిరియాలు 4 చెంచాల చొప్పున, ఎండుకొబ్బరి తురుము 3 చెంచాలు, మినప్పప్పు, గసగసాలు 2 స్పూన్ల చొప్పున, నువ్వులు, ఆవాలు, జీలకర్ర చెంచా చొప్పున ఎండుమిరపకాయలు 12, లవంగాలు 3, యాలకులు 2, ఇంగువ ముప్పావు చెంచా, మిరియాలు అర చెంచా, దాల్చినచెక్క అంగుళం ముక్క, కరివేపాకు ఒక కట్ట, పావు చెంచా మెంతులను సిద్ధంగా ఉంచుకోవాలి. ఎలా చేయాలంటే.. కడాయిలో ఆవాలు, శనగ పప్పు, మినప్పప్పు, మెంతులు, జీలకర్ర, ధనియాలను ఒక దాని తర్వాత ఒకటి చొప్పున వేసి వేయించాలి. అవి మంచి వాసన వస్తుండగా పళ్లెంలోకి తీసి, నువ్వులు, గసగసాలను వేయించి తీయాలి. తర్వాత.. దాల్చినచెక్క, లవంగాలు, మిరియాలు, యాలకులకు వేయించాలి. వాటినికూడా తీసి.. కరివేపాకు, ఎండు మిరపకాయలను.. అవీ వేగాక..కొబ్బరి తురుమును వేయించాలి.అన్నిటినీ చల్లారనిచ్చి.. ఇంగువ జతచేసి మెత్తగా గ్రైండ్ చేయాలి. దీన్ని తడిలేని, గాలిచొరబడని సీసాలో భద్రం చేసుకుంటే సిర.. ఎప్పుడంటే అప్పుడు 'బిసిబెలెబాత్' చేసుకోవచ్చు.

# పసిడి వన్నెల్లో పగడం!











నవరత్నాల్లో పగడానిది ప్రత్యేక స్థానం.ఎర్రని రంగుతో కళ్లను కట్టిపడేసే వీటి సొగసుని ఎంత వర్ణించినా తక్కువే అనిపిసుతనంది. అందుకేనేమో, ఒకప్పుడు అమ్మ, అమ్మమ్మల తరం ఈ సహజ రత్నాన్ని చేతి ఉంగరంలో చేర్చుకునో, దండలా గుచ్చుకునో ధరించి మురిసిపోయేవారు. ఆ తరవాత కాలంలో అచ్చంగా పగడాల మాలలానే కాదు, ముత్యాలతోనూ కలిపి అల్లించి గొలుసుల్లా వేసుకునేవారు. కాలంతో పాటు అన్ని ఫ్యాషన్లూ మారుతున్నట్లే బంగారు నగల్లోనూ కొత్త హంగులెన్నో వచ్చేస్తుంటాయి. అలా ఇప్పుడు పగడం నేటితరం అమ్మాయిలు మెచ్చే ఫ్యాషన్‌గా మారింది. టెంపుల్ స్టైల్‌లో ఆడంబరంగా కనిపించే పసిడి చెక్కుల్ల మధ్య అందంగా ఇమిడిపోయి ఆకట్టుకుంటోంది. పొడవాటి హారాలు, మెడను చుట్టేసిన నెక్లెస్‌లు, గాజులు, చెవిపోగులు.. ఇలా ఒకటేమిటి, ఎన్నెన్నో రకాలుగా కనువిందు చేస్తున్నాయి. మనం ఎంచుకున్న నగను బట్టి పగడాన్ని కార్వింగ్ చేస్తూ, సందర్భానికి తగ్గట్లు వేసుకునే వీటిని తీర్చిదిద్దుతూ మెప్పిస్తున్నారు డిజైనర్లు. అందుకే స్టైలిష్‌గా కనిపించాలనుకున్నా. సంప్రదాయంగా తళుక్కుమనాలనుకున్నా.. ఈ కోరల్ జ్యూయెలరీని మించింది లేదంటారు నేటితరం ఆడపిల్లలు. వీటిని చూస్తే కాదనలేం మరి!





# నేడు అటుకుల బతుకమ్మ



బతుకమ్మ సంబురాల్లో రెండవ రోజైన అశ్వయుజ శుద్ధ పాడ్యమినాడు అటుకులు పెట్టతారు. కాబట్టి అటుకుల బతకమ్మ అని పిలుస్తారు. తంగేడు, గునుగు, తదితర పూలను రెండు ఎత్తుల్లో పేర్చి, గౌరమ్మను వాటిపై పెడతారు.

**ఈ రోజు నైవేద్యం :** బెల్లం, అటుకులు.

## చెలి చిట్కా

**పెదవులు కొరికే అలవాటు వలన పెదవి ఎండి పోయి నట్లుగా కనిపిస్తుంది**

# నిద్రలేమి కారణం కావచ్చు



**ఎన్.బి.సుధాకర్‌రెడ్డి**
**సైకాలజిస్టు**

**ప్రశ్న :** నేను ఒక కోచింగ్ కేంద్రాన్ని నడుపుతు న్నాను. మా కేంద్రంలో వివిధ పోటీ పరీక్షలకు శిక్షణ ఇస్తున్నాము. మంచి నిపుణుల శిక్షణలో, ప్రత్యేకంగా పర్యవేక్షిస్తుంటాము. రాత్రి 11 గంటల వరకు చదివిస్తుంటాము. ఉదయం నాలుగు గంటలకు నిద్రలేపి చిక్కటి పాలు, కాఫీ, టీ లాంటివి ఇచ్చి చదువమంటాంటాము. గదులలో మంచి గాలి, వెలుతురు ఉండేలా జాగ్రత్తలు తీసుకుంటాము. అయినా కొంత మంది పిల్లలు ఏకాగ్రత, జ్ఞాపక శక్తి తగ్గిందని బాధపడుతున్నారు. చదివే సమయంలో బుర్రకు ఎక్కడం లేదని కొందరు చెపుతున్నారు. ఎంత చదివినా టెస్టులు రాసేటపుడు గుర్తుకు రావడం లేదంటుంటారు.కోచింగ్ సమయంలో అందరికి ప్రేరణ కల్పిస్తుంటాము. లక్ష్యసాధనపై గురిపెట్టమని చెపుతుంటాము. దాదాపు న ప్రతి ఒక్కరు ఉన్నత లక్ష్యంతోనే కోచింగ్ తీసుకుంటారు. ఇష్టపడి చదివితే కష్టం తెలియదని పెద్దలు చెపుతారు. ఇష్టం లక్ష్యం ఉన్నప్పటికి కొందరికి ఏకాగ్రత ఎందుకు కుదరడం లేదు.ఎందుకు మరచి పోతుంటారో అర్థం కావడం లేదు.కొంత మంది త్రీవరమైన ఒత్తిడికి గురవుతుంటారు. ఒక రిద్దరు డిప్రెషన్ బారిన పడుతుంటారు. గత రెండు నెలలుగా ఒక అమ్మాయి విచిత్రంగా ప్రవర్తిస్తుననది.ఉదయం, సాయంత్రం అనవసరంగా ఏడుస్తూ కూర్చుంటుంది. కారణం అడిగితే తనకే తెలియదు అంటోంది. ఆ సమయంలో శరీరం అంతా చల్లబడుతుంది. అరిచేతుల చెమట పడుతాయి పెదాలు తడారిపోతాయి. అయితే ఆమెచాలా తెలివైనది. పరీక్షల్లో మార్కులు బాగా వస్తున్నాయి.అయితే ఎందుకు ఏడుస్తుందో అర్థం కావడం లేదు.ఎక్కువ ఒత్తిడి గురవుతున్న వారికి కౌన్సెలింగ్ కూడ ఇస్తుంటాము.రోజు ఉదయం సాయంత్రం పావుగంట చొప్పున ధ్యానం చేయిస్తుంటాము. అయినా కొందరిలో ఏకాగ్రత, జ్ఞాపక శక్తి ఎందుకు లోపిస్తుందో అర్థం కావడంలేదు. దీనికి గల కారణాలు, పరిష్కార మార్గాలు తెలపండి.

**- ఒక సోదరి, హైదరాబాదు.**



**జవాబు :** అమ్మా, ఇష్టం, లక్ష్యం ఉన్నంత మాత్రాన అనుకున్నది సాధిస్తామని చెప్పలేము. ఉడకని అన్నంలో ఎంత రుచికరమైన కూర కలిపినా తినలేము. ఒక వేళ తిన్నా కడుపు నొప్పి రావచ్చు. శారీరక దారుఢ్యం ఉన్న పదునులేని గొడ్డలితో చెట్టును నరకలేము. ఒకే విధమైన ఇష్టం, లక్ష్యంతో పలువురు క్రీడాకారులు పోటీపడినా ఒకరే విజేత అవుతారు. కాబట్టి విద్యార్థులు పోటీ పరీక్షల్లో నెగ్గాలంటే వారి శారీరక ఆరోగ్యం, మానసిక సామర్థ్యాలను మెరుగుపరచాలి. మీ కోచింగ్ కేంద్రంలో అన్ని సౌకర్యాలు తీసుకుంటున్నప్పటికి, అందరిని నిద్రలేమికి గురిచేస్తున్నారు. శారీరక శ్రమకంటే మానసిక శ్రమవల్ల ఎక్కువగా అలసిపోతుంటారు. నిద్ర విశ్రాంతిని విస్మరించి చదివే వారిలో ఏకాగ్రత, జ్ఞాపక శక్తి తగ్గిపోతుంది. మీరు తెలిపిన సమాచారం ప్రకారం మీ విద్యార్థులు ఐదు గంటలుకూడా సరిగా నిద్రపోవడం లేదు. రాత్రి 11 వరకు చదివిస్తున్నారు. వారువెళ్లి నిద్రకు ఉపక్రమించేందుకు కనీసం అర్థ గంట అయినా పడుతుంది. ఉదయం నాలుగు గంటలకే నిద్రలేపుతు న్నారు. అంటే వారు కేవలం నాలుగిన్నర గంటలు మాత్రమే నిద్రపోతున్నారు.కనీసం ఎనిమిది తొమ్మిది గంటలు నిద్రపోతే తప్ప మెదడు చురుగ్గా పని చేయదు. ఉదయం పాలు ఇచ్చి,పావుగంట ధ్యానం చేయించినంత మాత్రాన నిద్రలేమిని తగ్గించలేము. దీర్ఘకాలం నిద్రలేమికి గురయిన వారిలో మానసిక ఒత్తిడి, డిప్రెషన్,ఇతర రుగ్మతలు తలెత్తే ప్రమాదం ఉంది.కాబట్టి అన్ని సౌకర్యాలతో పాటు తగిన నిద్ర, విశ్రాంతి సమకూర్చితే ఏకాగ్రత, జ్ఞాపకశక్తి పెరుగుతుందని గుర్తించండి.

**వ్యథ**

# పర్లేదు.. ఏడవనివ్వండి!

ఏదైనా కావాలి అని పిల్లలు ఏడవడం ఆలస్యం.. 'అమ్మమ్మా.. వద్దమ్మా' అని బతిమాలేస్తాం. అన్నం తిననో మరింకెలాగో



మొండికేస్తే చాలు కోరిందల్లా తెచ్చి చేతిలోపెడతాం. ఇలాగైతే వాటి విలువ వాళ్లకెలా తెలుస్తుంది? కాబట్టి.. కిందపడో ఏదైనా గాయం తగిలో ఏడుస్తుంటే వాళ్ల ధ్యాస మళ్లించాలినసందే. బుజ్జగించి ఏడుపు ఆపేలా చూడాల్సిందే. వద్దన్న పనిచేసో.. లేదన్న వస్తువు కావాలనో ఏడుస్తోంటే మాత్రం వాళ్లనలా వదిలేయండి. మనసు చివుక్కుమన్నా.. ఆ గోలకి తల నొప్పి వచ్చినా పట్టించుకోవద్దు. అప్పుడే భావోద్వేగాలను అదుపులో ఉంచుకోవడం, తమని తాము సంభాళించుకోవడం వంటివి పిల్లలకు తెలుస్తాయి. అలాగే ప్రతి చిన్నదానికీ ఏడుపే పరిష్కారం కాదని తెలుస్తుంది. ఇక అలక! వాళ్లకి వాళ్ల హాని తలపెట్టుకోవడం, ఇంట్లో వస్తువులను పగులుకొట్టడం వంటివి చేయనంతవరకూ దాన్నీ పట్టించుకోవాల్సిన పనిలేదు. అలాగని అలా చేస్తే ఇవ్వమనీ కాదు. వారించాలి, ఆపడానికి ప్రయత్నించాలి. అంతేకానీ అడిగింది ఇవొవ్వద్దు. అలాకాకుండా అన్నం తినకున్నా, మాట్లాడకుండా కూర్చున్నా, కిందపడి ఏడుస్తున్నా పట్టించుకోవద్దు. లేదంటే 'ఇలా చేస్తేనే కావాల్సినవి వస్తా'యన్న భ్రమలోకి వెళ్లిపోతారు. తీరా పెద్దయ్యాక మార్చాలన్నా కష్టమే కాబట్టి, వదిలేయండి. అంతకుముందు ఇస్తానన్నవీ ఇవ్వొద్దు. అప్పుడు గోలచేస్తే అడిగినవి రాకపోగా.. వచ్చేవీ దక్కకుండా పోతాయని అర్థమవుతుంది.

# ఇంట్లో తమలపాకు ..

**హృదయాకారంలో పచ్చగా నిగనిగలాడే తమల పాకులు తెలియనివారుండరంటే అతిశయోకి కాదేమో, వీటికి ఔషధగుణాలే కాదు, సాంస్కృతిక ప్రాధాన్యమూ ఎక్కువే. మరి ఇంకేం, దీన్ని పెంచే విధానమే కాదు, మరెన్నో ఆసక్తికర విషయాలూ తెలుసుకుందామా!**

తమలపాకుల్నే నాగవల్లి ఆకులనీ పిలుస్తారు. దక్షిణాసియా మొత్తం విరివిగా కనిపించే ఈ మొక్కను ఒక్కసారి నాటితే చాలు ఏళ్లు బతికేస్తుంది. దీన్ని ఆంగ్లంలో బీటల్ అని పిలుస్తారు. ఇది తమిళంలో వెట్టిల అనే పదం నుంచి వచ్చింది. దీనికి మూలం పోర్చుగీసు భాషట. తమలపాకుల్ని ఉత్తర భారతంలో పానా ఆకులుగా పిలుస్తారు. హిందూ సంస్కృతి పూజల్లో, శుభ సందర్భాల్లో వీటిది అగ్రస్థానం. ఈ మొక్కను నాటడానికి నీరు నిలవని సారవంతమైన మట్టి అవసరం. అయితే, నేల పొడిబారకుండా తేమగా ఉంచుకోవడమూ ముఖ్యమే. కొద్దిగా ఆమ్లతత్త్వం ఉంటే ఇవి చక్కగా ఎదుగుతాయి. ఇది పెప్పర్ కుటుంబానికి చెందినది కావడంతో మాస్ పోల్స్, ఎత్తైన చెట్లు, గ్రిల్స్ వంటివాటిపైకి సులువుగా ఎగబాకుతుంది.



**సులువుగా పెరుగుతుందిలా...** తమలపాకు మొక్కను నాటితే ఎక్కువ శ్రద్ధ పెట్టాలేమా అన్న భయం అక్కర్లేదు. దీన్ని పెంచేందుకు నీరు నిలవని సారవంతమైన మట్టి అవసరం. నీళ్లు రోజు పోయాలి. తేమ నిలిచి ఉండేందుకు మొక్క చుట్టూ ఉన్న మట్టిలో కోకోపీట్ కలిపితే సరి. దీనికి ప్రత్యక్ష సూర్యకాంతి అవసరం లేదు. నీడలోనూ ఆరోగ్యంగానే ఎదుగుతుంది. తమలపాకు మొక్కకు ఎరువుల అవసరం పెద్దగా లేకపోయినా పెద్దగా, నాణ్యంగా ఆకులు రావాలంటే మాత్రం ప్రతి ఇరవై రోజులకోసారి నైట్రోజన్ ఎక్కువగా ఉండే ఫెర్టిలైజర్‌ని వేయాలి. దీన్ని కొమ్మ కత్తిరింపుల ద్వారానూ పెంచుకోవచ్చు. ఎండిన కొమ్మలు, కింది భాగంలో ఉన్నవి తీసేస్తూ ఉంటే పైవి నిగనిగలాడుతూ వస్తాయి. ఇక, చీడపీడల విషయానికి వస్తే తెల్లదోమ కనిపిస్తే.. చెంచా వేపనూనెను లీటరు నీటిలో కలిపి స్ప్రే చేస్తే సరి. ఎక్కడైనా ఆయిలీ ప్యాచెస్ కనిపిస్తే ప్రూనింగ్ చేసేయండి చాలు.

**ఎన్నెన్నో ప్రయోజనాలు :** తమలపాకుల్లో కాల్షియం, ఫోలిక్ యాసిడ్, విటమిన్ ఎ,సి,లు పుష్కలంగా ఉంటాయి. ఇవి రోగనిరోధక శక్తిని పెంచుతాయి. ఫైబర్ కూడా ఎక్కువే నూనెలు, ఇతర పదార్థాలు ఆక్సీకరణకు గురై చెడిపోవడాన్ని ర్యాన్సిడిటీ అంటారు. ఈ ప్రక్రియను తమలపాకు అడ్డుకుంటుంది. నువ్వుల నూనె, ఆవనూనె, వేరుశనగనూనెలు పాడవకుండా వాటిల్లో ఓ తమలపాకు వేసి నిల్వ చేస్తే సరి.



# నేడే మహిళల ప్రపంచ కప్ స్టార్ట్



## టైటిల్ ఫేవరెట్‌గా భారత్ టీం
## తొలిసారి వరల్డ్ కప్పు కొట్టడంపై గురి

**ఢిల్లీ:** అభిమానులందరూ ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) మహిళల టీ20 వరల్డ్ కప్ టోర్నీకి రంగం సిద్దమైంది. దుబాయ్ వేదికగా ఈ నెల 3వ తేదీన మహిళల టీ 20 ప్రపంచ కప్ ప్రారంభం కానుంది. ఈ టోర్నీలో టీమిండియా మహిళల జట్టు హాట్ ఫేవరెట్‌గా బరిలోకి దిగుతోంది. 15 ఏళ్ల సుదర్ఘీ నిరీక్షణకు తెరదించి ఎలాగైనా ఈసారి దేశానికి కప్పు అందించాలనే పట్టుదలతో భారత్ మహిళా జట్టు బరిలోకి దిగుతోంది. అన్ని విభాగాల్లోనూ సమిష్టిగా రాణించి టీ20 వరల్డ్ కప్ టైటిల్‌ను ఎగరేసుకుపోవాలని హర్మన్ సేన ఉవ్విళూరుతోంది. ఈ క్రమంలో టీమిండియా మహిళా జట్టు మంచి బ్యాటింగ్ లైనప్, పటిష్టమైన బౌలింగ్ విభాగంతో పాటు అనుభవజ్ఞులైన ఆటగాళ్లతో టీమిండియా బలమైన జట్టుగా ఈ మెగా టోర్నీ బరిలోకి దిగుతోంది. విధ్వంసకర బ్యాటర్లు, విన్నింగ్ ఆల్ రౌండర్లు టీమిండియా సొంతం. ఇక హర్మన్ ప్రీత్ కౌర్ ప్రస్తుతం టీమ్ కెప్టెన్‌గా ఉంది. తనదైన దూకుడు బ్యాటింగ్‌తో మ్యాచ్‌ను భారత్ వైపు తిప్పేయగల సామర్థ్యం ఉన్న బ్యాటర్. 2017 ప్రపంచ కప్‌లో ఓ మ్యాచ్‌లో 171 పరుగులు బాది సత్తా చాటింది. 173 టీ20ల్లో 3,426 పరుగులు చేసింది. అందులో ఒక సెంచరీ, 12 అర్థ శతకాలు ఉన్నాయి. కాగా 2023 ప్రపంచ కప్‌లో 5 మ్యాచ్‌ల్లో 118 పరుగులు చేసి ఫర్వాలేదనిపించింది. ఇక ప్రపంచ క్రికెట్‌లో అత్యంత నిలకడైన బ్యాటర్లలో స్మృతి మంధన ఒకరు. ఆమె భారత్ మహిళా జట్టు టాప్ ఆర్డర్‌కు ప్రధాన బలం. అద్భుతమైన స్ట్రోక్ ప్లేతో దూకుడుగా బ్యాటింగ్ చేయడంలో మంధన దిట్ట. ఒత్తిడిని ఎదుర్కొని రాణించగలగడం స్మృతిలో ఉన్న స్పెషల్. 141 టీ20లు ఆడిన మంధన 3,493 పరుగులు చేసింది. అందులో 26 అర్థ శతకాలు ఉన్నాయి. 2023 టీ20 మహిళల వర్డ్ కప్‌లో 4 మ్యాచ్‌లోలన 151 పరుగులతో రాణించింది. కాగా టీమిండియాలో దూకుడైన బ్యాటర్ షఫాలీ వర్మ, ఈ యువ ప్లేయర్ ఇటీవల కాలంలో నిడకడగా రాణిస్తోంది. ప్రత్యర్థి జట్ల అగ్ర బౌలర్లను సౌతం ఎదుర్కొని భారీ పరుగులు చేస్తోంది. 81 టీ20 ఆడిన షపాలీ 1,948 పరుగులు చేసింది. అందులో 10 అర్థ శతకాలు ఉన్నాయి. అలాగే బౌలింగ్‌లో 10 వికెట్లు పడగొట్టింది. గత ఏడాది 2023 టీ20 వరల్డ్ కప్‌లో షఫాలీ 5 మ్యాచ్‌ల్లో 102 పరుగులు చేసింది. అలాగే భారత మహిళల జట్టుకు దొరికిన అద్భుతమైన ఆల్ రౌండర్ దీప్తి శర్మ. ఆమె బ్యాట్, బంతితో అదరగొడుతుంది. మిడిల్ ఓవర్లలో ఆమె ఆఫ్ స్పిన్‌తో ప్రత్యర్థి జట్లు బ్యాటర్లను ముప్పుతిప్పలు పెడుతోంది. 117 టీ20ల్లో పాల్గొన్న దీప్తి 1,020 పరుగులు చేసింది. అందులో 2 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. అలాగే 131 వికెట్లు పడగొట్టింది. గత ఏడాది టీ20 వరల్డ్ కప్‌లో దీప్తి 5 మ్యాచ్‌ల్లో 27 పరుగులు, 6 వికెట్లు తీసింది. కాగా యువ పేసర్ రేణుకా సింగ్ ఠాకూర్ బంతిని రెండు వైపులా స్వింగ్ చేయగలదు. తనదైన శైలిలో బంతులను వేసి ప్రత్యర్థి టాప్ ఆర్డర్‌ను ఇబ్బంది పెటుతుంది. ముఖ్యంగా యూఏఈ వంటి ఫాస్ట్ ట్రాక్ పిచ్‌లపై రేణుక రెచ్చిపోవడం విశేషం. ?ఇప్పటి వరకూ 47 టీ20లు ఆడిన రేణుక 50 వికెట్లు పడగొట్టింది.

### మహిళల వరల్డ్ కప్ వార్మప్ మ్యాచ్‌లో..
## దక్షిణాఫ్రికాను చిత్తు చేసిన భారత్

**ఢిల్లీ:** ఐసీసీ మహిళల టీ20 వరల్డ్ కప్-2024 సన్నాహాల్లో భాగంగా జరిగిన వార్మప్ మ్యాచ్‌ల్లో భారత్ జట్టు అదరగొట్టింది. ఆడిన రెండు మ్యాచ్‌ల్లోనూ ప్రత్యర్థులను భారత్ చిత్తు చేసింది. దుబాయ్ వేదికగా జరిగిన దక్షిణాఫ్రికాతో జరిగిన రెండో ప్రాక్టీస్ మ్యాచ్‌లో టీమిండియా 28 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన హర్మన్ ప్రీత్ కౌర్ సేన 7 వికెట్లు నష్టానికి 144 పరుగులు చేసింది. భారత్ బ్యాటర్లలో దీప్తి శర్మ 2 ఫోర్లు, 35 పరుగులతో నాటౌట్‌గాను, రిచా ఘోష్ 36 పరుగులు, 2 ఫోర్లు, 2



సిక్స్‌లతోను, జెమీమా రోడ్రిగ్స్ 30 పరుగులు, 3 ఫోర్లుతోను రాణించారు. దక్షిణాఫ్రికా బౌలర్లలో అయిబొగా ఖాక 25 పరుగులిచ్చి 5 వికెట్లు పడగొట్టింది. 145 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన దక్షిణాఫ్రికా 20 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 116 పరుగులు చేసింది. ఇక దక్షిణాఫ్రికా బ్యాటర్లలో లారా వోల్వార్ట్ 29 పరుగలతో టాప్ స్కోరర్‌గా నిలిచింది. భారత్ బౌలర్లలో ఆశా శోభన 2 వికెట్లు పడగొట్టగా, దీప్తి శర్మ 2 వికెట్లు, శ్రేయంకా పాటిల్ 2 వికెట్లు, హర్మన్ ప్రీత్ కౌర్ 2 వికెట్లు సాధించారు. ఇక ప్రధాన టోర్నీ ఈ నెల 3వ తేదీ నుండి ప్రారంభం కానుంది. టీమిండియా తమ తొలి మ్యాచ్‌ను 4వ తేదీన న్యూజిలాండ్‌తో తలపడనుంది.




## భారత్ వేదికగా ఖో ఖో తొలి వరల్డ్ కప్

**ఢిల్లీ:** భారత్ చరిత్రలో మొట్ట మొదటి సారిగా ఖో ఖో వరల్డ్ కప్-2025ను నిర్వహించనుంది. ఈ మేరకు దీనికి సంబంధించి ఖో ఖో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఏర్పాట్లు చేస్తోంది. భారత్ వేదికగా 2025లో ఖో ఖో ప్రపంచ కప్ పోటీలను నిర్వహిస్తున్నట్లు ప్రకటించింది. ప్రపంచ వ్యాప్తంగా ఈ టోర్నీలో 24 దేశాలు పాల్గొననున్నాయి. మొత్తం 16 పురుష, మహిళల జట్లు పోటీల్లో తపడే అవకాశాలు ఉన్నాఇయ. 2032 ఒలింపిక్స్‌లో చోటు దక్కించుకోవడమే లక్ష్యంగా ఈ వరల్డ్ కప్ ఖో ఖో పోటీలను నిర్వహిస్తోంది. అయితే ప్రపంచ కప్‌కు ముందు ఈ ఆటను మరింత ఎక్కువ మందికి చేరేలా ఖో ఖో ఫెడరేషన్ ప్రణాళిక రచిస్తోంది. ఇందులో భాగంగా దాదాపు 10 నగరాల్లో 200 పాఠశాలల్లో ఖో ఖో గేమ్‌ను ప్రమోట్ చేయడానికి సన్నాహాలు చేస్తోంది. వరల్డ్ కప్ పోటీలకు ముందు ఒక ప్రత్యేకమైన డ్రైవ్‌తో దేశంలో కనీసం 50 లక్షల సభ్యత్వాలు నమోదు చేయాలని లక్ష్యానిననిర్థారించుకుంది. కాగా ఖో ఖో క్రీడకు సంబంధించి దాని మూలాలు భారత్‌లోనే ఉన్నాయి. భారత్‌లో ఈ ఆటకు సూపర్ క్రేజ్ ఉంది. ఇక్కడ ఈ గేమ్ ఆడే అథ్లెట్లు కూడా ఎక్కువగానే ఉన్నారు. భారత సంస్కృతిక క్రీడ అయినటువంటి ఖో ఖో ఇప్పుడు సరిహద్దులు దాటి వివిధ ప్రపంచ దేశాలకు విస్తరించింది. ప్రస్తుతం ఖో ఖో ప్రపంచ వ్యాప్తంగా 54 దేశాల్లో ఆడుతున్నారు. ఈ సందర్భంగా ఖో ఖో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఛైర్మన్ సుదాంశూ మిత్తల్ మాట్లాడుతూ భారత్‌లో తొలి ప్రపంచ కప్ నిర్వహించేందుకు సంతోషిస్తున్నట్లు తెలిపారు. ఈ వరల్డ్ కప్ కేవలం పోటీల కోసమే కాకుండా ప్రపంచంలోని వివిధ దేశాలను ఒక్కతాడిపైకి తెచ్చి, ఈ క్రీడకు విశ్వ వ్యాప్తంగా క్రేజ్‌తీసుకురావడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. వచ్చే ఒలింపిక్స్‌లో ఖో ఖో ఆటను చూడడం మా కల అని, దాన్ని సాకారం చేసుకోవడానికి ఈ వరల్డ్ కప్ నిర్వహణ తొలి అడుగని తెలిపారు.

## గెలుపు దిశగా యువ భారత్

**ఢిల్లీ:** అండర్-19 యూత్ టెస్ట్ మ్యాచ్‌లో యువ భారత్ ఆటగాళ్లు గెలుపు దిశగా సాగుతున్నారు. చెన్నైలోని చిదంబరం స్టేడియం వేదికగా ఆస్ట్రేలియాతో జరుగుతున్న ఈ యూత్ టెస్ట్ మ్యాచ్‌లో యంగ్ ఇండియా మరో 85 పరుగులు చేస్తే విజయ తీరాలకు చేరుతుంది. భారత్ చేతిలో మరో 5 వికెట్లు ఉన్నాయి. వైభవ్ సూర్యవంశీ 1 పరుగులు, విహాస్ మల్హోత్రా 11 పరుగులు, నిత్య పాండ్యా 51 పరుగులు, కేపీ కార్తికేయ 35 పరుగులు, సోహమ్ పట్వర్ధన్ 10 పరుగులతో ఔట్ కాగా, అభిగ్యాస్ కుందు 11 పరుగులు, నిచల్ కుమార్ 1 పరుగుతో ప్రస్తుతం క్రీజ్‌లో ఉన్నారు. మూడో రోజు టీ విరామ సమయానికి భారత్ జట్టు స్కోరు 5 వికెట్లు నష్టానికి 127 పరుగులు చేసింది. ఆస్ట్రేలియా బౌలర్లలో ఎయిడెన్ ఓ కాన్నర్, విశ్వ రామ్‌కుమార్ తలో 2 వికెట్లు పడగొట్టగా, థామస్ బ్రౌన్ ఒక వికెట్ దక్కించుకున్నాడు. అంతకు ముందు యువ స్పిన్నర్ మొహమ్మద్ ఎనాన్ ధాటికి ఆస్ట్రేలియా సెకండ్ ఇన్నింగ్స్‌లో 214 పరుగులకు ఆలౌట్ అయింది. ఎనాన్ 6వికెట్లు తీసిఆస్ట్రేలియా పతనాన్నిశాసించాడు.సోహమ్ పట్వర్ధన్ 3 వికెట్లు, ఆదిత్య సింగ్ ఒక వికెట్ పడగొట్టారు. ఆస్ట్రేలియా ఇన్నింగ్స్‌లో రిలే కింగ్‌సలో 48 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. ఇక ఓపెనర్ వైభవ్ సూర్య వంశీ సుడిగాలి శతకంతో 62 బంతుల్లో 104 పరుగులు చేసి విరుచుకుపడటంతో యువ భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 296 పరుగులు చేసింది. మరో ఓపెనర్ విహాన్ మల్హోత్రా 76 పరుగులతో అర్థ సెంచరీ చేసి రాణించాడు. ఆస్ట్రేలియా బౌలర్లలో విశ్వరామ్ కుమార్4 వికెట్లు, థామస్ బ్రౌన్ 3 వికెట్లు, అడ్డిసన్ షెరీఫ్ 2 వికెట్లు పడగొట్టారు. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా 293 పరుగులకు ఆలౌట్ అయింది. రిలే కింగ్సెల్ 53 పరుగులు, ఎయిడెన్ ఓ కాన్నర్ 61 పరుగులతో అర్థ సెంచరీ చేసి రాణించారు. భారత్ బౌలర్లలో సమర్థ్ నాగరాజ్ 3 వికెట్లు, మొహమ్మద్ ఎనాన్ 3 వికెట్లు పడగొట్టగా, ఆదిత్య రావత్ 2 వికెట్లు, ఆదిత్య సింగ్, సోహమ్ పట్వర్ధన్ తలో వికెట్ దక్కించుకున్నారు.



### రంజీ ట్రోఫీకి హైదరాబాద్
## కెప్టెన్‌గా తిలక్

**ఢిల్లీ:** దేశవాళీ ఫస్ట్ క్లాస్ క్రికెట్ టోర్నీ రంజీ ట్రోఫీని తొలి రెండు మ్యాచ్‌ల్లో పాల్గొనే హైదరాబాద్ జట్టును ప్రకటించారు. భారత్ యువ క్రికెటర్ ఠాకూర్ తిలక్ వర్మ హైదరాబాద్ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. ఇక వైస్ కెప్టెన్‌గా రాహుల్ సింగ్‌ను నియమించారు. గ్రూప్ బిలో ఉన్న హైదరాబాద్ జట్టు తమ తొలి మ్యాచ్‌ను హైదరాబాద్‌లో ఈ నెల 11వ తేదీ నుండి గుజరాత్ జట్టుతో తలపడనుంది. అలాగే రెండో మ్యాచ్‌ను డెహ్రాడూన్‌లో ఈ నెల 18వ తేదీ నుండి ఉత్తరాఖండ్‌తో ఆడుతుంది. ఇక హైదరాబాద్ రంజీ జట్టులో తిలక్ వర్మ (కెప్టెన్), రాహుల్ సింగ్ (వైస్ కెప్టెన్), సీవీ మిలింద్, తన్మయ్ అగర్వాల్, రోహిత్ రాయుడు, తనయ్ త్యాగరాజన్, అనికేత్‌రెడ్డి, కన్నాల నితేశ్, అభిరత్‌రెడ్డి, హిమ తేజ, రాహుల్ రాధేశ్, రక్షణ్‌రెడ్డి, కార్తికేయ కక్, శరణు నిశాంత్, ధీరజ్‌గౌడ్ ఉన్నారు. కాగా స్టాండ్ బైస్ లో బుద్ధి రాహుల్, వరుణ్‌గౌడ్, రిషబ్ బస్లాస్, భగత్ వర్మ, అజయ్ దేవ్‌గౌడ్, హెడెచ్ కోచ్‌గా వినీతన సక్సేనా, అసిస్టెంగ్ కోచ్‌గా ఎస్ఎస్ అమిత్, ఫీల్డింగ్, స్ట్రెంత్ అండ్ కండిషనింగ్ కోచ్ అర్జున్ హోయ్‌సాలా, ఫిజియో సవ్యసాచి, వీడియో ఎనలిస్ట్గ కృష్ణారెడ్డి, మసాజర్ సయ్యద్ సాజిద్‌లను నిమించారు.

# వాణిజ్యం

## రియాల్టీరంగంపై సంస్థాగత ఇన్వెస్టర్ల జోష్!

**ముంబయి, అక్టోబరు 2:** రియల్ ఎస్టేట్ రంగంలో సంస్థాగత పెట్టుబడులు జులై-సెప్టెంబరు మాసాల మధ్య 1148.7 మిలియన్ డాలర్లుగా ఉన్నాయి. అంతకుముందు ఏడాది ఇదే కాలంలో 793.4 మిలియన్ డాలర్లుగా ఉన్న ఈ సంస్థాగత ఇన్వెస్టర్ల పెట్టుబడులు గణనీయంగా పెరిగాయి. మొత్తంగా చూస్తే 45శాతం పెరిగి జులై -సెప్టెంబరులో 1.15 బిలియన్ డాలర్లకు చేరినట్లు డీలర్లు అంచనాలు వేస్తున్నారు. కాల్లీర్స్ కంపెనీ చేసిన సర్వే ప్రకారంచూస్తే 45శాతం పెట్టుబడులు పెరిగాయంటే భవిష్యత్తులో మంచి డిమాండ్‌ఉంటుందని విశ్లేషించారు. ఒక్క మూడో త్రైమాసికంలోనే ఈ రంగానికి 616.3 మిలియన్ డాలర్ల పెట్టుబడులు వచ్చాయి. గత ఏడాది 79.1 మిలియన్ డాలర్లతో పోలిస్తే ఏడురెట్లు పెట్టుబడులు పెరిగాయి. కొవిడ్ తర్వాత గృహనివాసాల విభాగంలో మాత్రం 72శాతం తగ్గింది. 340.3 మిలియన్ డాలర్లవరకూ వచ్చిన పెట్టుబడులు ఈ త్రైమాసికంలో 95.2 మిలియన్ డాలర్లకు పడిపోయాయి. ఇక బహుళ వినియోగ ప్రాజెక్టుల్లో అయితే పెట్టుబడులు పెరిగాయి. 52.4 మిలియన్ డాలర్లకు చేరాయి. గతంలో కేవలం 27.2 మిలియన్ డాలర్లు మాత్రమే ఉన్నాయి. ఇక డేటా సెంటర్లు, లైఫ్‌సైన్సెస్, సీనియర్ హౌసింగ్, హాలిడే హోమ్స్, స్టూడెంట్‌హౌసింగ్, స్కూళ్లు ఇతరవిభాగాలపరంగా చూస్తే జులై- సెప్టెంబరులో ఎలాంటి ఫండింగ్ రాలేదు. గత ఏడాది ఉన్న 72.2 మిలియన్ డాలర్లవద్దనే స్థిరంగా నిలిచాయి. మొత్తంగాచూస్తే కల్లీర్స్ అంచనాలప్రకారం దేశీయ పెట్టుబడులు 0.5 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. మొత్తం పెట్టుబడుల్లో 44శాతంగా మాత్రమే ఉన్నట్లు తేలింది. ఈ పెట్టుబడుల్లో కూడా అధికభాగం చెన్నై, ముంబయి ప్రాంతాల్లోనే ఎక్కువ ఉన్నాయి. 57 శాతం ఈ నగరాల్లోనే ఉన్నట్లుతేలింది. సంస్థాగత పెట్టుబడుల్లో బహుళ నగరాల్లో పెట్టుబడులు వాటా 30శాతానికి పెరిగింది. గురుగ్రామ్‌లోని 4ఎస్ సంస్థ ఎండి సంజు భదానా మాట్లాడుతూ పాలసీ వాతావరణం సానుకూలంగా ఉంది అన్నారు.



## అజాక్స్ ఐపిఒకు ఇన్వెస్టర్ల మద్దతు

**ముంబయి, అక్టోబరు 2:** అజాక్స్ ఇంజినీరింగ్ ఐపిఒపై ఇన్వెస్టర్ల ఆసక్తి పెరిగింది. దేశీయ స్టాక్ మార్కెట్లలో ఈకంపెనీకి కేదారా ఇన్వెస్ట్‌మెంట్స్ మద్దతు ఉండటంతో మార్కెట్‌లో ట్రేడర్ల దృష్టి ఈ కంపెనీపై పడింది. ఐపిఒను విడుదల చేసేందుకు సెబీ వద్ద కంపెనీ డిఆర్‌హెచ్‌పి దాఖలుచేసింది. బెంగళూరు కేంద్రంగా వ్యాపారం కొనసాగిస్తున్న కంపెనీ మంచి ఆర్థిక పరిపుష్టితో ఉంది. ఐపిఒ ద్వారా 2.28 కోట్ల షేర్లను విక్రయిస్తుందని సమాచారం. ఐపిఒ నుంచి కంపెనీకి ఎలాంటి ఆదాయం ఉండదు. ఆఫర్‌ఫర్‌సేల్ కింద విక్రయిస్తోంది. ఎన్ఎస్ఇ, బిఎస్ఇల్లో ఏకకాలంలో లిస్టింగ్ చేయాలని భావిస్తోంది. ఐపిఒలో కేద్రా క్యాపిటల్‌కు చెందిన 74,36,800 షేర్లను విక్రయిస్తుంది. ఇదే క్రమంలో ఒఎఫ్ఎస్‌కింద 28,60,170 వాటాలను కృష్ణస్వామి, వవిజయ్, కళ్యాణి విజయ్‌లు విక్రయించనున్నారు. జాకబ్ టిటెన్‌జాన్‌ద్వారా 22,88,136 ఈక్విటీషేర్లు, జాకబ్ హాన్సెన్ ఫ్యామిలీ ట్రస్ట్‌కు ఉన్న 60,06,357 షేర్లు, సుసీజాన్ ద్వారా 14,30,085 ఈక్విటీషేర్లను విక్రయిస్తున్నాయి.




1992లో ప్రారంభించిన అజాక్స్ ఇంజినీరింగ్ కంపెనీ సెల్ఫ్‌లోడింగ్ కాంక్రీట్ మిక్సర్లు, కాంక్రీటు ఉత్పత్తి బ్యాచింగ్ ప్లాంట్లు, కాంక్రీటు రవాణాకోసం ట్రాన్సిట్ మిక్సర్లు, బూమ్‌పంపులు, కాంక్రీటు పంపులు తయారీ, విక్రయాలు చేస్తుంది. కర్ణాటకలో కంపెనీకి నాలుగు అసెంబ్లీ, తయారీ ప్లాంట్లు ఉన్నాయి. 2025నాటికి మరో ఫెలిసిటీ అందుబాటులోకి తెస్తామని, 23 రాష్ట్రాల్లో 51 డీలర్‌షిప్‌లున్నాయని చెపుతున్న కంపెనీ లాభాల్లోనే ఉన్నట్లు సెబీకి చేసిన దరఖాస్తులో వివరించింది.

## ఔషధ పరిశోధన రంగం వృద్ధికి సూచనలు

**న్యూఢిల్లీ, అక్టోబర్ 2:** దేశీయంగా ఫార్మాస్యూటికల్ పరిశోధన, అభివృద్ధి భవిష్యత్‌ను నిర్ణయించడంలో కీలక పాత్ర పోషిస్తాయని డెలాయిట్, అసోచామ్ సంయుక్త నివేదిక తెలిపింది. ఈ దిశగా అనుమతుల ప్రక్రియను సులభతరం చేయడం, మేధో సంపత్తి హక్కులను కాపాడడం, ఆవిష్కరణలను ప్రోత్సహించడం కీలకమని పేర్కొంది. ఫార్మాస్యూటికల్స్ పరిశ్రమలో పరిశోధన, అభివృద్ధికి ఇప్పటికీ విధానపరమైన సవాళ్లు నెలకొంటున్నట్లు తెలిపింది. నియంత్రణ కార్యాచరణను ఆధునికీకరించడం, అంతర్జాతీయ నియంత్రణ సంస్థలతో భారత ఫార్మా రంం సమన్వయం చేసుకుంటుందని నివేదిక తెలిపింది. అయితే ఈ రంగం మరింత వృద్ధి చెందేందుకు ప్రస్తుతం ఎదురవుతున్న సవాళ్లను అధిగమించాలని సూచించింది. నివేదికలోని వివరాల ప్రకారం, ఔషధ నియంత్రణల పరంగా అత్యాధునిక పరీక్షా కేంద్రాల కొరత ఉంది. తయారీ యూనిట్లలో క్వాలిటీ నిబంధనల అమలును పర్యవేక్షించేందుకు బలమైన కార్యాచరణ లేదు. దాంతో ఫార్మాస్యూటికల్ పరిశోధన, అభివృద్ధి వెనకబడుతోంది. ఏకరూప నియంత్రణ నిబంధనలు అమలు చేసేందుకు కేంద్రం, రాష్ట్రాల మధ్య సమన్వయానికి అవకాశాలున్నాయి. ఇప్పటికే ఉన్న వివిధ నియంత్రణ సంస్థల మధ్య సమన్వయలోపం ఉంది. పాలనాపరమైన సమస్యల వల్ల ఔషధాలు, క్లినికల్ ట్రయల్స్ అనుమతులకు అదనపు సమయం అవసరమవుతుంది. ఫలితంగా అత్యున్నత నాణ్యతతో కూడిన క్లినికల్ పరిశోధనలకు భారత్ ఆకర్షణీయ కేంద్రంగా నిలవలేకపోతుంది. అంతర్జాతీయ ప్రమాణాలతో పోలిస్తే నిబంధనల అమలుకు భారత్‌లో అధికంగా ఖర్చు చేయాల్సి వస్తోంది. ఇది సూక్ష్మ, చిన్న ఫార్మాస్యూటికల్ సంస్థలకు భారంగా మారుతుంది. అంతర్జాతీయంగా ఫార్మాస్యూటికల్ ఆర్‌అండ్‌డిలో భారత్‌ను మెరుగైన స్థానంలో నిలిపేందుకు స్పష్టమైన నియంత్రణలు, సరళీకృత ప్రక్రియలు అవసరమని ఈ నివేదిక సూచించింది.



## ఈస్ట్‌కోస్ట్ రైల్వేపై ఇన్వెస్టర్ల ఫోకస్!

**న్యూఢిల్లీ, అక్టోబరు 2:** ప్రభుత్వరంగ సంస్థ రైల్ వికాస్‌నిగమ్ మంగళవారం తూర్పుకోస్తారైల్వే నుంచి 283.69 కోట్ల ఆర్డర్ దక్కించుకోవడంతో ఇపుడు ఈ కంపెనీ స్టాక్ ఫోకస్‌లో ఉంది. 24నెలల్లో ఈ ప్రాజెక్టు పూర్తిచేయాల్సి ఉందని స్టాక్‌ఎక్స్ఛేంజీలకు ప్రాజెక్టు వివరాలను అందించింది. మార్కెట్లు చివరినిమిషంలో ఈ స్టాక్ వెలుగులోకి రావడంతో పాజిటివ్ ట్రెండ్‌లోకి సంస్థ స్టాక్స్ పరుగులు తీస్తున్నాయి. కంపెనీ మార్కెట్ విలువ ప్రస్తుతం 1.13 లక్షలకోట్లుగా ఉంది. కంపెనీ స్టాక్ 52 వారాల గరిష్ఠ ధర రూ.647 వద్ద ఉంటే 52 వారాల కనిష్టధర రూ.142.15 వద్ద ఉంది. పిఇ రేషియో 75.30గా ఉంది. డివిడెండ్ రాడులు 0.40శాతంగా ఉన్నాయి. ఈ స్టాక్ మంగళవారం నాటి ట్రేడింగ్‌లో పాజిటివ్‌గా ప్రారంభించినా చివరకు నష్టాల్లోనే ముగిసింది. ఆరునెలల స్టాక్ తీరు చూస్తే 100శాతం పెరిగి ఇన్వెస్టర్ల సొమ్మును రెండింతలు చేసింది. ఈ ఏడాది



తొమ్మిదినెలల్లోనే కంపెనీ 188 శాతం లాభాలు అందించిందని తెలుస్తోంది. గత ఏడాది కూడా కంపెనీ 204 శాతం లాభాలు అందించిందని ట్రేడర్లు చెపుతున్నారు. ఐదేళ్లక్రితం లక్ష పెట్టి షేర్లు కొంటే ఇపుడు ఆ విలువ రూ.21.81 లక్షలకుపైగా చేరుతుందని కంపెనీ అధీకృత ట్రేడర్లు చెపుతున్నారు.

## బంగారు రుణాలిచ్చే వారికి ఆర్‌బిఐ హెచ్చరిక..

**న్యూఢిల్లీ, అక్టోబర్ 2:** రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా బంగారంపై రుణాలు ఇచ్చే సంస్థల పనితీరులో అనేక అవకతవకలను గుర్తించిందని, వారి విధానాలు, పోర్ట్‌ఫోలియోలను సమీక్షించాలని కోరింది. రుణదాతలకు పంపిన సందేశంలో సెంట్రల్ బ్యాంకు మార్గదర్శకాలకు కట్టుబడి ఉండడంపై ఇటీవలి సమీక్షలో బంగారు ఆభరణాలు, ఆభరణాలపై ఇచ్చిన రుణాలకు సంబంధించి అనేక లోపాలు వెల్లడయ్యాయి. ఆర్‌బిఐ ప్రకారం, రుణాల సోర్సింగ్, వాల్యుయేషన్ కోసం థర్డ్ పార్టీలను ఉపయోగించడంలో లోపాలు, కస్టమర్ లేనప్పుడు బంగారం మదింపు, తగిన శ్రద్ధ లేకపోవడం, డిఫాల్ట్‌ల సందర్భంలో బంగారు రుణాలు, బంగారు ఆభరణాల ముగింపు వినియోగాన్ని ట్రాక్ చేయలేకపోవడంలో పారదర్శకత లేకపోవడం వంటి లోపాలు వేలం సమయంలో గుర్తించింది ఆర్‌బిఐ. రేటింగ్ ఏజెన్సీ ఇక్రా ఇటీవలి అధ్యయనం ప్రకారం, ఆర్‌బిఐ ఇటీవలి చర్యలు తీసుకున్నప్పటికీ, బంగారు రుణాలలో మంచి వృద్ధి ఉంది. మార్చి 2025 నాటికి వ్యవస్థీకృత రుణదాతల పోర్ట్‌ఫోలియో రూ.10 లక్షల కోట్లకు చేరుకుంటుందని అంచనా. బంగారంపై రుణాలు ఇచ్చే వ్యాపారంలో నిమగ్నమైన అన్ని సంస్థలు తమ విధానాలను సమగ్రంగా సమీక్షించాలని, లోపాలను గుర్తించి, సకాలంలో సరైన దిద్దుబాటు చర్యలను ప్రారంభించాలని ఆర్‌బిఐ సూచించింది. ఆర్‌బిఐ నోటిఫికేషన్ ప్రకారం, అవుట్‌సోర్సింగ్ కార్యకలాపాలు, థర్డ్ పార్టీ సర్వీస్ ప్రొవైడర్‌లపై ఈ సంస్థలకు తగిన నియంత్రణ ఉందని కూడా నిర్ధారించుకోవాలని, గోల్డ్ లోన్ లెండింగ్ సంస్థలు తమ చర్య గురించి మూడు నెలల్లోగా ఆర్‌బిఐ సీనియర్ సూపర్‌వైజర్ మేనేజర్‌కి



తెలియచేయవచ్చని పేర్కొంది. ఈ విషయంలో మార్గదర్శకాలను పాటించకపోవడాన్ని రిజర్వ్ బ్యాంకు తీవ్రంగా పరిగణిస్తుందని హెచ్చరించింది.

## గిఫ్ట్ సిటీలో కాగ్నిజెంట్ సెంటర్

**అహ్మదాబాద్, అక్టోబరు 2:** గ్లోబల్ టెక్నాలజీ దిగ్గజం కాగ్నిజెంట్ గుజరాత్ ఇంటర్నేషనల్ టెకసిటీ (గిఫ్ట్ సిటీ) గాంధీనగర్‌లో టెక్‌ఫిన్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తామని ప్రకటించింది. 2025




ఫిబ్రవరిలో ప్రారంభించనున్న ఈ కేంద్రాన్ని అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సొల్యూషన్ల వ్యూహాత్మక కేంద్రంగా వినియోగించనున్నట్లు కంపెనీ ప్రకటించింది. ప్రధానంగా బ్యాంకింగ్ ఫైనాన్షియల్ సర్వీసులు, బీమా పరిశ్రమలకు సంబంధించిన క్లయింట్లకు ఆధునిక సాంకేతిక సొల్యూషన్లు అందిస్తామని తెలిపింది. ప్రాథమికంగా ఈ సెంటర్‌లో 500 మందది ఉద్యోగులకు ఉపాధి కల్పిస్తారు. వచ్చే మూడేళ్లలో ఈ సంఖ్య 2000కు పెంచుతామని కంపెనీ ప్రకటించింది. ప్రపంచ స్థాయి కంపెనీలను ఆకట్టుకోవడంలో గుజరాత్ మొదటిస్థానంలో ఉంది. గిఫ్ట్‌సిటీలో కాగ్నిజెంట్ కొత్తకేంద్రం ప్రతిబింబిస్తున్నట్లుగుజరాత్ సీఎం భూపేంద్రపటేల్ అన్నారు. కొత్త ఆవిష్కరణలు అభివృద్ధికి అత్యుత్తమ వాతావరణాన్ని కల్పిస్తున్నట్లు తెలిపారు. కాగా టెక్‌ఫిన్ కేంద్రం ద్వారా బిఎఫ్ఎస్ఐ క్లయింట్లకు డిజిటల్ పరివర్తనంలో తోడ్పాటునిస్తామని కాగ్నిజెంట్ ప్రకటించింది.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.